PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 168 | విజయవాడ, శుక్రవారం 20 జనవరి 2023 | 10 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 20 January 2023 | Rs

ఆర్‌బికెలకు రెంట్ పెండింగ్

- తొమ్మిది మాసాల బకాయి
- ప్రైవేటు భవనాల్లో వేలాది కేంద్రాలు
- ఖాళీ చేయిస్తున్న యజమానులు
- మూట ముల్లె సర్దుకొని సచివాలయాల్లో మకాం

లోపలి పేజీలో..

ప్రఖ్యాత సినీ దర్శకులు ఆదూరి గోపాలకృష్ణకు 'దేశాభిమాని' జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఏచూరి

- వార్త లోపలపేజీల్లో

ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై దాడి

- కారుతో ఈడ్చుకెళ్లిన ఆగంతకుడు
- దేశ రాజధానిలో ఘటన

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్

న్యూఢిల్లీ : మహిళల భద్రతా చర్యలను పరిశీలించడానికి వెళ్లిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పైనే అనూహ్యంగా దాడి జరిగింది. ఒక వ్యక్తి ఆమెపట్ల అసభ్యంగా ప్రవర్తించి, కారులోకి లాగడానికి ప్రయత్నించాడు. ఈ చర్యను ప్రతిఘటించడంతో ఆమెను కారుతో పాటు అమాంతం ఈడ్చుకెళ్లాడు. అనూహ్యంగా జరిగిన ఈ సంఘటనతో ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గురువారం జరిగిన ఈ సంఘటనతో దేశ రాజధానిలో మహిళల భద్రత అంశం తీవ్ర చర్చనీయాంశమైంది. ఢిల్లీలో మహిళల భద్రత ఎలా ఉందో పరిశీలించేందుకు ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్ గురువారం తెల్లవారుజామున 3.10 గంటల సమయంలో దక్షిణ ఢిల్లీలోని ఎయిమ్స్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇంతలో ఓ ఆగంతకుడు మారుతి సుజుకి బలేనో కారులో వచ్చి స్వాతి మాలీవాల్‌ను కారు ఎక్కాలంటూ ఒత్తిడి చేశాడు. ఆమె తిరస్కరించడంతో కొద్దిదూరం ముందుకెళ్లి, యు టర్న్ తీసుకుని వెనక్కి వచ్చాడు. మళ్లీ ఆమెను కారు ఎక్కాలంటూ ఒత్తిడి చేశాడు. ఆమె అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించగా, ఆమె చేతిపైకి కారు అద్దం ఎక్కించి, చెయ్యి ఇరుక్కుపోయేలా చేశాడు. 15 మీటర్ల దూరం అలాగే కారుతో లాక్కెళ్లాడు. ఈ ఘటనపై పోలీసులకు స్వాతి ఫిర్యాదు చేయడంతోపాటు ట్విట్టర్‌లో వివరాలు పోస్ట్ చేశారు. 'దేశ రాజధానిలో మహిళా కమిషన్ చైర్‌పర్సనే సురక్షితంగా లేరంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోండి' అని ఆమె పేర్కొన్నారు.

నిందితుడిని అరెస్టు చేశాం : డిసిపి

స్వాతి మాలీవాల్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిని సంగమ్ విహార్ ప్రాంతానికి చెందిన హరీష్ చంద్ర (47)గా గుర్తించామని ఢిల్లీ డిప్యూటీ పోలీస్ కమిషనర్ (సౌత్) చందన్ చౌదరి తెలిపారు. నిందితుడు కారు ఆపి, తప్పుడు ఆలోచనతో ఆమెను కారు ఎక్కాలంటూ ఒత్తిడి చేశాడని చెప్పారు. 10 నుంచి 15 మీటర్లు ఈడ్చుకెళ్లాడని తెలిపారు. స్పెషల్ పోలీస్ పెట్రోల్ టీమ్ ఎయిమ్స్ రెండో గేటు వద్ద పేవ్‌మెంట్‌పై బాధపడుతున్న స్వాతి మాలీవాల్‌ను గుర్తించి, వివరాలు తెలుసుకుందని చెప్పారు.

బస్సుయాత్ర అనుమతిపై 4 రోజుల్లో నిర్ణయం

- డిజిపికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీల అమలు డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన బస్సుయాత్రకు అనుమతి ఇచ్చే విషయమై నాలుగురోజుల్లో నిర్ణయం తీసుకోవాలని డిజిపిని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. విద్యార్థి, యువజనసంఘాలు హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు తలపెట్టిన బస్సుయాత్ర శనివారం ప్రారంభం కావాల్సిఉన్న విషయం తెలిసిందే. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో నిర్వాహకులు హైకోర్టులో గురువారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ రావు రఘునందన్‌రావు విచారించారు. ప్రభుత్వ లాయర్ టిఎంకె చైతన్య సెక్షన్ 30 ప్రకారం జిల్లాల ఎస్‌పిలే ప్రదర్శనలకు అనుమతిస్తారని, వారి నుండే అనుమతులు తీసుకోవాలని చెప్పారు. దీనిపై పిటిషనర్ల తరుపు లాయర్ కెఎస్ మూర్తి అభ్యంతరం తెలిపారు. నిర్వాహకులు శాంతియుతంగా బస్సుయాత్ర మాత్రమే జరుపుతున్నారని, విశ్వవిద్యాలయాల్లో సభలు మాత్రమే నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యాత్ర జరుగుతున్నందున్న డిజిపినే అనుమతి వ్వాలని అన్నారు. వాదనల అనంతరం అన్ని జిల్లాలో అనుమతులు తీసుకోవాలనడం చాలా కష్టమని ధర్మాసనం అభిప్రాయపడింది. సెక్షన్ 30 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ తరహా కార్యక్రమాలు డిజిపి పరిధిలోకి వస్తాయని, ఆయనే నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. అనుమతుల మంజూరుకు సంబంధించిన ప్రక్రియను నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించింది.

నేటి సభ యథాతథం

ప్రత్యేకహోదా డిమాండ్ చేస్తూ హిందుపురంలో శుక్రవారం తలపెట్టిన సభ యథాతథంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బస్సుయాత్రను వాయిదా వేస్తున్నామని, తిరిగి ఎప్పుడు ప్రారంభించేది త్వరలో తెలుపుతామన్నారు.

పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్న ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి

స్మార్ట్ మీటర్లు వద్దు

'ట్రూఅప్' రద్దు చేయాలి

- ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణలో విజ్ఞప్తులు
- సామాన్యులపై భారం ఉండదు : చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో, గ్రేటర్ విశాఖ బ్యూరో

వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను, గృహ, వాణిజ్య ఇతర వినియోగదార్లుకు ప్రిపెయిడ్ మీటర్ల ఏర్పాటును ఆమోదించొద్దని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి)కి పలువురు విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ మీటర్ల బిగించడం వల్ల నష్టాలు వస్తాయని రాష్ట్రప్రభుత్వం ప్రయాస్ ఎనర్జీ గ్రూప్‌తో నిర్వహించిన సర్వేలో బయటపడిందని, ఈ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలను ఆమోదించొద్దని, ట్రూఅప్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు,రిటైల్ ధరలపై ఇపిడిసిఎల్ ప్రధాన కార్యాలయం నుంచి ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం ప్రారంభమైంది. ఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి అధ్యక్షతన మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. తొలిరోజు ఇపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్ పరిధిలోని ఎస్ఇ, డివిజన్ కార్యాలయాల నుంచి పలువురు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలిపారు. తొలుత మూడు డిస్కంల సిఎండిలు కె సంతోషరావు, జె పద్మజనార్ధన్ రెడ్డి తమ సంస్థల ప్రతిపాదనలను వివరించారు. తొలి రోజు విచారణ అనంతరం మీడియాతో నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సాధారణ ప్రజలపై ఎలాంటి విద్యుత్ ఛార్జీల భారమూ ఉండదన్నారు ఫెర్రోఎల్లోయిస్‌పై మాత్రం కాస్త 'ఛార్జ్' ఉంటుందని తెలిపారు. ధరలు, సత్వర సేవలు, వినియోగదారుని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఏది సమంజసం? ఏది కాదు ? అని నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అంతకుముందు ముందుగా విద్యుత్ రంగ నిపుణులు ఎం వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఏఆర్ఆర్‌లో విద్యుత్ మిగులు ఉందని డిస్కంలు పొందుపరిచాయని తెలిపారు. దీని కోసం రూ.1553కోట్లు విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల చేయాల్సి ఉంటుందని వివరించాయని చెప్పారు. మిగులు పరిస్థితి ఇలా ఉన్నా డిస్కంలు బయట మార్కెట్‌లో అధిక ధరకు

మిగతా 2లో

ఆర్‌టిసికి రికార్డుస్థాయిలో ఒకే రోజు రూ.23 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 18వ తేదీన రికార్డుస్థాయిలో ఒకే రోజు రూ.23 కోట్ల ఆదాయం ఆర్జించింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎపిఎస్ ఆర్‌టిసి గతంలో మాదిరి అదనపు ఛార్జీలను వసూలు చేయకుండా సాధారణ ఛార్జీలతోనే ఈ రికార్డు ఆదాయాన్ని ఆర్జించడం పట్ల ఆర్‌టిసి అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణీకుల రవాణాతో పాటు ఆర్‌టిసి కార్గో ద్వారా కూడా సంక్రాంతి సిరులు కురిపించింది. సాధారణ రోజుల్లో ఆర్‌టిసి కార్గో ఆదాయం సగటున రూ.45 లక్షలుంటే ఈ నెల 18న రూ.55 లక్షలను రాబట్టింది. రాష్ట్రంలో ప్రయాణీకుల ట్రాఫిక్‌కు తగ్గట్టు అదనపు ఛార్జీలు ఏవి వసూలు చేయకుండా కావాల్సినన్ని బస్సులను ఏర్పాటు చేయడం వల్లే ఈ ఏడాది మంచి రాబడిని రాబట్టామని ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

సిఐటియు మహాసభలో ప్రసంగిస్తున్న అలైదా గువేరా

- వార్త లోపలపేజీల్లో

ఐక్య ప్రతిఘటన

ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొడతాం

విలేకరుల సమావేశంలో తపన్‌సేన్

ప్రజాశక్తి-శ్యామల్ చక్రవర్తి నగర్ నుంచి ప్రత్యేక ప్రతినిధి

మతతత్వ, సరళీకరణ విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి విశాల ఐక్య ప్రతిఘటనతో అడ్డుకట్ట వేస్తామని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. సిఐటియు 17వ మహాసభ సందర్భంగా బెంగళూరు నగరంలోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో శ్యామల్ చక్రవర్తి నగర్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఒకవైపు సిఐటియు స్వతంత్రంగా పోరాటం సాగిస్తూనే, ఇతర కార్మిక సంఘాలతోనూ కలసి పోరాటం చేస్తుందని చెప్పారు. దీంతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులను కలుపుకుని విశాల ఐక్య ప్రతిఘటనకు బాటలు వేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. మహాసభ పూర్తయ్యే సమయానికి ఈ దిశలో కార్యాచరణను రూపొందిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల నుంచి మహాసభకు వచ్చిన ప్రతినిధులు వీటితో పాటు, వివిధ అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు. సోదర సంఘాలు బ్యాంకింగ్, బీమా, రైల్వే సంఘాలతోపాటు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు కూడా ఈ మహాసభలో పాల్గొని వారి మద్దతు తెలిపాయని వివరించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను మహాసభలో చర్చిస్తున్నట్లు తెలిపారు. వాటి పరిష్కారానికి చేసిన కృషిని, పోరాటాలను సమీక్షించుకుంటున్నట్టు తెలిపారు. దేశంలో ఆర్థిక సంక్షోభం రోజురోజుకు ముదురుతోందన్నారు. ప్రభుత్వం అనురిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వ రంగం సంస్థలను ప్రయివేటీకరించే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని చెప్పారు. ప్రయివేటీకరణకు ఉద్యోగుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత అన్ని చోట్ల వ్యక్తమైందని గుర్తు చేశారు. ఉదాహరణకు బెంగళూరు నగరంలోనే బిఇఎంఎల్‌ను ప్రయివేటీకరించేందుకు ప్రయత్నిస్తే ఉద్యోగులు ఉమ్మడిగా ప్రతిఘటించారని తెలిపారు. మహారాష్ట్రలో విద్యుత్‌రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. దీంతో ప్రభుత్వం ప్రయివేటీకరణపై తాత్కాలికంగానైనా వెనుక్కు తగ్గక తప్పలేదని చెప్పారు. ఈ పోరాటాలకు మరింత పదును పెట్టాలని సిఐటియు భావిస్తోందన్నారు. ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అనేక రకాల ఇబ్బందులూ ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేసే దిశలో మహాసభలో చర్చలు సాగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సిఐటియు కార్యదర్శి ఉమేష్, నాయకులు ఆర్కే రాజ్‌పే పాల్గొన్నారు.

మూడేళ్లలో నాక్ గుర్తింపు లేదంటే కళాశాల రద్దు

- సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఉన్నత విద్య కళాశాలలు మూడేళ్లలో నాక్ అక్రిడిటేషన్ సాధించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. అలా సాధించలేకపోతే కళాశాల గుర్తింపును రద్దు చేయాలనీ, అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఉన్నత విద్యపై తన క్యాంపు కార్యాలయంలో గురువారం సిఎం సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో కళాశాలల ప్రమాణాలు పెంచుకునేలా వారికి చేయూత ఇవ్వాలని చెప్పారు. ఉన్నత విద్యలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులను వీలైనంత త్వరగా పరిష్కారం చేసుకుని జూన్‌కల్లా నియామక ప్రక్రియను ప్రారంభించేలా చూడాలని చెప్పారు. యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుపై ఆలోచన చేయాలని చెప్పారు. ట్రిపుల్ ఐటీలలో సిబ్బంది నియామకం, ఇతర పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. కళాశాలల్లో కోర్సులన్నీ ఇప్పటి అవసరాలకు తగిన విధంగా రూపొందించాలని, కళాశాలలకు అనుమతుల విషయంలో కూడా యునిఫాం పాలసీ ఉండాలని చెప్పారు. వివిధ కోర్సులకు కరిక్యులమ్ రూపొందించే బాధ్యత ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలు తీసుకోవాలని తెలిపారు. హై ఎండ్ స్కిల్స్‌లో భాగంగా సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయాలని తెలిపారు. సోలార్ పార్కులు, సోలార్ మోటార్లు, ప్యానెల్స్ రిపేరు వంటి వాటిల్లో నైపుణ్యం కొరత చాలా ఎక్కువగా ఉందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇవి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు కోర్సుల కరిక్యులమ్ శిక్షణ ఉండాలని, వచ్చే జూన్ లక్ష్యంగా ఈ తరహా కోర్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొన్ని ప్రైవేట్ బిఇడి కళాశాలల్లో బోధన, వసతులు తీసికట్టుగా ఉన్నాయని, మరికొన్ని కళాశాలలు మోసపూరిత చర్యలకు దిగుతున్నాయని

మిగతా 2లో

తొక్కిసలాట ఘటనపై విచారణ ప్రారంభం

- సభాస్థలిని సందర్శించిన జస్టిస్ శేషశయనారెడ్డి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ఈ నెల ఒకటో తేదీన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సభలో జనతా వస్త్రాలు, సంక్రాంతి కానుకల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి గురువారం విచారణ ప్రారంభించారు. ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానుకల పంపిణీ సందర్భంగా చంద్రబాబునాయుడును ఆహ్వానించి ఆయనతో పంపిణీకి శ్రీకారం చుట్టారు. సభ ముగిసిన తరువాత ప్రజలకు కానుకల కిట్లు పంపిణీ సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం విదితమే. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయినట్లు, 19 మంది గాయపడినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి సందర్శించారు. స్థానికులను విచారించారు. ఘటన ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కానుకల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారని, సాయంత్రం ఆరు గంటలు దాటిన తరువాత పంపిణీ ప్రారంభమైందని తెలిపారు. క్యూలైన్లలోకి ఎదురుగా మహిళలు రావడంతో, ఎవరికి వారు తమకే కానుకల కిట్ కావాలని తాపత్రయపడడంతో తొక్కిసలాట జరిగిందని వివరించారు. అనంతరం జస్టిస్ శేషశయనారెడ్డి ప్రభుత్వ అతిథి గృహంలో విచారణ కొనసాగించారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబాల వాగ్మూలం రికార్డు చేశారు. గాయపడిన వారిలో కొంతమందికి పరిహారం అందలేదని, తాము చికిత్సపొంది వెంటనే ఇళ్లకు వెళ్లిపోవడంతో తమ పేర్లు నమోదు చేయలేదని ఈ సందర్భంగా పలువురు బాధితులు తెలిపారు. ఆ తర్వాత జిల్లా అధికారులతో జస్టిస్ శేషశయనారెడ్డి చర్చించారు. ఘటన పూర్వపరాలపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్‌లను అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిగే ప్రదేశానికి మీడియాను అనుమతించలేదు. అంతకుముందు కమిటీ తరుపున వచ్చిన అధికారులు, న్యాయవాదులు సభా ప్రాంగణం ఎన్ని ఎకరాలో? ఎంతప్రాంతంలో ప్రజలు వచ్చారో? సర్వే డిపార్టుమెంట్ ద్వారా కొలతలు తీసుకున్నారు.

సంఘటనా స్థలంలో పరిశీలిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి తదితరులు

వచ్చే నెలలో రాజీనామా

- న్యూజిలాండ్ ప్రధాని జెసిండా ప్రకటన



సిడ్నీ : న్యూజిలాండ్ ప్రధాని జెసిండా ఆర్డెర్న్ గురువారం సంచలన ప్రకటన చేశారు. వచ్చే నెలలో తాను ప్రధాని పదవికి రాజీనామా చేయనున్నట్లు పేర్కొన్నారు. తన రాజీనామాకు ఇది తగిన సమయమని, మరో నాలుగేళ్ల ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం తనకు లేదని లేబర్ పార్టీ సభ్యులకు తెలిపారు. ఫిబ్రవరి 7లోగా రాజీనామా చేస్తానని చెప్పారు. 'పూర్తి సామర్థ్యంతో వుంటే తప్ప ఈ గురుతర బాధ్యతను నిర్వర్తించలేం, అనుకోని సవాళ్లు ఎదురైనా వాటిని ఎదుర్కోనాలంటే అదనపు సామర్థ్యం తప్పనిసరి' అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేమని భావించడం వల్ల తాను ఈ పదవికి రాజీనామా చేయడం లేదని అన్నారు. తాము తిరిగి విజయం సాధించగలమని విశ్వసిస్తున్నానని చెప్పారు. 2017లో సంకీర్ణ ప్రభుత్వంలో మొదటిసారిగా జెసిండా న్యూజిలాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయపథం వైపు నడిపించగలిగారు. ఈ ఏడాది అక్టోబర్ 14న జరగనున్న సార్వత్రిక ఎన్నికల వరకు ఎంపిగా కొనసాగుతానని వెల్లడించారు. కొత్త ప్రధానిని జనవరి 22న ఎన్నుకోనున్నారు.

సామాజిక చైతన్యానికి స్ఫూర్తి వేమన

మంత్రి ఆర్‌కె రోజా • కటారుపల్లిలో ఘనంగా వేమన జయంతి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- గాండ్లపెంట శ్రీ సత్యసాయి జిల్లా

సామాజిక చైతన్యానికి వేమన స్ఫూర్తని, ఆయన పద్యాలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చాయని రాష్ట్ర పర్యాటక శాఖ, సాంస్కృతి వ్యవహారాల శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలోని వేమన సమాధి వద్ద శ్రీ యోగి వేమన రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలను గురువారం ఆమె ప్రారంభించారు. గ్రామంలోని వేమన సమాధిని, ఆలయాన్ని సందర్శించారు. వేమన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జడ్‌పి హైస్కూల్ ఆవరణలో జయంతి ఉత్సవాల్లో రోజా మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వం అధికారికంగా వేమన జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుండడం హర్షనీయమన్నారు. సుమారు 350 సంవత్సరాల క్రితం నాటి మహాకవి వేమన పద్యాలు నేటికీ ఎంతో ప్రాచుర్యాన్ని పొందుతున్నాయంటే వాటి గొప్పతనాన్ని అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సమాజంలోని రుగ్మతలను పారదోలేందుకు ప్రయత్నించారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన పద్యరచన శైలితో చైతన్యవంతం చేశారని తెలిపారు. వేమన పద్యాలలో జీవిత నగ్నసత్యాలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకంగా ఉన్నందున వాటి సారాంశాలను గ్రహించాలన్నారు. యోగి వేమన చరిత్రను దశదిశలా చాటి చెప్పేందుకే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర స్థాయి వేమన జయంతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. గాండ్లపెంట మండలాన్ని ఇకనుంచి శ్రీ యోగి వేమన కటారుపల్లి మండలంగా నామకరణ చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను మంత్రి ప్రదానం చేశారు. అనంతరం యోగి వేమన కుటుంబసభ్యులను, అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లాల జడ్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు సిద్ధారెడ్డి, శంకర్ నారాయణ, కలెక్టర్ బసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కటారుపల్లిలో యోగి వేమన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆర్‌కె.రోజా

శాప్‌లో లైంగిక వేధింపులపై చర్యలు

- ఐద్వా డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థలో మహిళా ఉద్యోగినులు, క్రీడాకరులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి డిమాండు చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాల్సిన చోట మహిళా క్రీడాకారులు పురుష అధికారులకు లోబడి ఉండాలని, వారు చెప్పినట్లు వినాలని, మానసికంగా, శారీరకంగా ఒత్తిడి తీసుకొస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధం కోసం వేసిన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేధింపులపై అవగాహన కల్పించాలని సూచించారు. లైంగిక వేధింపులపై అంతర్గత కమిటీలు వేయడం, వేసిన చోట అమలు చేయకపోవడం సరికాదని వివరించారు. వేధింపులపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వార్తలు వస్తున్నాయని, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక ఐఎఎస్ అధికారి మీదే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అతన్ని వెంటనే బదిలీ చేయాలని కోరారు.

'శాప్' కార్యదర్శికి మహిళ కమిషన్ నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాప్‌లో మహిళా ఉద్యోగులపై ఉన్నతాధికారులు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కథనాలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించింది. దీనిపై విచారణకు హాజరు కావాలని యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శికి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ గురువారం నోటీసులు అందించారు. ముగ్గురు అధికారులు మహిళలను వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ లైంగిక ఆరోపణలపై పోష్ చట్టం ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీ ద్వారా విచారణ జరిపించాలని, ఈ విచారణలో మహిళా కమిషన్ కూడా పాల్గొంటుందని తెలిపారు. విచారణ నిర్వహించే తేదీని చెప్పాలని ముఖ్యకార్యదర్శిని కోరారు. అదేవిధంగా పనిప్రదేశాల్లో మహిళల లైంగిక నిరోధక చట్టాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

శాప్‌లో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు వచ్చిన కథనాలను ఆ సంస్థ ఎండి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అవి నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు అని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఫిర్యాదుల్ని బహిర్గతం చేయవచ్చా?

సమగ్ర విచారణ చేస్తామన్న హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

వేర్వేరు పోలీస్ స్టేషన్లల్లో నమోదు కాని పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల్ని బహిర్గతం చేయాలో లేదో అనే వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. ఫిర్యాదుల ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయని వాటి వివరాలను సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చునని పిటిషనర్, ఎంపీ కనుమూరి రఘురామకష్ణరాజుకు సూచన చేసింది. తనపై పోలీసులు వేర్వేరు పీఎస్‌ల్లో నమోదు చేసిన కేసులతోపాటు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు తమకు ఇచ్చేలా డీజీపీకి ఆదేశాలు ఇవ్వాలని ఎంపీ వేసిన రిట్‌ను గురువారం జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ విచారించారు. పిటిషనర్‌ను అరెస్టు చేయాలనే కుట్రతో ప్రభుత్వం ఉందని, ఫిర్యాదులు ఏమి ఉన్నాయో అందజేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని రాజు తరపు న్యాయవాది వినతిని హైకోర్టు తిరస్కరించింది. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని ప్రభుత్వ ప్లీడర్ వి.మహేశ్వరరెడ్డి కోరారు. దీంతో విచారణ ఈ నెల చివరి వారానికి వాయిదా వేసింది.

క్యూబాకు చైనా వంద మిలియన్ డాలర్ల విరాళం

బీజింగ్ : క్యూబాకు చైనా అధికారికంగా 100 మిలియన్ డాలర్ల విరాళం అందించింది. చైనాలోని క్యూబా రాయబారి కార్లోస్ పేరీరా, చైనా అంతర్జాతీయ అభివృద్ధి సహకార సంస్థ ఉపాధ్యక్షుడు తంగ్ వెహాంగ్ బుధవారం విరాళానికి సంబంధించిన సహకార ఒప్పందంపై సంతకం చేశారు. 100 మిలియన్ డాలర్లకు సమానమైన 700 మిలియన్ యువాన్లు అందించనున్నట్లు ఈ ఒప్పందంలో పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లో క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్ పర్యటన సమయంలో చైనా 100 మిలియన్ డాలర్ల విరాళం మంజూరు చేసిందని క్యూబా రాయబారి కార్లోస్ ట్విటర్‌లో తెలిపారు.

డిఏ చెల్లింపునకు సిఎం హామీ

- ఎపి ఎన్‌జిఒ సంఘ అధ్యక్షులు బండి
- ఉద్యోగ సంఘనేత సూర్యనారాయణ తీరు సరికాదు
- సిఎంను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న బండి శ్రీనివాస్, తదితర నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతికి ఇస్తానన్న డిఏ వెంటనే చెల్లించేందుకు సిఎం హామీనిచ్చారని ఎపి ఎన్‌జిఒ సంఘ నాయకులు బండి శ్రీనివాసరావు అన్నారు. ఎపి ఎన్‌జిఒ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండి తదితరులు గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. శాలువాతో ఆయనను సత్కరించారు. నూతన కమిటీ ఏర్పాటైన నేపథ్యంలో సిఎంను మర్యాద పూర్వకంగా కలిశామని నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఏ చెల్లింపులపై సెలవుల వల్ల సర్క్యులర్ ఇవ్వడంల జాప్యం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై కొన్ని ఉద్యోగ సంఘాల నాయకులు గవర్నర్‌కు ఫిర్యాదు చేయడంపై బండి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు నిబంధనలు పాటించకపోతే గుర్తింపు రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని వివరించారు. ఉద్యోగులు ముఖ్యమంత్రి మెప్పుకోసం పనిచేస్తున్నారంటూ ఉద్యోగ సంఘ నేత సూర్యనారాయణ వ్యాఖ్యానించడాన్ని తప్పుబట్టారు. తాము ఎవరి దయాదాక్షిణ్యాలతోనూ పిఆర్‌సి తెచ్చుకోలేదని, పోరాడి సాధించామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై పోరాడలేకే గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆయన వెనుక 'ఏ శక్తి ఉండి నడిపిస్తుందో' అందరికీ తెలుసన్నారు. ఇప్పటి వరకూ సూర్యనారాయణ ఎం చేసినా తాము మౌనంగా ఉంటున్నామని, ఇక ముందు ఇలాగే కొనసాగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గుర్తింపును దొంగచాటుగా తెచ్చుకున్నారని, ఆయన చేసిన అక్రమాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే తాము ఉద్యమానికి వెళ్లేందుకూ వెనుకాడబోమని పేర్కొన్నారు. ఎన్‌జిఒ సంఘ కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ తమను బఫూన్లు అన్నవారు పోరాట సమయంలో శ్రీకాకుళం ఎందుకు పారిపోయారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్‌జిఒ సంఘాన్ని హేళన చేసేలా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖరరెడ్డి తదితరులు ఉన్నారు.

యువతలో ఆత్మస్థైర్యం నింపేందుకే యువగళం

యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనతో పారిశ్రామిక ప్రగతి కుంటుపడి ఉపాధి అవకాశాలు కరువై యువత తీవ్ర అసంతృప్తితో వున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. మోసపోయిన యువతలో ఆత్మస్థైర్యం నింపేందుకే యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 27న చిత్తూరు జిల్లా కుప్పంనుండి ప్రారంభమయ్యే లోకేష్ పాదయాత్ర రాష్ట్రంలో 400 రోజులపాటు సాగనుందని తెలిపారు. 4000 కిలోమీటర్ల సాగే ఈ యువగళం పాదయాత్రలో యువతరం పెద్దఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాక ప్రభుత్వం ఉద్యోగ నియమకాలు చేపట్టకుండా జగన్‌మోహన్‌రెడ్డి యువతను పూర్తిగా మోసం చేశారని పేర్కొన్నారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని ఒక్క ఏడాది కూడా ఇవ్వలేదని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజలు సంతృప్తిగా లేరన్నారు. రైతులు కూడా గిట్టుబాటు ధర సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అరాచక చర్యలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారని తెలిపారు. యువగళం పాదయాత్ర ప్రారంభం కాకముందే ప్రజలనుండి అనూహ్య స్పందన వస్తుందని పాదయాత్రతో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

'ఉక్కు' పోరాటం ఆగదు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకూ పోరాటం ఆగదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 707వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్-1 కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు కెఎస్ఎన్.రావు, జె.రామకృష్ణ, బి.అప్పారావు, జి.సుబ్బయ్య, వై.మస్తానప్ప మాట్లాడారు. ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి పోరాట కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 30న ఉక్కునగరంలోని తృష్ణా మైదానంలో జరిగే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటీకరణలో భాగంగా కేంద్రానికి స్థానిక ఉక్కు యాజమాన్యం సహకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మోడీ సర్కారు విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వివక్ష చూపుతోందని విమర్శించారు. ప్లాంట్‌లో జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో నాయకులు పూర్ణచంద్రరావు, రమణమూర్తి, బొడ్డు పైడిరాజు, సిహెచ్.సన్యాసిరావు, గుమ్మడి నరేంద్ర, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

టిఎ, డిఎలకూ సలహాదార్లను వేస్తారేమో?

- హైకోర్టు ఘాటు వ్యాఖ్య

ప్రజాశక్తి - అమరావతి

ప్రభుత్వం సలహాదారులను నియమిస్తున్న తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఇది ప్రమాదకరమని హెచ్చరించింది. ఇదే తీరుగా సలహాదారులను నియమించుకుంటూ వెళితే భవిష్యత్‌లో ఉద్యోగులకు ఇచ్చే టిఎ, డిఎల వ్యవహారాల పర్యవేక్షణకు కూడా నియమించేస్తారేమోనని ఘాటు వ్యాఖ్య చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం సలహాదారును నియమించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. సలహాదారుల నియామక అంశంపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయశాఖ సలహాదారుగా జ్వాలాపురపు శ్రీకాంత్, ఉద్యోగుల సంక్షేమం సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలను సవాల్ చేసిన రెండు వేర్వేరు పిల్స్‌ను గురువారం హైకోర్టు విచారణ జరిపింది. సమగ్ర వివరాలను సమర్పిస్తామని ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ చెప్పారు. సమర్థులైన నిష్ణాతులనే సలహాదారులుగా నియమిస్తున్నట్లు చెప్పారు. సలహాదారుల నియామకానికి ముందే ప్రభుత్వం నియమించబోయే వాళ్ల అభిప్రాయాలను తెలుసుకుంటుందన్నారు. రాజేశ్వరరావు తరపున సీనియర్ అడ్వొకేట్ వేదుల వెంకటరమణ వాదిస్తూ, ప్రభుత్వం సమయం కోరడం సరికాదన్నారు. వాయిదాలు కోరుతూ ఉంటే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం అవసరం మేరకు సలహదారులను నియమిస్తుందన్నారు. పూర్తి వివరాల్ని నివేదించేందుకు గడువు కావాలని కోరారు, చంద్రశేఖర్‌రెడ్డి తరపున సీనియర్ లాయర్ ఆర్ఎన్.హేమేంద్రనాథ్‌రెడ్డి వాదిస్తూ పిటిషనర్‌పై రాజకీయ దురుద్దేశంతో పిల్ దాఖలు చేశారన్నారు. పిటిషనర్‌కు కోర్టు నోటీసులు అందలేదన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, రాజకీయ ప్రేరేపిత పిల్ అవునో కాదో, ఏ పిటిషన్‌ను ఎలా విచారించాలో తమకు తెలుసునని వ్యాఖ్యానించింది. శ్రీకాంత్‌ను సలహదారుగా కొనసాగేందుకు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్ని పొడిగించింది. విచారణను ఫిబ్రవరి 2కి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులు సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశించింది.

నిత్యం ప్రజల్లో వుండాలి

- అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ప్రజలను భయభ్రాంతలకు గురిచేసేలా అభివృద్ధి నిరోదక కార్యక్రమాలను చేపడుతోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఈ నేపథ్యంలో టిడిపి శ్రేణులు నిత్యం ప్రజల మధ్య వుంటూ అక్రమాలను ప్రతిఘటించాలని ఆయన కోరారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇంత వయస్సులోనూ ప్రజల్లోకి వెళుతున్న తీరు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిందన్నారు. గురువారం మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారంలో వున్న వారెవరైనా మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేసి గెలవాలనుకుంటారని అయితే రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అందుకు భిన్నంగా టిడిపిని లేకుండా చేసి గెలవాలని కోరుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్యప్రక్రియ కాదని తెలిపారు.

స్మార్ట్ మీటర్లు వద్దు

మొదటి పేజీ తరువాయి

కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల డిస్కంలు అప్పుల్లో కూరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి ట్రూఅప్‌గా ప్రజలపై భారాలు పడుతున్నాయని తెలిపారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ ప్రతి నెల విద్యుత్ చార్జీలు పెంచాలని, విదేశాల నుంచి బొగ్గు కొనుగోలు చేయాలని, అన్ని కేటగిరీల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రప్రభుత్వ ఆదేశాలకు రాష్ట్రప్రభుత్వం దాసోహమవుతుందని తెలిపారు. అన్ని నిర్ణయాలు కేంద్రప్రభుత్వం తీసుకుంటే విద్యుత్ నియంత్రణ మండలి ఎందుకని ప్రశ్నించారు. హిందూజా కంపెనీకి మండలి గతంలో నిర్ణయించిన దాని కంటే అదనంగా రూ.1200కోట్లు చెల్లించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించాలని కోరారు. సెకీ ద్వారా అదానీ కంపెనీలతో చేసుకున్న 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని, ప్రజావ్యతిరేకమైన పిపిఎలను పున:సమీక్షించాలని డిమాండ్ చేశారు. పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేయొద్దని, వీటిపై సమగ్ర చర్చ జరగాలని సూచించారు. డిస్కంలు ప్రతిపాదించిన లోటు రూ.12,927కోట్లను రాష్ట్రప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఎస్సి,ఎస్టిలకు నిలిపివేసిన వారికి రాయితీ పునరుద్ధరించాలని కోరారు. విద్యుత్ రంగ నిపుణులు బి తులసీదాస్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులపై భారం మోపాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే పనిచేస్తున్న మీటర్‌ను పక్కనపెట్టి బలవంతంగా స్మార్ట్ మీటర్ బిగించడం సామాన్య వినియోగదారుడి హక్కును కాలరాయడమేనని వ్యాఖ్యానించారు. ఇఆర్‌సి వ్యవస్థను ధ్వంసం చేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. నెల నెల ట్రూఅప్ విధానం అమలయితే పెట్రోల్ ధరలు పెరిగినట్లు ప్రతి నెల విద్యుత్ భారాలు ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్రలో ఫెర్రో ఎల్లాస్ పరిశ్రమలు మూతపడే పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. విద్యుత్ రంగ నిపుణులు ఎ పున్నారావు మాట్లాడుతూ ప్రస్తుతం 7,500 మెగావాట్ల సోలార్, విండ్ విద్యుత్‌తోనే పవర్ గ్రిడ్ కొట్టుకులాడుతుందన్నారు. ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ పెంచితే గ్రిడ్ తట్టుకోలేదన్నారు. ఫెర్రో ఎల్లాస్ పరిశ్రమలకు చార్జీలు పెంచొద్దని ద ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు కోరారు. పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లను రాష్ట్రంలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ పెన్షనర్ల అసోసియేషన్ ఎం కృష్ణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఇఆర్‌సి కార్యదర్శి రాజబాపయ్య, సభ్యులు పి.రాజగోపాల్‌రెడ్డి, ఠాకూర్ రామ్‌సింగ్ పాల్గొన్నారు.

వర్క్ అడ్జస్ట్‌మెంట్‌కు సహకరించండి

- ఉపాధ్యాయ సంఘాలను కోరిన మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్‌కు సహకరించాలని ఉపాధ్యాయ సంఘాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో తీసుకొచ్చిన ఉత్తర్వులపై ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొంది. ఈ అంశంపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. పదోన్నతుల ప్రక్రియ ప్రస్తుతం కోర్టులో ఉందని, అప్పటి వరకు పదోన్నతులు చేపట్టలేమన్నారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా అర్హత ఉన్న వారికి వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఇస్తున్నామని తెలిపారు. దీనిని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ఈ వర్క్ అడ్జస్ట్‌మెంట్‌కు వెళ్తున్న ఎస్జిటిలకు తాత్కాలికంగా రూ.2500ల అలవెన్స్ ఇస్తున్నామని చెప్పారు. కోర్టు తీర్పు తరువాత అవసరమయితే ఈ పోస్టులను శాశ్వతం చేసి పదోన్నతులు చేపడతామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పద్ధతిని అమలు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. సర్‌ప్లస్,కన్వర్షన్ ఉపాధ్యాయులకు రెండు రోజుల్లో పోస్టింగ్‌లు ఇస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో పాఠశాల విద్య కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, జెడి మువ్వా రామలింగం, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, ఎపిటిఎఫ్(1938) ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి, ఎపిటిఎఫ్ అధ్యక్షులు మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి

- గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ కోరింది. ఈ మేరకు గురువారం వెలగపూడి సచివాలయంలో వార్డు సెక్రటేరియట్ డిపార్టుమెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్‌ను కలిసి నాయకులు అర్లయ్య, గోవిందరావు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటిఫికేషన్ జిల్లాల్లో పక్క జిల్లాల్లోనూ ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం వల్ల అక్కడ ఉద్యోగాలు పొందిన వారు రోజూ వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని తెలిపారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగస్తులకు వెంటనే బదిలీ అవకాశం కల్పించాలన్నారు. ఎక్కువమంది భార్యా బిడ్డలకు దూరంగా ఉద్యోగాలు చేస్తున్నారని వివరించారు. కారుణ్య నియామకాల్లోనూ, అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలున్న తల్లిదండ్రులను ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీస్, సుధీర్, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ హరిచందన్‌కు ఫిర్యాదు అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

నిస్సహాయ స్థితిలో ఉద్యోగులు

- సకాలంలో వేతనాలు రాక ఇబ్బందులు
- గవర్నర్‌కు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సకాలంలో వేతనాలు అందక రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా నిస్సహాయ స్థితిలో వుంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. వేతనాలతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ తదితరులు గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి ఆస్కార్‌రావు, నాయకులు సుగుణ, భుజంగరావు, జి నాగసాయి, జిఎం రమేష్‌కుమార్, కిషోర్‌కుమార్, విజయకుమార్‌తో కలిసి సూర్యనారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగులకు వేతనాలను ప్రతి నెలా మొదటి తేదీనే ఇవ్వాలని వున్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. ప్రతినెల ఒకటో తేదీన రెగ్యులర్ ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించేలా చట్టం చేయాలని కోరామని తెలిపారు. ఉద్యోగుల అనుమతి లేకుండా జిపిఎస్‌ను విత్‌డ్రా చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 90 వేల మంది ఉద్యోగుల ఖాతాల నుంచి డబ్బులు తీసేసుకున్నారని వాపోయారు. దీనిపై వివరణ అడిగితే సాంకేతిక సమస్య అంటూ ఉన్నతాధికారులు తప్పించుకుంటున్నారని తెలిపారు. నాలుగు డిఎలు, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్‌లు, ఇతర బిల్లులను సైతం చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్‌కు వివరించామన్నారు. గవర్నరు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కొన్ని సందేహాలను నివృత్తి చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని సూర్యనారాయణ తెలిపారు. ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం అవమానకరరీతిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉద్యోగుల కోరికలేవీ గొంతెమ్మ కోర్కెలు కావని చట్టపరంగా వున్నవే అడుగుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను పోరాటాలకు సమాయత్తం చేస్తామని తెలిపారు. ఏప్రిల్‌లో రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయం ప్రకారం ఆందోళనలను చేపడతామన్నారు. ఇప్పటికే పలు పర్యాయాలు ఆర్థికశాఖ అధికారులు, మంత్రివర్గ ఉప సంఘానికి సమస్యలను వివరించామని, వారి నుంచి స్పందన రాకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. బకాయిల చెల్లింపులపై జోక్యం చేసుకోవాలని కూడా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లానుపై శ్వేతపత్రం

- కెవిపిఎస్ డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి బస్‌ప్లాను నిధులు ఈ మూడేళ్లలో ఎంత కేటాయించింది.. ఎంత ఖర్చు చేసిందనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండు చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎంత మేరకు నిధులిచ్చిందో చెప్పాలని కోరారు. ఒక్కరంటే ఒక్కరికీ నైపుణ్యంలో శిక్షణ కూడా ఇవ్వలేదని, అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణా లేదని విమర్శించారు. విజయవాడలో అంబేద్కర్ స్టడీ సర్కిల్లో పనిచేస్తున్న ఆరుగురు ఉద్యోగులకు జీతాలు కూడా లేవని, చివరకు ఇంటికి పంపితే కోర్టుకెళ్లిన వారికి ఉద్యోగం ఇచ్చారని పేర్కొన్నారు. భూమి కొనుగోలు పథకం కింద ఒక్క సెంటు భూమి కూడా కొన్న దాఖలాలు లేవని వివరించారు. దళితుల సాగులో ఉన్న భూములను లాక్కోవడం తప్ప మరొకటి లేదని పేర్కొన్నారు. వెంటనే దళితులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, సబ్‌ప్లాను పొడిగించి శాశ్వతంగా కొనసాగించాలని కోరారు.

25 జనసేన చర్చాగోష్టి

ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లానుపై 25వ తేదీన చర్చాగోష్టి నిర్వహించనున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఆరోజు ఉదయం 11 నుండి సాయంత్రం వరకూ దీనిపై చర్చ జరుగుతుందని నాయకులు పెదపూడి విజయ, వరప్రసాదు పాల్గొంటారని తెలిపారు.

అద్దెకు ఆర్‌టిసి స్థలాలు

- 15 ఏళ్ల పాటు లీజుకు టెండర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిలో నిరుపయోగంగావున్న స్థలాలను వినియోగంలోకి తెచ్చేందుకు కసరత్తును చేపట్టింది. ఆ స్థలాల నుండి ఆదాయాన్ని రాబట్టేందుకు చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా విజయవాడ జోన్ పరిధిలో 28 స్థలాలను గుర్తించి వాటిని 15 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేందుకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. కాకినాడ జిల్లాలోని తునిలో రెండు, పెద్దాపురం, సామర్లకోట, కాకినాడలో ఒక్కోటి చొప్పున మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించారు. అలాగే కోనసీమ జిల్లాలోని అంబాజిపేట, తూర్పుగోదావరి జిల్లాలో రంగంపేటలో ఒక్కోటి, ఏలూరు జిల్లాలో ద్వారకా తిరుమలలో ఒక్కటి, ఏలూరులో మూడు స్థలాలు కలిపి మొత్తం నాలుగింటిని గుర్తించారు. అలాగే తాడేపల్లి గూడెంలో రెండు, మార్టేరులో రెండు కలిపి పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు స్థలాలను గుర్తించారు. అలాగే కృష్ణా జిల్లాలో చల్లపల్లిలో మూడు, కూచిపూడి, మోపిదేవి, మచిలీపట్నం ఒక్కోటి చొప్పున మొత్తం ఆరు ప్రాంతాలను గుర్తించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో మైలవరంలో ఒకటి, నందిగామలో రెండు, జగ్గయ్యపేటలో నాలుగు కలిపి మొత్తం ఏడు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించారు. ఈ స్థలాలను లీజుకు తీసుకునేవారి కోసం ఈ నెల 20న మధ్యాహ్నం మూడు గంటల ప్రీబిడ్ సమావేశాన్ని విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లో ఏర్పాటు చేశారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

'ఇసుక' ఆదాయం ఎంత?

- గందరగోళంగా లెక్కలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇసుక విక్రయాలపై వస్తున్న ఆదాయంపై అయోమయం నెలకొంది. ఆదాయంపై ఖనిజాలశాఖ, ఆర్థికశాఖల మధ్య భారీగా తేడా కనిపిస్తోంది. మరోవైపు ఇసుక అమ్మకం ద్వారా ఆదాయం నామమాత్రంగానే వస్తోందని అధికారులు అంటున్నారు ఈ ఏడాది ఇసుక తవ్వకాల ద్వారా 737 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనావేశారు. ఇందులో భాగంగానే జనవరి వరకు 552 కోట్లు రావాల్సి ఉండగా, కేవలం 29 కోట్లు మాత్రమే వచ్చినట్లు ఇటీవల తయారుచేసిన ఒక నివేదికలో పేర్కొన్నారు. .అయితే గనుల శాఖ లెక్కల్లో మాత్రం వేరే అంకెలు కనిపిస్తున్నాయి. జనవరి వరకు 522 కోట్లు రావాల్సి ఉండగా, 178 కోట్లు వచ్చినట్లు చెబుతున్నారు. ఇది లక్ష్యంలో 32 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే రంగానికి సంబంధించి వేరే నివేదికలో వంద శాతాన్ని సాధించినట్లు చెప్పడం విశేషం.

మొత్తం మీద ఆదాయంపైనే కాకుండా, జనానికి కావాల్సిన అవసరాలపైనా ఇసుక ప్రభావాన్ని చూపిస్తున్నట్లు తేలిపోయింది. ఇసుక లభ్యత ఉన్నా... క్వారీల నిర్వహణ, భారీగా ధరల పెంపు కారణంగా ఇసుక కొనుగోలుకు ప్రజలు ముందుకు రావడం లేదని సమాచారం. దీనివల్ల నిర్మాణ రంగం కూడా నష్టపోయినట్లు తెలుస్తోంది. నిర్మాణాలు తగ్గిపోవడం వల్ల కూలీలకు కూడా సరైన పనులు కల్పన లేకుండాపోయినట్లు కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఇసుకపై 75 కోట్లు వచ్చినట్లు అటు సిఎఫ్ఎంఎస్, ఇటు గనుల శాఖల నివేదికల్లో తేలడం గమనార్హం.

మూడేళ్లల్లో నాక్ గుర్తింపు లేదంటే కళాశాల రద్దు

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో చర్చకు వచ్చింది. బోధన సిబ్బంది, వసతి, సౌకర్యాలను ప్రమాణంగా తీసుకోవాలని, విద్యార్థుల హాజరు మరో ప్రమాణంగా తీసుకుని ఒక నిర్ణయానికి రావాలని సిఎం చెప్పారు. తిరుపతి, విశాఖపట్నంలలోని అకడమిక్ స్టాఫ్ కళాశాలలను బలోపేతం చేయాలని, సెంట్రల్ ఆంధ్ర పరిధిలో కొత్త కళాశాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఎం సాంబశివారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు, కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, ఆర్‌జియుకెటి ఛాన్సలర్ కెసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ వద్ద ఎస్ఎఫ్‌సి ఫైల్

ప్రజాశక్తి, అమరావతి

స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌ను (ఎస్ఎఫ్‌సి)ను ఏర్పాటు ఫైలు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, గవర్నర్ ఆమోదం కోసం పంపామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. నాల్గవ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ పదవీ కాలం 2020లో ముగిసిందని, ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ తెలుగుదేశం నేత గొలమారు వెంకటరెడ్డి వేసిన పిల్‌ను గురువారం చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 20కి వాయిదా పడింది.

ఇద్దరు అధికారులకు జైలు శిక్ష

ప్రజాశక్తి, అమరావతి

కోర్టు ధిక్కార కేసుల్లో పలువురు అధికారులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై అప్పీళ్లు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును వారం రోజులపాటు నిలుపుదల చేస్తూ గురువారం జస్టిస్ బి.దేవానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీసీలో అప్రెంటీస్‌గా చేసే పిటిషనర్లకు శ్రామిక్ పోస్టుల భర్తీలో 30 శాతం బోనస్ మార్కులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. వీటిని అమలు చేయలేదని కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలైంది. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆంటోని నిర్లక్ష్య వైఖరితో కోర్టు ఉత్తర్వుల్ని అమలు చేయలేని తీర్పు చెప్పింది. నెల రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది. ఈ శిక్షపై అప్పీల్‌కు వీలుగా తీర్పు అమలును వారం రోజులపాటు నిలిపివేసింది. కర్నూలు జిల్లా జి.సింగవరం పంచాయతీ పరిధిలోని నీటిపారుదల స్థలంలో గ్రామ సచివాలయాలను నిర్మించారు. నిర్మాణ పనుల్ని సర్పంచ్ నాగేంద్ర అమలు చేయకపోవడంతో ఆయన చెక్ పవర్‌ను అధికారులు రద్దు చేశారు. దీనిపై హైకోర్టుకు సర్పంచ్ వచ్చారు. చెక్ పవర్ రద్దు సుమోటో కోర్టు ధిక్కారంగా పరిగణించి విచారణ జరిపింది. డీపీవో ప్రభాకర్‌రావు కోర్టు ధిక్కారణకు పాల్పడ్డారనే నిర్ణయానికి కోర్టు వచ్చి ఆయనకు వారం రోజుల సాధారణ జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.

ప్రజలపై భారాలు వేస్తే మరో విద్యుత్ ఉద్యమం

- ఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కార్పొరేట్ సంస్థల లాభాల కోసం విద్యుత్ సంస్కరణలను అమలు చేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని సిపిఎం, సిపిఐ డిమాండ్ చేశాయి. ప్రజలపై భారాలు వేస్తే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలపై భారాలు వేసే విధంగా నిర్ణయాలు ఉండటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన పలు చోట్ల ఆందోళనలు, నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం కోసమే ప్రభుత్వం ఆన్‌లైన్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా ఆహ్వానిస్తోందని, ప్రతినెలా ఛార్జీలను పెంచబోతుందని తెలిపారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విజయవాడలోని ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయంలో వర్చువల్ విధానంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సిపిఎం నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. నివాస గృహాలకు స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించొద్దని, ట్రూఅప్ ఛార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, డిస్కంలు ప్రతిపాదించిన రూ.13 వేల కోట్ల లోటును ప్రభుత్వమే భరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాష్ట్ర నాయకులు డి.కాశీనాథ్, నాయకులు డివి కృష్ణ, బోయి సత్యబాబు, బి రమణరావు, కె దుర్గారావు పాల్గొన్నారు. విశాఖలోని గురుద్వార్ వద్ద ఉన్న ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడారు. రాష్ట్రంలోని కోటి 89 లక్షల మంది వినియోగదారులకు, నివాస గృహాలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు.. ఇలా అన్నింటికీ 2025 మార్చిలోగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టాలనే ప్రతిపాదన వినియోగదారులపై తీవ్రమైన భారాన్ని మోపుతుందని తెలిపారు. తాజాగా రూ.13 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేస్తున్నారని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడం ద్వారా మరో రూ.1,32,502 కోట్లు భారం మోపడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.5 వేల కోట్లు భారం వేస్తున్నారని అన్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలపై పెనుభారాలు పడబోతున్నాయని, వీటిని తక్షణమే ఇఆర్‌సి తిరస్కరించాలని డిమాండ్ చేశారు.

విశాఖలోనిఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ కార్యకర్తలు

రిటైల్ మార్కెట్ లీడర్‌గా ఇండియన్ ఆయిల్

- ఎపి తెలంగాణ హెడ్ అనిల్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రిటైల్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ మార్కెట్ లీడర్‌గా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిలిచిందని ఎపి, తెలంగాణ మార్కెట్ హెడ్ బి.అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం కొండపల్లిలోని టెర్మినల్‌ను ఆయన విజిట్ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు పైపులైను వ్యవస్థ, కంపెనీ రక్షణ తదితర అంశాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ విభాగంలో 34.2 శాతం, డీజిల్‌లో 40 శాతం వాటాను కలిగి ఉన్నామని పేర్కొన్నారు. గృహ ఎల్‌పిజిలోనూ 34.6 శాతం వాటాను కలిగి ఉన్నట్లు తెలిపారు. 1570 అవుట్‌లెటలో అతిపెద్ద మార్కెట్ వ్యవస్థగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ, వైజాగ్ రాజమండ్రి, చిత్తూరు, ఒంగోలు, కాకినాడ, గుంతకల్లులో నిల్వ సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. గత మూడేళ్లలో ఐఓసి 259 అవుట్‌లెట్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిందని వివరించారు. దేశంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఈమొబిలిటీ ధోరణికి అనుగుణంగా 138 ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిఎన్‌జి సరఫరా కోసం 16 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఫిక్కీ నుంచి అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును సైతం సొంతం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్.కుమార్, ఐఓసి ప్రతినిధులు పాల్గొన్నారు.

సచివాలయ మహిళా కానిస్టేబుల్‌పై దాడి

- కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసం

ప్రజాశక్తి - ఆత్మకూరు (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వడ్లరామాపురం గ్రామ సచివాలయం మహిళా కానిస్టేబుల్ శివరాణిపై, ఆమె భర్త రమేష్ బాబుపై గురువారం అదే గ్రామానికి చెందిన దాదాపు 20 మంది మహిళలు దాడి చేశారు. కార్యాలయంలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ సంఘటన గురువారం చోటుచేసుకుంది. దాడికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. వడ్ల రామాపురం గ్రామానికి చెందిన వలంటీర్ మాధవి, శ్రీనివాసులు ప్రేమించుకున్నారు. గత మూడు నెలల క్రితం పెళ్లి చేసుకుని హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే జీవిస్తున్నారు. వీరికి పెళ్లి చేయడంలో మహిళా కానిస్టేబుల్ శివరాణి పాత్ర ఉందని శ్రీనివాసులు బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జనవరి 9న హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని రైల్వే స్టేషన్ సమీపంలో శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం శ్రీనివాసులు దినకర్మకు వచ్చిన బంధువులు, మహిళలు సచివాలయానికి వెళ్లారు. శ్రీనివాసులు ఆత్మహత్యకు మహిళ కానిస్టేబుల్ శివరాణి కారణమని ఆరోపిస్తూ దాడి చేశారు. అడ్డుకునేందుకు వచ్చిన ఆమె భర్త రమేష్‌ను గాయపరిచారు. సచివాలయంలోని కుర్చీలు, కంప్యూటర్‌ను ధ్వంసం చేశారు. దీంతో మహిళా కానిస్టేబుల్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని దాడిపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'చే' పండుగ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చెగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా

చే.. వ్యవస్థను నడిపించే శక్తి

- ఆయన కుమార్తె డాక్టర్ అలైద గువేరా

ప్రజాశక్తి- చిలమత్తూరు (బాగేపల్లి నుంచి)

'చే' అనేది వ్యక్తి పేరు కాదని నరనరంలో విప్లవ ఉత్తేజాన్ని రగిల్చి సమాజాన్ని కమ్యూనిజం వైపు నడిపించే శక్తి అని చెగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా పేర్కొన్నారు. నాగరిక సమితి, సిపిఎం ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం బాగేపల్లిలో గురువారం 'చే పండుగ'ను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అలైదా గువేరా, చేగువేరా మనువరాలు ప్రొఫెసర్ ఎస్టిఫెనా గువేరా హాజరయ్యారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జుక్రిష్ణన్ పాల్గొన్నారు. డివైఎఫ్ ఆధ్వర్యంలో 'చే' టీ షర్ట్‌లు ధరించి చే జెండాలతో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీతో బాగేపల్లి పురవీధులు ఎరుపుమయమయ్యాయి. కార్యక్రమం ప్రారంభంలో 'చే' జీవిత విశేషాలు తెలుపుతూ కళాకారులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ అలైదా గువేరా మాట్లాడుతూ చేగువేరా మరణం లేని మహనీయుడన్నారు. విప్లవం కోసం, సోషలిజం స్థాపన కోసం ఆలోచించే ప్రతి వ్యక్తి మస్తిష్కంలో బతికే ఉన్నారని పేర్కొన్నారు. చెగువేరా మరణించే సమయంలో తాను బాల్యంలో ఉన్నానని, ఆయనతో గడిపిన క్షణాలు కొద్దివే అయినా ఇప్పటి వరకు ప్రపంచం మొత్తంలో ప్రతిచోటా ప్రతిధ్వనిస్తున్న చెగువేరే నినాదం తనతో ఉందని అన్నారు. తన తండ్రి ప్రపంచంలోని అనేక దేశాలకు స్వాతంత్ర్య ఫలాలు అందించిన వెలుగని పేర్కొన్నారు. క్యూబా అధ్యక్షుడుగా ఉన్నప్పుడు వైద్య రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రపంచానికే ఆ దేశాన్ని ఆదర్శంగా నిలిపారని అన్నారు. కోవిడ్ నేపథ్యంలో క్యూబా అనేక దేశాలకు వైద్యులను పంపి ఉచితంగా వైద్య సేవలందించిందని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజలకు సేవలందించిన డాక్టర్లు, పోలీసులు, పారిశుధ్య కార్మికులను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాగేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.అనిల్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప, రఘునాథ్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు రఫీవుల్లా ఖాన్, స్థానిక సిపిఎం నాయకులు, కార్యకర్తలు, చెగువేరా అభిమానులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-అగళి (శ్రీ సత్యసాయి జిల్లా)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా అగళి మండలంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బ్యాడిగెర గ్రామానికి చెందిన లింగరాజు (32) తనకున్న మూడు ఎకరాల పొలంలో వేరుశనగ, కంది, కూరగాయలను సాగు చేసేవారు. తన పొలంలో పంటల సాగు, బోరు బావులను తవ్వించేందుకు బ్యాంకులు, ప్రయివేటు వ్యక్తుల వద్ద సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదేళ్లుగా అతివృష్టి, అనావృష్టి కారణంగా పండిన పంటలు చేతికందలేదు. రుణ దాతలు అప్పులు తీర్చాలని ఒత్తిడి చేయడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అప్పులు తీర్చే మార్గంలేక ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు తుముకూరు ప్రభుత్వ ఆసుత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లింగరాజు మృతి చెందారు.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం **24.01.2023, 10.00 AM** వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: GUNTUR (GNR) - 1936578, 1935220, 1964012, 1947510, 1960770, 1976361

For more details, please contact : **Mr. PRAVEEN NAIK - 9346463522**

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

ఆర్‌బికెలకు రెంట్ పెండింగ్

- తొమ్మిది మాసాల బకాయి
- ప్రైవేటు భవనాల్లో వేలాది కేంద్రాలు
- ఖాళీ చేయిస్తున్న యజమానులు
- మూట ముల్లె సర్దుకొని సచివాలయాల్లో మకాం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ప్రైవేటు భవనాల్లో నడుస్తున్న రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె) అద్దె సమస్యతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వం తొమ్మిది మాసాలుగా అద్దెలు బకాయి పెట్టడంతో బిల్డింగ్ యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఖాళీ చేయాలంటూ వెంటాడుతున్నారు. రూ.లక్షల వ్యయం చేసి ఆర్‌బికెలలో మౌలిక వసతులు కల్పించగా, మూట ముల్లె సర్దుకొని ఉన్నపళంగా ఖాళీ చేయాల్సి రావడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో అద్దెకు భవనాలు దొరక్క గ్రామ సచివాలయాల్లో ఒక మూలన కాలం వెళ్లదీస్తున్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ గ్రామంలో ఒకే చోట అందుబాటులో తెచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం 2020 మే 30న రాష్ట్ర వ్యాప్తంగా 10,778 ఆర్‌బికెలను ప్రారంభించింది. వాటిలో దాదాపు 60 శాతం ప్రైవేటు బిల్డింగ్‌ల్లో నడిపిస్తున్నారు. మిగతా వాటిని అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేశారు. దశలవారీగా శాశ్వత భవనాలను నిర్మిస్తామన్నారు. అందుకోసం ఉపాధి హామీ నిధులను మళ్లించారు. ఒక్కో ఆర్‌బికె నిర్మాణానికయ్యే వ్యయంలో 90 శాతం ఉపాధి నిధులు కాగా తతిమ్మా 10 శాతాన్నీ ఎపి సర్కారు మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇస్తానంది. ఇప్పటి వరకు రెండు వేల బిల్డింగ్‌లు కూడా పూర్తి కాలేదు. వాటిలో కూడా చాలా బిల్డింగ్‌లకు ఎపి సర్కారు ఇస్తామన్న 10 శాతం నిధులూ ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు బిల్డింగ్‌లను వ్యవసాయశాఖకు స్వాధీనం చేయలేదు.

మల్టీపర్పస్ ఎక్కడ!

కరోనా సమయంలో కేంద్రం ప్రకటించిన ఆత్మనిర్భర్ పథకం కింద వివిధ రూపాల్లో అందే రుణాలను, గ్రాంట్లను ఆర్‌బికెల పటిష్టానికి ఖర్చు చేసేందుకు పెద్ద ప్రాజెక్టునే తయారు చేశారు. సహకార సొసైటీలనూ అనుసంధానం చేశారు. పంటల నిల్వకు గోదాములు, కోల్డ్ స్టోరేజీలు, అమూల్ పాల సేకరణకు బల్క్ కూలింగ్ కేంద్రాలు, రైతు శిక్షణా కేంద్రాలు, సహా ఆర్‌బికెలను మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు (ఎంపిఎఫ్‌సి)గా మారుస్తామన్నారు. కాగా ప్రస్తుతం ప్రైవేటు బిల్డింగ్‌ల్లో నడుస్తున్న వేలాది ఆర్‌బికెలను అద్దె చెల్లించని కారణంగా యజమానులు ఖాళీ చేయిస్తున్నారు.

ఆరు వేలకుపైనే..

రెండున్నరేళ్ల నుంచి అద్దె భవనాల్లో నడుస్తున్న ఆరు వేల పైచిలుకు ఆర్‌బికెలకు నెలల పర్యంతం సర్కారు అద్దె బకాయి పెడుతోంది. చదరపు అడుగుకు రూ.5 వంతున గ్రామాన్నిబట్టి 600-1,000 చదరపు అడుగుల బిల్డింగ్‌లను లీజుకు తీసుకున్నారు. నెలకు రూ.3 వేల నుంచి 5 వేల వరకు బిల్డింగ్ యజమానులకు అద్దె చెల్లించాలి. ఏడాదిగా ప్రభుత్వం అద్దె చెల్లింపులకు నిధులివ్వట్లేదు. కింది నుంచి వస్తున్న ఒత్తిళ్లతో మొన్న డిసెంబర్‌లో ఎట్టకేలకు మూడు నెలల అద్దె విడుదలైందని చెబుతున్నారు. ఇంకా 9 మాసాల అద్దె బకాయి ఉంది. బిల్డింగ్‌లను అద్దెకిచ్చిన యజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. చేసేదిలేక గ్రామ సచివాలయాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సర్దుకుంటున్నారు. ఆర్‌బికెలలో డిజిటల్ టివి, కియోస్క్, కంప్యూటర్లు, టేబుల్స్, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ కోసం దాదాపు రూ.3 లక్షల వరకు ఖర్చు చేశారు. బిల్డింగ్‌ను జియోట్యాగింగ్ చేశారు. అక్కడక్కడ బ్యాంకులు ఎటిఎంలను, బిజినెస్ కరెస్పాండెంట్లను ఏర్పాటు చేశాయి. వీటన్నింటినీ వేరే ప్రదేశానికి తరలించాల్సి రావడంతో సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఆర్‌బికెల ప్రారంభ సమయంలో బిల్డింగ్‌లకు రంగులు వేయించిన బిల్లులు ఇంకా రాలేదని మొత్తుకుంటున్నారు.

జిఓ 1పై విచారణకు నేడు జాబితా!

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1పై దాఖలైన పిటిషన్ విచారణకు నేడు జాబితా చేసే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ పిటిషన్‌ను విచారణ కోసం గురువారం జాబితా చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ రిజిస్ట్రీని ఆదేశించారు. కానీ, గురువారం జాబితా కాలేదు. అందువల్ల నేడు విచారణకు జాబితా అయ్యే అవకాశం ఉంది.

మార్చి 15 వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ధాన్యం పండించిన రైతులకు సమస్య లేకుండా మార్చి 15 వరకు కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని సివిల్ సప్లయ్స్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌తో కలిసి ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఎపి వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, మాజీ మంత్రి పేర్నినాని, సివిల్ సప్లయ్ కమిషనర్ అరుణ్‌కుమార్, ఎండి వీరపాండ్యన్, కృష్ణా జిల్లాకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో మిల్లర్లు, మధ్య దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల నుండి చేస్తున్న దాన్యం కొనుగోలుకు రైతులనుండి మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఇపుడు పొలాల్లో పంటలు వున్నందున మార్చి 15వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను కొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.



టిడిపి ప్రభుత్వ హాయంలో కంటే ఎక్కువే కొంటున్నాం..

రైతుభరోసా కేంద్రాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలును రైతులంతా స్వాగతిస్తుంటే ప్రతిపక్షపార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. గురువారం విజయవాడలోని సివిల్ సప్లయ్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్లకాలంలో 2.25 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే తమ ప్రభుత్వం మూడున్నరేళ్లలోనే 2.88 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించిందన్నారు. మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ ఎమ్‌డి వీరపాండ్యన్, కమిషనర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ హైకోర్టు జడ్జిగా సౌరభ్ కిర్పాల్‌ను నియమించాల్సిందే

- సుప్రీంకోర్టు కొలీజియం

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు జడ్జిగా న్యాయవాది సౌరభ్ కిర్పాల్‌ను నియమించాలనే సిఫార్సు ను సుప్రీంకోర్టు కొలీజియం మరోసారి గట్టిగా సమర్థించుకుంది. ప్రతి వ్యక్తికి తమ స్వీయ హుందాతనాన్ని, వ్యక్తిత్వాన్ని, లింగ ఔన్నత్యాన్ని కాపాడుకునే హక్కు ఉందని కొలిజియం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అధ్యక్షతన ముగ్గురు సభ్యుల కొలిజియం గురువారం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా న్యాయవాది సౌరభ్ కిర్పాల్‌ను నియమించడానికి ప్రభుత్వం చెబుతున్న అభ్యంతరాల్ని కొలిజియం తప్పుపట్టింది. సౌరభ్ కిర్పాల్ స్వలింగ సంపర్కుడని, కిర్పాల్ భాగస్వామి విదేశీయుడని, ఎల్‌జిబిటిక్యూ హక్కులు కోసం కిర్పాల్ పోరాటం చేస్తున్నాడని కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దేశంలో స్వలింగ సంపర్కం నేరం కాదని, దేశంలో ఉన్నత పదవుల్లో ఉన్న అనేక మంది విదేశీ భాగస్వాముల్ని కలిగి ఉన్నారని కొలిజియం తెలిపింది. కిర్పాల్ నియామకంతో ఢిల్లీ హైకోర్టు ధర్మాసనానికి విలువ పెరుగుతుందని, వైవిధ్యాన్ని అందిస్తుందని కొలిజియం పేర్కొంది.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola — Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: నం.2, డేర్ హౌస్, 1వ అంతస్తు, ఎన్ ఎస్ సీ బోస్ రోడ్, చెన్నై-600001.
శాఖా కార్యాలయం చిరునామా: డో.నం. 59-14-2ఎ, 4వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, బెంజి సర్కిల్ వద్ద, విజయవాడ-520010.
సంప్రదించాల్సిన నెం. అంచల సురేష్ 9848525928

స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడింది,చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది.తాకట్టు ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము https://bankauctions.in/ వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

క్ర.సం.	ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీత, తాకట్టు పెట్టిన వారి పేర్లు	యు/ఎస్ 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేదీ	స్థిరాస్తి యొక్క వివరణ	రిజర్వు ధర / బయానా డిపాజిట్ మొత్తం / బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం (రూ.లలో)	ఇ-వేలం తేదీ & సమయం / ఇఎమ్‌డి జమ చేయుటకు చివరి తేదీ / తనిఖీ తేదీ
1	లోన్ ఎకౌంట్ నం.: X0HEVIJ00000685280 :- 1) గొల్లనపల్లి ఫణి సాయి, డో.నం.31-18-2, విజయకృష్ణ సూపర్ బజార్ వద్ద మాచవరల్ మాచవరం, విజయవాడ-520005. 2). గొల్లనపల్లి సుందరి, డో.నం.31-18-2, విజయకృష్ణ సూపర్ బజార్ వద్ద మాచవరల్ మాచవరం, విజయవాడ-520005. 3) గొల్లనపల్లి వంశీకృష్ణ, డో.నం.31-18-2, విజయకృష్ణ సూపర్ బజార్ వద్ద మాచవరల్ మాచవరం, విజయవాడ-520005.	08.06.2021 మరియు రూ. 65,51,763.82/- 05.06.2021 నాటికి	కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ డిఓ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మాచవరం, నార్ల వారి వీధి వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ 415 చ.గజాలు. సైట్‌తో పాటు రెండు భవనములు బేరింగ్ డో.నం.31-18-2 మరియు 31-18-2/1 మూల్యాంకనం నం.2469, 24639 ఎ/2, కొత్త మూల్యాంకనం నం.20091, 20091-ఎ హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: గోపు శేషావతారం యొక్క మిగిలిన ఆస్తి, పడమర: కె.రామారావుకు విక్రయించిన ఆస్తి, ఉత్తరం: ఎన్. బ్రంహాజీరావుకు విక్రయించిన ఆస్తి. (భౌతిక స్వాధీనత)	Rs.4,21,00,000/- Rs.42,10,000/- Rs.1,00,000/-	24-02-2023 ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) / 23-02-2023 (సా.5.30గం.ల వరకు) / 16-02-2023 మరియు 17-02-2023 (ఉ.10.00గం.ల నుండి మ. 1.00గం.ల వరకు)

1.ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction-notices. వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు శ్రీ. మహమ్మద్ రహీస్-81240 00030, శ్రీ. 4 క్లోజర్.; శ్రీ. యు. సుబ్బారావు, ఫోన్ నెం. 8142000061, ఇ మెయిల్ subbarao@bankauctions.in, ఇ మెయిల్: bharathi@bankauctions.in
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction-notices.ని దయచేసి సందర్శించండి.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా
తేదీ: 20.01.2023, ప్రదేశం: గుంటూరు.
సం /- అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola — Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: నం.2, దారె హౌస్, 1వ అంతస్తు, ఎన్ఎస్‌సి బోస్ రోడ్, చెన్నై-600001.
బ్రాంచి ఆఫీసు: డోర్ నం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008.
బ్రాంచి ఆఫీసు: ఇంటి నం.6-9-23, వార్డు-3, 9వ లేన్, 2వ అంతస్తు, అరుండల్‌పేట్, గుంటూరు-522002.
సంప్రదించాల్సిన నం.9848 525 928 - సురేష్ అంచల.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారులకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, వాటిని **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత **లాంఛనప్రాయ స్వాధీనంచేసుకోబడినది.** వాటిని ఇ-వేలం ద్వారా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడుతుంది.
ఇందుమూలంగా యావద్మందికి తెలియజజేయబడుచున్నది ఏమనగా, వెబ్‌సైట్ https://bankauctions.in ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుటకు ముందుకు సాగబడుతుంది.

క్ర.సం.	ఖాతా నం. & రుణగ్రహీత, / సహ-రుణగ్రహీత, తాకట్టుదారుల పేరు	యు/ఎస్ సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ & మొత్తాలు	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల మొత్తాలు
1	లోన్ ఎకౌంట్ నం. X0HEGUN00002182357 1. అబ్దుల్ రహమాన్ షేక్, డోర్ నం.65-3-135, 1వ అంతస్తు, 3వ లైన్, ఆనందపేట, గుంటూరు-522001. 2. షేక్ జరీనా, డోర్ నం.65-3-135, 1వ అంతస్తు, 3వ లైన్, ఆనందపేట, గుంటూరు-522001. 3. లిమ్రా టీ స్నాక్స్& ఫాస్ట్-ఫుడ్ సెంటర్, డోర్ నం.5-37-164/బి, 4/13, బ్రాడిపేట్ మెయిన్ రోడ్, గుంటూరు-522002. 4. షేక్ సైదా, డోర్ నం.65-3-135, 3వ లైన్, ఆనందపేట, గుంటూరు-522001. 5. షేక్ హఫీజా, డోర్ నం.65-3-135, 3వ లైన్, ఆనందపేట, గుంటూరు-522001.	08.06.2021, 08.06.2021 నాటికి రూ.32,24,124.45 పైసలు	గుంటూరు జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, తుల్లూరు సబ్-డిస్ట్రిక్ట్, తుల్లూరు మండలం, తుల్లూరు గ్రామ పంచాయత్ ఏరియా, తుల్లూరు గ్రామం, డోర్ నం.152, విస్తీర్ణం ఎక.0.05సెంట్లు లేదా 242చ.గ.లు లేదా 202.33చ.మీ.ల ఇంటి సైటు మరియు ఆర్‌సిసి ఇంటి ప్లింత్ ఏరియా 680చ.అ.లు మరియు టిన్ రూఫ్డ్ ఇంటి ప్లింత్ ఏరియా 400చ.అ.లు, డోర్ నం.8-117. **సరిహద్దులు: ఉత్తరం:** గంగారపు శేషయ్య ఆస్తి 72.0అ.లు, **దక్షిణం:** షేక్ పెద్ద వలిసాహెబ్ ఆస్తి 72.6అ.లు, **తూర్పు:** పంచాయత్ బజార్ 31.2అ.లు, **పడమర:** షేక్ హిమామ్ సాహెబ్ ఆస్తి 29.7అ.లు. పై ఈ సరిహద్దుల్లో 202.33చ.మీ.లకుగాను 242చ.గ.లు విస్తీర్ణం గల ఇంటి సైటు మరియు ఆర్‌సిసి రూఫ్ ఇంటి ప్లింత్ ఏరియా 680చ.అ.లు మరియు రూఫ్ ఇంటి ప్లింత్ ఏరియా 400చ.అ.లు, డోర్ నం.8-117 మాత్రమే. (ఎస్.ఆర్.ఒ. తుల్లూరు యొక్క డాక్యుమెంట్ నం.19/2017 మరియు ఎస్.ఆర్.ఒ. తాడికొండ యొక్క డాక్యుమెంట్ నం.806/1973కు వరుసగా ఈ ఆస్తి)	Rs.39,00,000/- Rs.3,90,000/- Rs.50,000/-

ఇ-వేలం తేది & సమయం: 24.02.2023, ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 1.00గం.లు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో),
ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేదీ: 23.02.2023 (సా॥ 5.30గం.ల వరకు), ఆస్తిని పరిశీలించు తేదీ: 09.02.2023 మరియు 10.02.2023 (ఉ॥ 10.00గం. నుండి మ॥ 1:00గం.లు వరకు)

1. ఆసక్తిగల పార్టీలు/బిడ్డరుదారులును వెబ్‌సైట్ https://bankauctions.in/ &https://www.cholamandalam.com/auction-notices.ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: **శ్రీ మహ్మద్ రహీస్-8124000030, ఎంఎస్ 4 క్లోజర్; శ్రీ యు. సుబ్బారావు, ఫోన్ నం.8142000061,** ఇమెయిల్:subbarao@bankauctions.in, ఇమెయిల్:bharathi@bankauctions.in
2. నియమాలు& నిబంధనల పై తదుపరి వివరాల కొరకు, ఇ-వేలంలో పాల్గొనుట కొరకు దయచేసి దర్శించండి:https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction-notices.
సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద ఇది 30 రోజుల అమ్మకపు ప్రకటన కూడా.
తేదీ: 20.01.2023,
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సంపాదకీయం

'అసర్' హెచ్చరిక

కరోనా మహమ్మారి పర్యవసానంగా పిల్లల అభ్యసనా సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమైందని యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు (అసర్ నివేదిక) నిర్ధారించింది. ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ 2018 తరువాత 2022లో మూడు నుండి పదహారేళ్ల మధ్య వయసున్న బాల బాలికలను దేశవ్యాప్తంగా శాంపిల్ సర్వే నిర్వహించి ఆ నివేదికను బుధవారంనాడు వెల్లడించింది. దేశమంతటా 616 జిల్లాల్లోని 19 వేల గ్రామాల్లో ఏడు లక్షలమంది బాల బాలికల సమాచారాన్ని సేకరించి విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్‌లో 390 గ్రామాల్లో 7760 కుటుంబాలకు చెందిన 12950 మందిని సర్వే చేశారు. పాఠశాల విద్యలో కీలకమైన తెలుగు (మాతృభాష), ఇంగ్లీషు, లెక్కలు ఈ మూడింటిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇంత భారీ శాంపిల్‌తో చేపట్టే ప్రథమ్ సర్వే, దాని ప్రాతిపదికగా వెల్లడించిన నివేదిక ఎంతో ప్రామాణికమైనవి. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడడంవల్ల అభ్యసనంలో గతంలో సాధించిన మెరుగుదల కూడా దెబ్బతిన్నట్టు నివేదిక పేర్కొంది. బాల బాలికల అభ్యసనా సామర్థ్యం చదవడంలోనూ, లెక్కలు (కూడిక, తీసివేత, గుణించడం, భాగించడం)లోనూ 2012 స్థాయికి దిగజారింది. కచ్చితంగా ఒక దశాబ్ద కాలంపాటు వెనక్కు పోయామంటే కరోనా మహమ్మారి దెబ్బ తీవ్రత ఎంతలా ఉందో విశదమవుతోంది. ట్యూషన్లకు వెళ్లే విద్యార్థుల శాతం ఈ కాలంలో 26.4 శాతం నుండి 30.5 శాతానికి పెరిగింది. అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లల్లో ఇది ఒకేమాదిరిగా ఉందంటే పిల్లలు బడిలో నేర్చుకున్నది చాలడంలేదన్న భావన తల్లిదండ్రుల్లో పెరిగిందన్నమాట. ఏమాత్రం స్తోమతున్నా ట్యూషన్లకు పంపుతున్నారు. అయితే ఆరు నుండి పధ్నాలుగేళ్ల మధ్య వయసున్న పిల్లలు పాఠశాలలో నమోదు శాతం 2018లో 97.2 నుండి 2022 నాటికి 98.4 శాతానికి పెరగడం ఊరట కలిగించే విషయం. అలాగే గడచిన నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం 65.6 నుండి 72.9కి పెరగడం మంచిదే! అయితే, ఆర్థిక భారం భరించలేక తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్ల నుండి ప్రభుత్వ పాఠశాలలకు మార్చామని కొందరు తల్లిదండ్రులు తెలిపారు. ఈ కాలంలో విద్యార్థుల హాజరు శాతం మార్పు లేకపోయినా ఉపాధ్యాయుల హాజరు 85.4 శాతం నుండి 87.1 శాతానికి పెరగడం గమనార్హం.

మానవాభివృద్ధి సూచికల్లో ముందున్న కేరళ రాష్ట్రం అసర్ నివేదికలోనూ అనేక విషయాల్లో మెరుగైన స్థానంలో ఉంది. దేశమంతటా 60 మందికన్నా తక్కువ మంది విద్యార్థులుండే పాఠశాలల సంఖ్య పెరుగుతూ వస్తుంటే కేరళలో అది తగ్గుతోంది. దేశానికి అభివృద్ధి నమూనాగా ఊదరగొట్టిన గుజరాత్, విద్యారంగంలో మత విద్వేషాలను పెంచుతున్న కర్ణాటక పరిస్థితి అధ్వానంగా ఉంది. దేశమంతటా తాగు నీటి వసతి గల పాఠశాలల శాతం ఈ నాలుగేళ్లలో 58.1 శాతం నుండి 65.6 శాతానికి పెరగ్గా గుజరాత్‌లో 88 నుండి 71.8కి, కర్ణాటకలో 76.8 నుండి 67.8 కి దిగజారడడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే కొంత ఖేదం ఇంకొంత మోదం అన్నట్టుంది. నాడు-నేడు వంటి పథకంవల్ల పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు మెరుగుపడ్డాయి. అయితే, వాటి వినియోగం విషయంలో కొన్ని లోపాలున్నాయి. అమ్మ ఒడి పథకంతో పిల్లల నమోదు శాతం పెరగడంతోపాటు హాజరు శాతంలోనూ మార్పొంది. అయితే, అభ్యసన సామర్థ్యంలో అంత పెంపుదల లేదు. దేశవ్యాప్తంగా తగ్గినట్టే ఇక్కడా తగ్గుదలే నమోదయింది. ఇంగ్లీషు మీడియం గురించి ప్రభుత్వం గొప్పగా చెబుతున్నా ఆచరణలో అంతగా లేదు. మూడు అక్షరాలున్న బస్, ఫ్యాన్ లాంటి పదాలను మూడో తరగతి విద్యార్థుల్లో 24.3 శాతం మంది చదవలేని పరిస్థితి నెలకొంది. ఒకటో తరగతి వాచకంలో ఉన్న తెలుగు వాక్యాన్ని ఐదో తరగతి విద్యార్థుల్లో 28 శాతం మంది చదవలేకపోవడం పరిస్థితికి దర్పణం పడుతోంది. 'దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందన్న' కొఠారీ కమిషన్ వ్యాఖ్య అక్షర సత్యం. పాలకులు, విధాన రూపకర్తలూ ఈ విషయాన్ని సదా గుర్తుంచుకోవాలి. అసర్ నివేదికను హెచ్చరికగా పరిగణించి వివిధ స్థాయిల్లోని లోటుపాట్లను అధిగమించడానికి కృషి చేయాలి.

మహనీయుల మాట

తన ఉనికికే ప్రమాదం వస్తోందని తెలుసుకున్న పాలక వర్గం... తన అధికారాలను అంటిపెట్టుకోవడానికి మతాన్ని పావుగా ఉపయోగించుకుంటుంది.

- ఆగస్టు బెబెల్,
జర్మన్ సోషలిస్ట్ రాజకీయవేత్త, రచయిత, వక్త.

కామెంట్

న్యాయ వ్యవస్థపై దాడి

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

న్యాయమూర్తులను నియమించేందుకు ప్రభుత్వానికి హక్కు వుందంటూ దాని గురించి చెబుతున్న రాజ్యాంగ స్ఫూర్తిని నొక్కి వక్కాణిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్... ఈ విషయంలో కేంద్ర మంత్రికి సహాయ, సహకారాలను అందించారు. ఇటీవల, కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు నిర్దేశించిన రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రశ్నించే స్థాయికి ఉప రాష్ట్రపతి వెళ్ళారు. పార్లమెంట్ అత్యున్నతమైనదని ప్రకటించారు. పార్లమెంట్‌కు అనుగుణంగా ఎలా కావాలంటే అలా రాజ్యాంగాన్ని సవరించుకోవచ్చని కూడా సూచించారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా న్యాయ వ్యవస్థ సర్వస్వతంత్రంగా మనజాలదంటూ, రాజ్యాంగ పదవిని అధిష్టించిన ధన్‌కర్, మెజారిటీవాద ప్రభుత్వ నిరంకుశ ధోరణిని, ఉద్దేశ్యాన్ని స్పష్టంగా వెల్లడించారు.

కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మరోసారి వార్తల్లో నిలిచారు. న్యాయమూర్తుల నియామకానికై సుప్రీం కోర్టు, హైకోర్టు కొలీజియంలకు సిఫార్సులు చేయడానికి కొత్తగా 'పరిశోధనా, అంచనా కమిటీ'ని ఏర్పాటు చేయాలని సూచిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్‌కు లేఖ రాశారు. ఈ కమిటీలో ప్రభుత్వ ప్రతినిధి వుండాలని ప్రతిపాదించారు.

దీంతో, న్యాయమూర్తుల నియామకంలో ప్రభుత్వ పాత్రను నొక్కిచెప్పడానికి, 1993లో సెకండ్ జడ్జిస్ కేసు ద్వారా నిర్ధారించబడిన న్యాయపరమైన ప్రాధాన్యతను రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వ ప్రణాళికలో ఇది మరొక ముందడుగు అనే సంకేతాలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఎలాంటి పరిశోధనా, అంచనా కమిటీలు లేవు. కొలీజియం వ్యవస్థ ద్వారా పేర్లను ఎంపిక చేసే క్రమమే కొనసాగుతోంది.

2015లో జాతీయ జ్యుడీషియల్ నియామకాల కమిషన్ చట్టాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసిన తర్వాత, ఈ తీర్పును పక్కన పెట్టడానికి మోడీ ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తోంది. కోర్టు పరిశీలనకు నిలబడగల నియామక క్రమాన్ని రూపొందించేందుకు సరైన చట్టాన్ని ఆమోదించడమే సుప్రీం కోర్టు తీర్పును అధిగమించగల ఏకైక రాజ్యాంగపరమైన మార్గంగా వుంది. ఇప్పటివరకు, ప్రభుత్వం అలా చేయలేదు. దానికి బదులుగా, వంచన మార్గాల ద్వారా న్యాయవ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణగదొక్కడానికి అదేపనిగా ప్రయత్నం జరుగుతోంది.

గత కొద్ది మాసాలుగా, న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థను విమర్శిస్తూ, ఇది రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా వుందంటూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి వరుసగా ప్రకటనలు గుప్పిస్తున్నారు. న్యాయమూర్తులను నియమించేందుకు ప్రభుత్వానికి హక్కు వుందంటూ దాని గురించి చెబుతున్న రాజ్యాంగ స్ఫూర్తిని నొక్కి వక్కాణిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్... ఈ విషయంలో కేంద్ర మంత్రికి సహాయ, సహకారాలను అందించారు. ఇటీవల, కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు నిర్దేశించిన రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రశ్నించే స్థాయికి ఉప రాష్ట్రపతి వెళ్ళారు. పార్లమెంట్ అత్యున్నతమైనదని ప్రకటించారు. పార్లమెంట్‌కు అనుగుణంగా ఎలా కావాలంటే అలా రాజ్యాంగాన్ని సవరించుకోవచ్చని కూడా సూచించారు.

ప్రభుత్వంతో సంబంధం లేకుండా న్యాయవ్యవస్థ సర్వస్వతంత్రంగా మనజాలదంటూ, రాజ్యాంగ పదవిని అధిష్టించిన ధన్‌కర్, మెజారిటీవాద ప్రభుత్వ నిరంకుశ ధోరణిని, ఉద్దేశ్యాన్ని స్పష్టంగా వెల్లడించారు.

భారత ప్రధాన న్యాయమూర్తి రూపొందించి, పర్యవేక్షించే సంయుక్త పరిశోధనా కమిటీలో ప్రభుత్వ ప్రతినిధి వుండాలని కోరుతూ గతంలోనూ ప్రభుత్వం ఇదే రీతిలో లేఖలు రాసిందని తెలుస్తోంది. అయితే తాజాగా కేంద్ర మంత్రి రిజిజు రాసిన లేఖలో వున్న తేడా ఏమిటంటే...హైకోర్టులకు కూడా ఇటువంటి కమిటీలు వుండాలని కోరడం. హైకోర్టు స్థాయిలో కూడా కొలీజియంలకు మార్గదర్శకం చేయాలని కోరడమే. 2015లో ఎన్‌జెఎసి కేసులో సుప్రీం కోర్టు నిర్ణయానికి అనుగుణంగానే కొత్త 'మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్' ఖరారవ్వాల్సి వుందనే సాకుతో ఇదంతా జరుగుతోంది.

హైకోర్టుల న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి వచ్చిన సిఫార్సులకు ఆమోద ముద్ర తెలియచేయకపోవడం ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న ఎత్తుగడల్లో ఒకటిగా వుంది. ఏడాది మొదట్లో, హైకోర్టుల కొలీజియం చేసిన సిఫార్సులు 104 వున్నాయి. న్యాయమూర్తుల నియామకంలో సమర్థనీయం కానటువంటి ఈ జాప్యానికి జనవరి 6వ తేదీన సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. మరో మూడు రోజుల్లో, నియామకం కోసం 44 మంది న్యాయమూర్తుల పేర్లకు ఆమోదం తెలియచేస్తామని అటార్నీ జనర్ కోర్టుకు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు కేవలం 9 పేర్లను మాత్రమే ఆమోదించారు. కాగా, కొలీజియం వ్యవస్థ అనేది ఈ దేశ చట్టమని, దీన్ని తప్పనిసరిగా అనుసరించాలని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు బెంచ్ పేర్కొంది.

ప్రభుత్వ ఆటంకవాద ఎత్తుగడలకు సుప్రీం కోర్టు ఇప్పటివరకు ఎలాంటి మొగ్గు చూపలేదు. పైగా, అన్ని చర్యలను తిప్పి కొట్టింది. కిరణ్ రిజిజు రాసిన తాజా లేఖకు కూడా అటువంటి గతే పట్టాలని కోరుకుందాం.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

నేపాల్ కొండల్లో .. విమాన ప్రమాదాలు...

సమస్య

ఎత్తైన ఎవరెస్టు హిమగిరి శ్రేణులు, భయానక లోయలు, ప్రకృతి అందాల విందులు, పర్వతారోహకుల సాహస గుంపులు, పర్యాటకుల సందడుల నడుమ నిత్యం నేపాల్ విమానాశ్రయాలు నిండుకుండలను తలపిస్తుంటాయి. గత ఆదివారం రోజున 72 మంది ప్రయాణీకులతో దిగడానికి సిద్ధంగా ఉన్న నేపాలీ 'యతి ఎయిర్ లైన్స్' విమానం కొండ ప్రాంతంలో కూలడం, మంటలు చెలరేగడంతో 70 ప్రాణాలు క్షణాల్లో గాల్లో కలవడం అత్యంత విచారకరం. పర్యాటకమే జీవనాధారమైన హిమపర్వత నేపాల్ దేశంలో ఇలాంటి విమాన ప్రమాదాలు గతంలో కూడా జరిగిన చరిత్ర ఉంది. రాజధాని ఖాట్మండ్ నుంచి పర్యాటక ప్రదేశమైన 'పోఖార అంతర్జాతీయ విమానాశ్రయాని'కి బయలుదేరిన విమానం మరో ఐదు నిమిషాల్లో ల్యాండ్ అవుతుందనగా క్షణాల్లో అగ్గిరవ్వల నడుమ బొగ్గుగా మారడం దు:ఖదాయకం.

ప్రపంచవ్యాప్త ప్రమాదాలు

గత మూడు దశాబ్దాల్లో 52 నేపాలీ విమానాలు కుప్పకూలడం, అందులో 720 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిపోయింది. 1990-2023 మధ్య కాలంలో విమాన ప్రమాదాలు జరిగిన 207 దేశాల జాబితాలో నేపాల్ 33వ స్థానంలో నిలిచింది. అత్యధికంగా అమెరికాలో 1,578 విమాన ప్రమాదాలు, రష్యాలో 464 ప్రమాదాలు, కెనడాలో 369 ప్రమాదాలు నమోదై మొదటి మూడు స్థానాలలో నిలిచాయి. ఇండియా 99 విమాన ప్రమాదాలతో 13వ స్థానంలో వుంది. 207 దేశాల ప్రమాద మరణాల జాబితాలో అమెరికాలో జరిగిన ప్రమాదాల్లో 5,445 మంది, రష్యాలో 2,730 మంది, ఇండోనేషియాలో 2,171 మంది, ఇండియాలో 1,020 మంది (7వ స్థానం) మరణించారు. విమాన ప్రమాదాల్లో మరణించిన ప్రయాణీకుల సంఖ్యకు సంబంధించిన సూచీలో నేపాల్ 12వ స్థానంలో ఉంది. అమెరికాలో విమాన ప్రయాణీకుల రద్దీ, విమానాల సంఖ్య అత్యధికంగా ఉండడంతో ప్రమాదాల సంఖ్య అధికంగా కనిపిస్తున్నది. అమెరికాలో 1990-2023 మధ్య 324 మిలియన్ల విమానయానాలు, చైనాలో 57 మిలియన్ల విమానయానాలు జరిగాయి.

నేపాల్‌లో విమానాల సంఖ్యతో (0.9 మిలియన్లు) పాటు ప్రయాణీకుల సంఖ్య కూడా స్వల్పంగా ఉన్నప్పటికీ ప్రమాదాలు, మరణాల రేటు (720 మరణాలు) అధికంగా నమోదు కావడం విచారకరం. నేపాల్‌తో పాటు నైజీరియా, పాకిస్థాన్, అంగోలా, శ్రీలంక దేశాల్లో కూడా ప్రమాదాలు, మరణాల రేటు అధికంగా ఉంది. గత మూడు దశాబ్దాల్లో నేపాల్‌కు చెందిన 'యతి ఎయిర్ లైన్స్'కు చెందిన ఆరు ప్రమాదాల్లో 99 మంది మరణించగా, 'తారా ఎయిర్ లైన్స్'కు చెందిన ఆరు ప్రమాదాల్లో 67 మంది, 'అగ్ని ఎయిర్ లైన్స్'కు చెందిన రెండు విమాన ప్రమాదాల్లో 29 మంది, 'నెకాన్ ఎయిర్ లైన్స్'కు చెందిన మూడు ప్రమాదాల్లో 20 మంది ప్రయాణీకులు, 'సీతా ఎయిర్ లైన్స్'కు చెందిన రెండు ప్రమాదాల్లో 19 మంది, 'ఎవరెస్ట్ ఎయిర్ లైన్స్'కు చెందిన ఒక ప్రమాదంలో 19 మంది, 'బుద్ధ ఎయిర్ లైన్స్'కు చెందిన ఒక ప్రమాదంలో 19 మంది, 'స్కైలైన్ ఎయిర్ లైన్స్'కు చెందిన రెండు ప్రమాదాల్లో 14 మంది ప్రయాణీకులు మరణించారు.

నేపాల్ విమాన ప్రమాదాలు - కారణాలు

1952-2022 వరకు నేపాల్‌లో జరిగిన విమాన ప్రమాదాలు పర్వత శ్రేణుల్లో దట్టమైన మబ్బుల కారణంగా కుప్పకూలడం గమనించారు. ప్రస్తుత విమాన ప్రమాదం ఇరుకైన కొండల మధ్య జరగడం, తక్కువ రన్ వే కలిగిన ఎయిర్ పోర్టులతో విమాన లాండింగ్ పైలెట్లకు సవాళ్ళుగా నిలవడంతో ప్రమాదాలు నిత్యకృత్యం అవుతున్నాయి. పర్వత ప్రాంత నేపాల్‌లో విదేశీ పర్యాటకులు, పర్వతారోహకుల రద్దీ అధికంగా ఉంటుంది. ఎత్తైన కొండలు, ఇరుకైన కొండ మలుపుల మార్గాలు, సంక్లిష్ట రన్‌వేలు, పైలెట్ల అధిక పని ఒత్తిడి, నిర్వహణ లోపాలు, శిక్షణ కొరవడిన విమానయాన సిబ్బంది, ప్రమాణాలను గాలికి వదిలేయడం లాంటి పలు కారణాలు ప్రమాదాలకు ఆజ్యం పోస్తున్నాయి.

హిమాలయ దేశంలో జరిగిన ప్రస్తుత విమాన ప్రమాదంలో ఐదుగురు భారతీయులు కూడా ఉన్నారు. వరుస ప్రమాదాలతో అపకీర్తి పాలవుతున్న నేపాల్ ప్రభుత్వం తక్షణమే విమానయాన సురక్ష చర్యలను చేపట్టాలి. ప్రమాదాల నివారణకు శ్రద్ధ వహించాలి. నవ్వుతూ, కేరింతలు కొడుతూ ల్యాండింగ్‌కు సిద్ధంగా ఉన్న ప్రయాణికులు క్షణాల్లో అగ్నికి ఆహుతి కావడం మనసులను మెలిపెడుతోంది. వరుస విమాన ప్రమాదాలకు నేపాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. బ్లాక్‌బాక్స్ విశ్లేషణల పేరుతో కాలయాపన చేయవద్దు. దర్యాప్తు సంఘాల నివేదికలు బుట్టదాఖలా చేయరాదు. వాతావరణ వైవిధ్యమని, భౌగోళిక ప్రాంతమని సాకులు చెప్పకుండా ఈ ప్రమాద పరిమాణాన్ని గుర్తించి నేపాల్ తగు చర్యలు చేపట్టాలి. తమ దేశ విమాన ప్రయాణాలకు భద్రత గొడుగును పట్టి పర్యాటకుల ప్రాణాలకు రక్షణ కల్పించి పర్యాటక పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి.

- డా॥ బుర్ర మధుసూదన్‌రెడ్డి
సెల్: 9949700037

జనవాక్యం

ఆర్థిక అంతరాలు... ప్రగతికి నిరోధకాలు...

తాజాగా విడుదలైన ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ నివేదిక లెక్కలు భారత్‌లో పెరుగుతున్న ఆర్థిక అసమానతల్ని పట్టి చూపిస్తున్నాయి. ఆ నివేదిక ప్రకారం ఒక్క శాతం సంపన్నుల చేతిలో నలభై శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉండగా, ఏభై శాతం ప్రజలు 3 శాతం సంపదతో సరిపెట్టుకుంటున్నారు. కరోనా సంక్షోభ సమయంలో బిలియనీర్ల ఆదాయం 121 శాతం పెరగగా, అధిక జనాభా ఆదాయంలో 13 శాతం వృద్ధి మాత్రమే కనబడింది. పేదరికంలోకి కొత్తగా కోట్లాదిమంది జారిపోయారు. సంపన్నులకు ఇచ్చే పన్ను రాయితీ వల్ల లక్షల కోట్లు రావాల్సిన ఆదాయాన్ని భారత్ వదులుకుంది. అదే సమయంలో జీఎస్టీ పన్ను ద్వారా వచ్చిన ఆదాయంలో 66 శాతం అధిక జనాభా జేబుల్లోంచి వచ్చింది. సంపన్నుల వాటా అందులో కేవలం 3 శాతం. ఎన్ని రకాలుగా కూడికలు, తీసివేతలు చేసి ఏరకంగా తేల్చి చెప్పినా వాటి సందేశం ఒకటే. ఆర్థిక అంతరాలు పెరుగుతూ వస్తున్నాయి తప్ప తరగడం లేదు. ప్రభుత్వ విధానాలు అందుకు సహకరిస్తున్నాయి తప్ప దిద్దుబాటు దిశగా లేవు. పన్ను రాయితీలు సంపన్నులకు, అదనపు వడ్డింపులు సామాన్యులకు తరహా విధానం వల్ల సమాజంలో పేదరికం పెరుగుతోంది. పోనీ ఆక్స్‌ఫామ్ లెక్కలు పాక్షిక సత్యమే అనుకుందాం. అలా అని ఏ అధికారిక గణాంకాలు తీసుకున్నా ఆర్థిక సమానత్వం వైపు అడుగులేస్తున్నట్లు కనబడడం లేదు.

ఆహార భద్రత, పౌష్టికాహార లభ్యత, నిరుద్యోగం, రోజువారీ సగటు ఆదాయం ఇలా ఏ మానవాభివృద్ధి సూచికలు తీసుకున్నా గొప్పగా లేవు. మరోవైపు స్థూల ఆర్థికంలో బ్రిటన్‌ని తలదన్ని ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలిచింది. ఆర్థికం పెరగడానికి, సామాన్యుడి జీవితం బాగుపడడానికి లంకె లేకుండా పోయింది. దేని దారి దానిదే లా తయారైంది. ఉపమానంతో భారత్ వృద్ధి చెప్పాలంటే : కొద్దిమంది సంపన్నుల రైలు... బుల్లెట్‌లా వేగంగా దూసుకుపోతుంటే, వేలమంది సామాన్యుల రైలు...టాయిలెట్ నిర్వహణ కూడా తిన్నగా లేని ప్యాసింజర్ రైలులా ముక్కీమూలిగీ నడుస్తోంది. వాళ్ళని కిందకు లాగక్కరలేదు కానీ వీళ్ళను పైకి లాగే ఎక్స్‌ప్రెస్ అయినా ఉండాలి. ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి .

- డా॥డి.వి.జి.శంకర రావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

చర్చ

నో రెలిజియన్...!

'నో రెలిజియన్' అంటే మతం లేదని కాదు. మతాలు లేవని ఎలా వాదించగలం? 'నో రెలిజియన్' అంటే ఏ మతాన్నీ ఆశ్రయించని వారని అర్థం.

"నో రెలిజియన్" అనే పదానికి తెలుగులో నాస్తికత్వం, దైవ భక్తి లేమి, అనాచారము, మత దూషణగా అర్థం చెపుతూ వక్రీకరించడం భావ్యం కాదు.

మన భారతీయ మతాల్లో ఏమున్నాయి అని ఆలోచిస్తే మత గ్రంథాలు, దేవుడు, కర్మ-కాండలు, స్వర్గం, నరకం, మూఢ నమ్మకాలు ఉన్నాయి. వీటన్నిటితో కుల వ్యవస్థ ఉన్నది. ఆయా మతాల్లో ఉన్న అనేక కులాల్లో వివక్ష పెంచే విధంగా రకరకాల నిబంధనలు ఉన్నాయి. అశాస్త్రీయమైన వాటినీ, నిర్హేతుకమైన వాటిని అంగీకరించని కోట్లాది మంది ప్రజలు ఆచరించే జీవన విధానమే "నో రెలిజియన్". అన్ని మతాలలో కాస్తో కూస్తో మంచి ఉన్నది. కనుక అన్ని మతాలలో ఉన్న మంచిని క్రోడీకరించుకుని పెంచుకుంటూ, పంచుకుంటూ పోవడమే ఈ "నో రెలిజియన్" జీవనవిధానం. కొందరు దీనిని నాస్తికత్వంగా చూస్తున్నారు. నాస్తికత్వం అంటే దేవుని ఉనికిని నమ్మక పోవడం అని అర్థం. ఆస్తికులు అంటే దేవుణ్ణి విశ్వసించేవారు. కానీ అన్ని మతాలలోనూ నాస్తికులు, ఆస్తికులు అనే ఈ రెండు వర్గాలూ కనబడతాయి. దేవుణ్ణి నమ్మే వారు నమ్మనివారూ కూడా కొన్ని మత సంప్రదాయ కట్టుబాట్లకు బద్ధులై ఉండడం మనం చూస్తాం. మనం ఉదాహరణకు నిత్య జీవితంలో ఎందరినో నాస్తికులైన హిందువులను చూస్తాం.

మరొక నూతన భావజాలం కూడా ఉంది. అదే "లౌకిక మానవవాదం". గతంలో చెప్పుకున్నట్లు అన్ని మతాలనూ ఆదరిస్తూ అన్ని మతాలలో ఉన్న మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం దీని ప్రత్యేకత. అలా అయితే ఏ మతానికీ ప్రాధాన్యతను ఇవ్వకపోవడమే కాదు, అస్సలు మతమనే ఆలోచననే విస్మరించడం ఈ "నో రెలిజియన్" గొప్పతనం.

'నో రెలిజియన్' అనే పదం 15-16 శతాబ్దాల మధ్య "ఇర్రెలిజియన్" అనే ఆంగ్ల పదం (మతము అనవసరం / లేదు) నుండి వచ్చింది. 1993 జరిగిన పౌర మరియు రాజకీయ హక్కుల అంతర్జాతీయ సదస్సులో యునైటెడ్ నేషన్స్ మానవ హక్కుల కమిషన్ చేసిన తీర్మానంలోని 18వ నిబంధన ప్రకారం "ఆస్తిక వాదుల, నాస్తికుల నమ్మకాలు, మనోభావాలతో పాటు అలాగే ఎటువంటి మతాన్నీ ఆచరించనివారి భావాలను (నో రెలిజియన్) కూడా గౌరవించాలని తీర్మానించింది. మత స్వేచ్ఛలో (ఫ్రీడమ్ ఆఫ్ రెలిజియన్) ఇదొక ప్రత్యేక అంశంగా పరిగణించవచ్చు. అంతే కాదు. ఇది భావ ప్రకటన స్వేచ్ఛతో (ఫ్రీడమ్ ఆఫ్ థాట్) కూడిన అంశం కూడా. ఫలానా మతాన్ని నమ్మనని లేదా నమ్మవద్దని చెప్పే హక్కు ఏ ప్రజాస్వామ్య దేశానికి ఉండకూడదు. ప్రస్తుతం వార్తలలో ఆకర్షిస్తున్న ప్రముఖమైన వార్త "ప్రపంచంలో అతి పెద్ద కొత్త మతం-మతం లేని తనం" (నో రెలిజియన్). మతాలన్నీ రాజకీయాలూ వ్యాపారాల చుట్టూ తిరుగుతూ మానవ సంబంధాలను కుంటుపరుస్తున్న తరుణంలో ఇదొక ఆటవిడుపుగా అనిపిస్తుంది. నిజానికి ఇది ఇప్పుడు మొదలైనది కాదు. ఈ వాదన 2015 ప్రాంతంలోనే క్రైస్తవ సమాజంలో యు.కె లో ఆరంభమైంది. అక్కడ పిల్లలు బైబిల్ లోని "జెనిసిస్" థియరీని అంతకు ముందు ఎప్పుడో ప్రశ్నించడం మొదలుపెట్టారు. మన దేశంలో పిల్లలకు అటువంటి ప్రశ్నలు ఉత్పన్నం రానీయకుండా, వారిలో సైంటిఫిక్ టెంపరిమెంట్ అనే స్పృహను రానీయకుండా మత సంస్థలూ రాజకీయ పార్టీలూ విద్యా విధానాలూ తమ శాయశక్తులా పనిచేస్తున్నాయి. యూరోప్, ఉత్తర-దక్షిణ అమెరికా, యుకే లలో ఇలా ఏ మతాన్నీ ఆచరించని వారిని 'నన్స్' (nones) ఏదీ కానీ వారు లేదా ఏ మతానికీ చెందని వారు అంటారు.



మతం లేకపోతే కులం ప్రశ్న లేదు. కులం లేకపోతే కులాధిపత్యం లేదు. కులాధిపత్యం లేకపోతే ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు మరుగున పడి...దేశ గణతంత్ర సామ్యవాదానికి పునాదులు బలపడతాయి. ఇప్పటికే తమిళనాడు, కేరళ, గుజరాత్‌లో ఈ "నో కేస్ట్-నో రెలిజియన్" ఉద్యమం గత 6-7 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఆ ప్రకారం పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు పొంది, భారతీయ మతాధిపత్య సమాజానికి ఛాలెంజ్ విసిరారు.

అమెరికాలో ఇప్పటికే ఈ "నన్స్" జనాభా నాలుగవ వంతుగా ఉంది. రెండవ అతి పెద్ద మతంగా ఈ వర్గం పరిగణించబడుతూ సంఖ్యలో కేథలిక్కులను, ప్రొటెస్టంట్లను మించిపోయారు. వీరు ఇప్పుడు ప్రపంచంలో పెద్ద చర్చనీయాంశంగా తయారయ్యారు. వారి చావు, పుట్టుక, పిల్లల చదువుల వ్యవహారం, జనాభా పరిగణన...సంబంధిత విషయాలపై తర్జనభర్జనలు పడుతున్నాయి ప్రభుత్వాలు. ఈ కార్యకలాపాలను నిర్వహించుకునేటప్పుడు ఏ మత పెద్దను, మూఢవిశ్వాసాన్ని దరిచేరనీయకుండా ఒక ప్రత్యేక సామాజిక, సాంస్కృతిక హేతుబద్ధమైన వ్యవహారాలను నిర్వహించుకుంటూ ప్రపంచ వినూత్న ప్రత్యామ్నాయ సంస్కృతికి పునాది వేయబోతున్నారు. నేడు గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, సంప్రదాయ వివాహ వ్యవస్థ నిర్వీర్యం అవడం చూస్తున్నాం. త్వరలో ఫ్రాన్స్ "నో రెలిజియన్ల" అతి పెద్ద దేశంగా అవతరించబోతుంది. ఆ వెనుక నెదర్లాండ్, న్యూజిలాండ్ ఆస్ట్రేలియా కూడా ఉన్నాయి. ఈ 'నన్స్'తో ఆస్ట్రేలియా తన క్రైస్తవ మతాధిపత్య ప్రాపకాన్ని కూడా త్వరలో కోల్పోబోతుంది. క్రమేణా ప్రపంచంలో మతం ప్రమేయం కుంచించుకుపోతున్నది. ఈ దేశాలతో సహారా ఆఫ్రికా దేశాలు పోటీ పడడం ఆసక్తికరంగా మారింది. అన్ని దేశాలూ వైజ్ఞానికంగా పురోగమిస్తున్న తరుణంలో దేవుని ఉనికి ప్రశ్నించబడడం, మతం తన ప్రాభవాన్ని కోల్పోవడం సహజమే.

మతాన్ని నమ్ముకుని ఉండడం వలన కలిగే నష్టాన్ని వారు అంచనా వేస్తున్నారు. సరైన విద్య, వైద్యానికి దూరం అవడం, బలవంతపు పేదరికం లాంటి వాటికి మతమే కారణంగా భావిస్తున్నారు. మతాన్ని వీడితేనే తమకు పురోగతి ఉంటుందని, విముక్తి కలుగుతుందని నమ్ముతున్నారు. ఇదొక మత పరమైన వైరుధ్యం. ఒక మత శాఖ అదే మతానికి చెందిన మరొక శాఖను అణిచివేయడాన్ని ఇక్కడ మనం అర్థం చేసుకోవాలి. షియా సున్నీల మధ్య, కేథలిక్కులు, ప్రొటెస్టంట్ల మధ్య ఆధిపత్య పోరాటాల్లో ఒకరి హక్కులు మరొకరు హరిస్తున్నట్లు భావిస్తున్నారు. ఒకటి ఉన్నత వర్గంగా మరొకటి అణచివేతకు గురౌతున్న వర్గంగా తయారవుతున్నాయి. వర్ణ వివక్ష మరొక కారణం. ఈ జాడ్యం నుండి బయటపడాలని అటువైపు అభ్యుదయవాదులు, ఇటువైపు పీడితులు ఇరు వర్గాలవారూ పోటీ పడి తమ మతాలను వీడి "నో రెలిజియన్"లో నమోదు అవుతున్నారు. తద్వారా తమకు మత విముక్తితో పాటు...ఆర్థిక భద్రత, సామాజిక భద్రత, విద్య వైద్యం అందబాటులోకి వస్తాయని ఆశిస్తున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం మన దేశంలో కోట్లాది మంది హిందూ మతాన్ని వీడి క్రైస్తవం లోకి, ఇస్లాం లోకి మతాలను మార్చుకోవడం చూశాము. ఈ మత మార్పిడి అగ్ర కులాల పీడన నుండి ఉపశమనంగా భావించారు. బహుశా ఇప్పుడు కూడా అటువంటి మార్పు వైపు ప్రజలు నడుస్తున్నారేమో అనిపిస్తుంది.

ఇటీవల 'పిఇడబ్ల్యు' అనే పరిశోధనా సంస్థ ప్రపంచ వ్యాపితంగా చేసిన ఒక సర్వేలో మతాచారాలను నమ్ముతున్న, ఆచరిస్తున్న వారిలో స్త్రీలే ఎక్కువ మంది ఉన్నారని తెలిపింది. అయితే విద్యావంతులైన, ఉద్యోగస్తులైన కార్మిక శక్తిగా అవతరిస్తున్న స్త్రీల ఆలోచనలు మారడం పురుషాధిక్యతను ప్రశ్నించడం నేడు మనం గమనిస్తున్నాం.

ఇక మన దేశానికి ఈ "నో రెలిజియన్" భావజాలాన్ని అన్వయించుకుని చూస్తే ఎలా ఉంటుంది? అనేది ఆసక్తి కరమైన చర్చ అవుతుంది. ఈర్ష్యాద్వేషాలు, కులమత భేదాలూ, భాషావేశాలూ చెలరేగాయి నేడు. మైత్రి, కరుణ, సమానత, సమన్యాయం అవసరమైన నేడు సామాన్యుడికివి మరింత దూరం జరిగిపోవడం చూస్తున్నాం. మతం లేకపోతే కులం ప్రశ్న లేదు. కులం లేకపోతే కులాధిపత్యం లేదు. కులాధిపత్యం లేకపోతే ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు మరుగున పడి దేశ గణతంత్ర సామ్యవాదానికి పునాదులు బలపడతాయి. ఇప్పటికే తమిళనాడు, కేరళ, గుజరాత్‌లో ఈ "నో కేస్ట్-నో రెలిజియన్" ఉద్యమం గత 6-7 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఆ ప్రకారం పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు పొంది, భారతీయ మతాధిపత్య సమాజానికి ఛాలెంజ్ విసిరారు. ఈ పరిణామం మత విముక్తి పోరాటంగా మారుతుందేమో వేచి చూడాలి.

- డా॥ మాటూరి శ్రీనివాస్

సంఘటితమౌతున్న కార్మికలోకం

• కరోనా సమయంలోనూ ఆగని పోరాటాలు • సిఐటియు మహాసభలో ప్రతినిధులు

శ్యామల్ చక్రవర్తి నగర్‌నుండి ప్రజాశక్తి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మికలోకం సంఘటితమౌతోందని సిఐటియు మహాసభలో పాల్గొన్న పలువురు ప్రతినిధులు చెప్పారు. సిఐటియు 17వ జాతీయ మహాసభ రెండో రోజైన గురువారం కార్యదర్శి నివేదికపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ రాష్ట్రాలనుండి హాజరైన 40 మందికిపైగా ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ప్రైవేటీకరణ విధానాలకు దేశ వ్యాప్తంగా ప్రతిఘటన ఎదురవుతోందని, ఎక్కడికక్కడ కార్మికులు ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం, హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్నారని చెప్పారు. కరోనా కష్టకాలంలోనూ ఈ పోరాటాలు జరిగాయని, అనేక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం వెనక్కితగ్గిందని చెప్పారు. మహారాష్ట్రలో విద్యుత్ ఉద్యోగుల సాగించిన పోరాటం గురించి మహారాష్ట్ర సిఐటియు నాయకులు చర్చల్లో ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మొదట పద్మశ్రీ, తరువాత

సిఐటియు మహాసభలో మాట్లాడుతున్న తపన్‌సేన్

భూపాల్ తెలంగాణలో జరుగుతున్న కార్మిక పోరాటాలను, కోవిడ్ సమయంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కేరళలో అక్కడి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాల ద్వారా కార్మికులకు ఏ రకంగా అండగా ఉంటుందన్న అంశాలను ఆ రాష్ట్ర సిఐటియు నాయకులు చెప్పారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కార్మికుల కేరళలో ఉన్నాయని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ప్రతినిధి మాట్లాడుతూ ఆ రాష్ట్రాన్ని బిజెపి ఒక ప్రయోగశాలగా మార్చిందన్నారు. మతతత్వ విధానాల అమలుకు సిద్ధపడటమే కాకుండా కార్మికుల తరుపున పోరాడుతున్న సిఐటియు నాయకులు మనీష్ శుక్లాను హత్య చేసారని తెలిపారు.

పెరుగుతున్న పోలీసు నిర్బంధం : రమాదేవి

ఆంధ్రప్రదేశ్‌లో కార్మికులు, ఉద్యోగులపై పోలీసు నిర్బంధం పెరిగిందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి చెప్పారు. చర్చలో ఆమె మాట్లాడుతూ సమస్యలపై ఎటువంటి పిలుపునిచ్చినా పోలీసులు సిఐటియు నాయకుల ఇళ్ల వద్దకు చేరుకుని గృహ నిర్బంధాలు చేయడం పరిపాటిగా మారిందని చెప్పారు. ఇతర సంఘాలు పిలుపునిచ్చినా సిఐటియు నాయకులను బయటకు కదలనివ్వడం లేదన్నారు. ఈ నిర్బంధాన్ని అధిగమించి కార్మికుల సమస్యలపై సిఐటియు అనేక పోరాటాలను నిర్వహించిందని తెలిపారు. అ కోవిడ్ సమయంలో వలస కార్మికులను ఇళ్ల చేర్చడమే కాకుండా వారికి భోజన సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. అనేక చోట్ల ఐసోలేషన్ కేంద్రాలను సైతం సిఐటియు నిర్వహించిందన్నారు. కోవిడ్‌తో ఆశా వర్కర్లు చనిపోతే వారికి ఆర్థిక సహాయం అందివ్వాలని పెద్దఎత్తున పోరాటం నిర్వహించామని చెప్పారు. ప్రభుత్వం దీనిపై స్పందించే వరకు పోరాటం సాగిందన్నారు.

కేంద్రం దిగొచ్చేవరకు విశాఖ ఉక్కు పోరాటం : వి. ఉమామహేశ్వరరావు

కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేంతవరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం కొనసాగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు చెప్పారు. చర్చల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏడాదికిపైగా పోరాటం సాగిస్తున్నామని చెప్పారు. అందరినీ కలుపుకుని సాగిస్తున్న పోరాటంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అసెంబ్లీలో రెండు సార్లు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేశారని తెలిపారు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు ఉద్యోగుల సమస్యలపైనా రాష్ట్రంలో పోరాటాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. అదే విధంగా స్కీమ్ వర్కర్ల సమస్యలపైనా దేశ వ్యాప్త పిలుపుల్లో భాగంగా పోరాటాలు నిర్వహించడమే కాకుండా స్థానిక సమస్యలపైనా ఎప్పటికప్పుడు స్పందించి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసంఘటిత రంగంలోనూ పనిచేస్తున్నట్లు తెలిపారు.

చే కుమార్తె డాక్టర్ అలైదా గువేరాను సత్కరిస్తున్న హేమలత తదితరులు

ప్రజా ఐక్యతతోనే సామ్రాజ్యవాదంపై గెలుపు

చే గువేరా కుమార్తె డాక్టర్ అలైద గువేరా

ప్రజాశక్తి-శ్యామల్ చక్రవర్తి నగర్ నుంచి ప్రత్యేక ప్రతినిధి

ప్రజల మధ్య ఐక్యతతోనే సామ్రాజ్యవాదంపై గెలుపు సాధ్యమవుతుందని చెగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా అన్నారు బెంగళూరులో జరుగుతున్న సిఐటియు మహాసభ రెండవ రోజైన గురువారం అలైదా గువేరా, ఆమె కుమార్తె ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోరాట యోధుడి కుమార్తె మహాసభకు హాజరవడంతో హాజరైన ప్రతినిధులు, ఇతర సభ్యులు ఆమెకు జేజేలు పలికారు. చెగువేరా అమర్‌రహే... అప్...అప్... సోషలిజం... అన్న నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఆమెకు వేదికపై స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానంలో కార్మిక సమస్యలు ఎక్కడైనా ఒకే విధంగా ఉంటాయని చెప్పారు. ప్రజల మధ్య ఐక్యతను తీసుకొచ్చి, సమీకరించి పోరాటం సాగించడం ద్వారానే లక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుందని చెప్పారు. క్యూబాలో అదే చేస్తున్నట్లు తెలిపారు. అమెరికా పక్కనే ఉన్న చిన్నదేశం అయినప్పటికీ ప్రజల్లో ఐక్యత సాధించడం వల్లే దానిని ఎదిరించి క్యూబా నిలిచిందని చెప్పారు. ఒకవైపు కోవిడ్‌తో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. మరోవైపు అమెరికా ఆంక్షలతో ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. భారతదేశంలోనూ కార్మిక సమస్యలపై అందరినీ ఏకం చేయాలని సూచించారు. కొన్నింటిలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రధానమైన అంశాలపై ఏకం చేసి, పోరాటంలోకి దింపాలని సూచించారు. ప్రసంగం అనంతరం సిఐటియు అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత ఆమెను సత్కరించారు.

తీవ్రవాదం, హింస లేని వాతావరణం వుంటేనే చర్చలు సాధ్యం

• స్పష్టం చేసిన భారత్

న్యూఢిల్లీ : పొరుగు దేశమైన పాకిస్తాన్‌తో భారత్ ఎల్లప్పుడూ సాధారణ సంబంధాలనే కోరుకుంటోందని, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బగ్చి గురువారం పేర్కొన్నారు. అటువంటి సంబంధాలు ఏర్పడాలంటే ఎలాంటి తీవ్రవాద, హింసా కార్యకలాపాలు లేని వాతావరణం నెలకొనడం ముఖ్యమని వ్యాఖ్యానించారు. దుబాయ్‌లో ఒక చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గత వారం పాకిస్తాన్ ప్రధాని హెహబాజ్ మాట్లాడుతూ, కాశ్మీర్ వంటి అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవాలని, అప్పుడే చర్చలు సాధ్యమని చెప్పారు. భారత్‌తో శాంతి సంబంధాలను పాక్ కోరుకుంటోందని చెప్పారు. ఆ వ్యాఖ్యలపై స్పందించాల్సిందిగా విలేకర్లు కోరగా బగ్చి పై రీతిలో స్పందించారు. 2019లో పుల్వామా, బాల్‌కోట్ దాడుల తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి.

రెజ్లర్లకు మద్దతు తెలుపుతున్న బృందాకరత్, మెమున మొల్లా

ప్రభుత్వంతో చర్చలు విఫలం

- ఫెడరేషన్ రద్దు చేసే వరకూ కుస్తీ చేయం
- డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌కు వ్యతిరేకంగా కొనసాగిన రెజ్లర్ల ఆందోళన
- బృందాకరత్ సంఘీభావం
- 72 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని డబ్ల్యూఎఫ్ఐకి కేంద్ర క్రీడా శాఖ ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక వేధింపులకు గురిచేస్తున్న బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్, పలువురు కోచ్‌లపై చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు చేస్తున్న ఆందోళన గురువారం రెండో రోజు కూడా కొనసాగింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దాదాపు 200 మంది రెజ్లర్లు ఆందోళన చేపట్టారు. రెజ్లర్ల ఆందోళనకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపి బృందాకరత్, ఐద్వా ఢిల్లీ అధ్యక్షురాలు మెమున మొల్లా సంఘీభావం తెలిపారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖకు ఢిల్లీ కమీషన్ ఫర్ ఉమెన్ (డిసిడబ్ల్యు) నోటీసు జారీ చేసింది. కేసు నమోదు చేయాలని నగర పోలీసులను కోరింది. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న రెజ్లర్లను ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్ కలిశారు. రెజ్లర్ల లైంగిక ఆరోపణలపై 72 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ)ని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ కోరింది.

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి : బృందాకరత్

మహిళా క్రీడాకారుల ఫిర్యాదు మేరకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని బృందాకరత్ డిమాండ్ చేశారు. దేశం తరపున అంతర్జాతీయ వేదికలపై ప్రాతినిధ్యం వహించే రెజ్లర్లు ధర్నా చేసే పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. ఎవరి పైన ఏ మహిళ ఫిర్యాదు చేసినా ఏ ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలని, విచారణ ముగిసే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఆ బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ గోల్డ్ మెడలిస్ట్ కృష్ణ పూనియా రెజ్లర్ల నిరసనకు మద్దతు ప్రకటించారు. రెజ్లర్లకు న్యాయం జరిగేలా చూడాలంటూ ఆమె ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

రాజీనామా సరిపోదు.. ఫెడరేషన్‌ను రద్దు చేయాలి..రెజ్లర్ల డిమాండ్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షులు బ్రిజ్ భూషణ్‌ను ఆ పదవినుంచి తప్పిస్తే సరిపోదని, ఫెడరేషన్‌ను రద్దు చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో ఒలింపిక్స్ పతక విజేతలు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా, సాక్షి మాలిక్‌తోపాటు సంగీత ఫొగాట్ సహా పలువురు రెజ్లర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజరంగ్ పునియా మాట్లాడుతూ.. బ్రిజ్ భూషణ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ఏకంగా ఫెడరేషన్‌ను రద్దు చేస్తేనే మహిళా రెజ్లర్లకు రక్షణ ఉంటుందన్నారు. తమవద్దకు ఇప్పటికి ఐదారుగురు మహిళా రెజర్లు సాక్ష్యాలతో ముందుకు వచ్చారని, వారికి సరైన న్యాయం చేయకపోతే మహిళలెవ్వరూ రెజ్లింగ్ క్రీడపై ఆసక్తి చూపరని తెలిపాడు. సాక్షి మాలిక్ మాట్లాడుతూ.. తమకు న్యాయం చేస్తామని హామీ మాత్రమే వచ్చిందని, దీనిపై ఎవరూ సంతృప్తిగా లేరని, ఏకంగా సమాఖ్యనే రద్దుచేయాలని కోరుకుంటున్నామన్నారు. 'మహిళా రెజ్లర్లను జాతీయ శిబిరాల్లో కోచ్‌లు, డబ్ల్యుఎఫ్ఐ ప్రెసిడెంట్ కూడా లైంగికంగా వేధించారు. జాతీయ శిబిరంలో కనీసం 10-20 మంది అమ్మాయిలు వచ్చి నాకు వారి కథలు చెప్పారు" అని వినేష్ ఫోగట్ కన్నీళ్లు పెట్టుకున్నారు.

అసంపూర్తిగా ముగిసిన చర్చలు

గురువారం కేంద్ర ప్రభుత్వంతో రెజ్లర్ల ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ చర్చలు సంపూర్ణంగానే ముగిశాయి. అనంతరం రెజ్లర్లు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంతో జరిగిన చర్చలు సంతృప్తికరంగా లేవని, తమ డిమాండ్లు నెరవేరేవరకూ ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. ఫెడరేషన్ చీఫ్‌ను తొలగించి, జైలుకు పంపేవరకూ ఆందోళన కొనసాగిస్తామన్నారు.

మధ్యవర్తిగా బబితా ఫొగాట్..

మాజీ రెజ్లర్, బిజెపి నేత బబితా ఫొగాట్ ప్రభుత్వం తరపున మధ్యవర్తిగా గురువారం ధర్నా ప్రాంతానికి వచ్చి రెజ్లర్లతో మాట్లాడారు. "అథ్లెట్లకు ప్రభుత్వం మద్దతుగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నా" అని తెలిపారు.

అదూరి గోపాలకృష్ణకు 'దేశాభిమాని' జీవిత సాఫల్య పురస్కారం

• 80వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

తిరువనంతపురం : కేరళలోని ప్రముఖ మళయాల దినపత్రిక దేశాభిమాని 80వ వార్షికోత్సవ వేడుకలను సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభించారు. ప్రఖ్యాత సినీ దర్శకుడు ఆదూరి గోపాలకృష్ణకు దేశాభిమాని జీవిత సాఫల్య పురస్కారాన్ని కేరళ సిఎం పినరయి విజయన్ అందజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ అధ్యక్షత వహించారు. దేశాభిమాని జనరల్ మేనేజర్ కెజె థామస్, చీఫ్ ఎడిటర్ పూతలత్ దినేశన్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ ఎడిటర్లు, జనరల్ మేనేజర్లు, జనరల్ ఎడిటర్లను సత్కరించారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మహారాష్ట్రలో ఘోరం

• రోడ్డు ప్రమాదంలో చిన్నారితో సహా 9 మంది మృతి

ముంబయి : మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారి, ముగ్గురు మహిళలతో సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ముంబయి - గోవా జాతీయ రహదారిపై మాన్‌గోన్‌కు సమీపంలో గురువారం ఉదయం 5 గంటల సమయంలో కారు, ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా బంధువులని, రత్నగిరి జిల్లాలో గుహగార్ పట్టణం సమీపంలోని హెద్వి గ్రామానికి చెందిన వారని పోలీసులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి సహాయక బృందం చేరుకుందని తెలిపారు. ఈ ప్రమాదంపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. మృత దేహాలను పోస్టుమార్టం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్రా-కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబాయి-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.
ఏదైతే
వెంకటేశ్వరరావు సగ్గుర్తి/పద్మ సగ్గుర్తి కి వ్యతిరేకంగా 23.10.2021న సర్ఫేసీ చర్య ప్రారంభించిన 17-జనవరి-2023 వ తేదీ నాటి సరెండర్ లెటర్ ద్వారా సెక్యూర్డ్ అసెట్ ఖాళీగా మరియు భౌతికంగా ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉంది.
ఏ పార్టీతోనూ ఈ ఆస్తికి సంబంధించిన ఎలాంటి ఆర్థిక లేదా ఏదైనా విక్రయ లావాదేవీతో దయచేసి వ్యవహరించవద్దు.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	శాఖ పేరు
1.	వెంకటేశ్వరరావు సగ్గుర్తి (రుణగ్రహీత), పద్మ సగ్గుర్తి (సహ-రుణగ్రహీత) LHVJW00001289238.	డో.నం.5-54 వద్ద, ఎఫ్ఎఫ్-2, శ్రీ విజయ సాయి టవర్స్ 1వ అంతస్తు, ఫ్లాట్ నం.24, అన్నెబాబూరావు కోలో విజయవాడ రూరల్ కృష్ణ విజయవాడ ఆంధ్రప్రదేశ్ 521137. హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ మెట్లు మరియు కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నం.1, పడమర: ఇతరులు స్వాధీనతా తేది: 17-జనవరి-2023.	23-10-2021 Rs. 30,57,539/-	విజయవాడ-బి.

తేది: 20 జనవరి, 2023,
ప్రదేశం: విజయవాడ.

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051
కార్పోరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అందేరి కుర్లా రోడ్, అందేరి తూర్పు, ముంబాయి- 400059
బ్రాంచ్ ఆఫీసు: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
బ్రాంచ్ ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.
దిగువ రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి") నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-పర్ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/హామీదారుడు/(లోను ఖాతా నంబర్) & చిరునామా	సెక్యుర్డ్ అస్సెట్ ఆస్థి చిరునామా/అమలుచేయబడిన ఆస్థి	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	పోపూరి శివ మహేష్ (రుణగ్రహీత), పోపూరి శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత), డో.నెం. 1 202 1 పమిడిపాడు గుంటూరు-522601. LHGTR00001374558	డో.నం.5 11 ఫ్లాట్ నం.311 శివ గ్రీన్ వాల్లీ గోరంట్ల గుంటూరు 311 గుంటూరు-522034. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.310, దక్షిణం: ఫ్లాట్ నం.312, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్.	10-01-2023 Rs. 33,11,322/-	08/01/ 2023
2.	కల్ల మురళిబాబు (రుణగ్రహీత), 19 9 71 చాకలి గుంట పోలేరమ్మ గుడి వద్ద గాంధీనగర్ 2వ లైన్ ఏటూకూరు రోడ్డు గుంటూరు-522003. LHGTR00001411743	మాచిరాజి వారి వీధి పాత గుంటూరు రామాలయం వద్ద 158 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522001. హద్దులు: ఉత్తరం: జె.శ్రీనివాసరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరుల యొక్క ఆస్తి, తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: చిన్ని గురవయ్య శ్యామ్ రామయ్య యొక్క ఆస్తి.	12-12-2022 Rs. 30,57,102/-	08/01/ 2023
3.	పువ్వాడ మోహిని (రుణగ్రహీత), 8 10 308 ఎ 1వ లైన్ నెహ్రూ నగర్ కొత్తపేట గుంటూరు-522001. LHGTR00001445593	బొంతపాడు, ఏటుకూరు, గుంటూరు డో.నం.279-2 గుంటూరు ఆంధ్రప్రదేశ్-522004.	12-12-2022 Rs. 23,58,506/-	08/01/ 2023
4.	కొండూరు సునీల్ (రుణగ్రహీత), డో.నం.21-10/3-104, ఎస్ ఆర్ డబ్ల్యు నం.321 ఎమ్ఎస్ఎన్ రెసిడెన్సీ, 3వ లైన్ ఫ్లాట్ నం.ఎస్ఎఫ్2, శ్రీ నగర్ విజయవాడ 520011. LHVJW00001423715	డో.నెం.42-55-13, ఆర్ఎస్ నం.17పి, సబ్ డివిజన్ ఆర్ఎస్ నం.17/1, కొత్త మూల్యాంకనం నం.1073056544, గంగానమ్మ గుడి వద్ద, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ 17/1 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520015. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.1358, దక్షిణం: ఫ్లాట్ నం.1364, తూర్పు: ఫ్లాట్ నం.1360, పడమర: మున్సిపల్ రోడ్డు.	12-12-2022 Rs. 49,06,019/-	08/01/ 2023
5.	లక్కెపోగు బుజ్జి (రుణగ్రహీత), లక్కెపోగు రాజు (సహ రుణగ్రహీత), డో.నం.1 186 ఉప్పరపాలెం వినుకొండ నరసరావుపేట 522647. LHGTR00001395671	డో.నం.11 110 ఎదురు నరసరావుపేట చర్చి 531 వద్ద గుంటూరు-522601. హద్దులు: ఉత్తరం: జిల్ల శ్రీనివాసరావు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: వావిలాల కోటయ్య.	10-01-2023 Rs. 24,51,937/-	08/01/ 2023
6.	లక్కెపోగు బుజ్జి (రుణగ్రహీత), లక్కెపోగు రాజు (సహ రుణగ్రహీత), డో.నం.1 186 ఉప్పరపాలెం వినుకొండ నరసరావుపేట 522647. LHGTR00001400444	డో.నం.11 110 ఎదురు నరసరావుపేట చర్చి 531 వద్ద గుంటూరు-522601. హద్దులు: ఉత్తరం: జిల్ల శ్రీనివాసరావు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: వావిలాల కోటయ్య.	10-01-2023 Rs. 1,10,830/-	08/01/ 2023
7.	సొంటి ప్రసాద్ (రుణగ్రహీత), డో.నం.19 209 3 ఆంజనేయస్వామి గుడి బేతవోలు గుడివాడ 521301. LHVJW00001408843	డో.నం.19-209, ఆర్ఎస్.నం.145 1ఎమ్, వార్డు నం.19, హనుమాన్ గుడి వీధి, బేతవోలు మచిలీపట్నం ఆంధ్రప్రదేశ్-521106. హద్దులు: ఉత్తరం: మా స్థలం, దక్షిణం: మున్సిపల్ స్థలం, తూర్పు: ఎస్. మల్లేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: బైరాగి యొక్క ఆస్తి.	12-12-2022 Rs. 30,63,416/-	08/01/ 2023

నోటీసు సర్వీసు ప్రత్యామ్నాయం కొరకు ముందడగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపల బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరిగా ముందడగు వేయడం జరుగుతుంది.

తేది: 20 జనవరి, 2023,
ప్రదేశం: గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం.

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం **24.01.2023, 10.00 AM** వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: KHAMMAM (KHM) - 1935574, 1935580, 1954906, 1962087, 1960280, 1944463, 1946508, 1962875, 1946334, 1912618, 1962899.

For more details, please contact : **Mr. PRAVEEN NAIK - 9346463522**

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

ఫారం జి
హైదరాబాద్ వద్ద వ్యాపార సేవలో రవి క్రెన్స్ & మూవర్స్ లిమిటెడ్ ఆపరేటింగ్ కొరకు ఆసక్తి వ్యక్తపరుచుట కొరకు ఆహ్వానం
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (ఇన్‌సాల్వెన్సీ రీసోల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేష్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	పాన్/సిఐఎన్/ఎల్ఎల్‌పి నం.తోపాటు కార్పొరేటర్ డెటర్ పేరు	రవి క్రెన్స్ & మూవర్స్ లిమిటెడ్
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	ఫ్లాట్ నం.9, మోడల్ కాలనీ, హైదరాబాద్, టి.ఎస్. మరియు షాపు నం.6-32/2, 2వ అంతస్తు, ఎపిఐఐసి రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	Nil
4.	మెజారిటీ ఫిక్స్‌డ్ అసెట్స్ ఉన్న ప్రదేశ వివరాలు	హైదరాబాద్
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం	ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంట్‌కు అద్దెపై టోవింగ్ వెహికల్స్ సమకూర్చుట.
6.	గత ఆర్థిక సం॥లో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/సేవల నాణ్యత& విలువ	31.03.2021 నాటికి 2,38,21,729 (ఆపరేషన్స్ & ప్రభుత్వ కాంట్రాక్టర్లు మరియు రవాణాల నుండి స్థూల స్వీకరణలు
7.	ఉద్యోగుల/పని వారి సంఖ్య	6
8.	ప్రాసెస్ యొక్క సంధర్భాల కొరకు రుణదాతల జాబితాలు, సంబంధిత తేదీలు, గతంలో అందుబాటులోని రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూలుతో)తోసహా తదుపరి వివరాలు లభించుట:	సంప్రదించండి: ముమ్మనేని వజ్ర లక్ష్మి, రీసాల్యూషన్ ప్రొఫేషనల్‌ను emailtolak@gmail.com and at rcmlirp2022@gmail.com వద్ద
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(హెచ్) క్రింద రీసాల్యూషన్ దరఖాస్తుల కొరకు అర్హత లభించునది:	సంప్రదించండి: ముమ్మనేని వజ్ర లక్ష్మి, రీసాల్యూషన్ ప్రొఫేషనల్‌ను emailtolak@gmail.com and at rcmlirp2022@gmail.com వద్ద
10.	ఆసక్తి వ్యక్తపరుచట స్వీకరణ కొరకు చివరి తేది	03-02-2023
11.	సదరు రీసాల్యూషన్ దరఖాస్తుల ప్రొవిజనల్ జాబితా జారీచేయు తేది	12-02-2023
12.	ప్రొవిజినల్ లిస్టుకు అభ్యంతరాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	17-02-2023
13.	ఇఓఐ దాఖలుచేయుటకు ప్రక్రియ ఇమెయిల్ ఐడి	rcmlirp2022@gmail.com

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19.01.2023

ముమ్మనేని వజ్ర లక్ష్మి
రీసాల్యూషన్ ప్రొఫేషనల్ ఆఫ్
మెసర్స్ రవి క్రెన్స్ & మూవర్స్ లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
ఫ్లాట్ నం.107, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఆంధ్ర లయోలా కాలేజ్ క్యాంపస్ బ్రాంచ్-1531, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008. ఫోన్: 0866-2476810, ఇ మెయిల్: iob1531@iob.in

(APPENDIX-IV) **స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

54	522-1C2F	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.47	0.1902	పీర్ల హరికృష్ణ S/o. శ్రీనివాసులు
55	522-1C2G	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.37	0.1497	కర్లగుంట బలరామయ్య S/o. రోశయ్య
56	522-1C2H	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	1.33	0.5382	హౌస్ సైట్ లేఅవుట్
57	522-1C2I	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	1.21	0.4897	పంతగిరి సుబ్బమ్మ W/o. కిష్టయ్య
58	522-1C2J	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.03	0.0121	షేక్ కుర్షీద్ W/o. షేక్ రెహమాన్
59	522-1D1	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.42	0.1700	ప్రభుత్వ భూమి (ఆక్రమణ)
60	523-1	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.05	0.0202	మీసాల చిత్రలేఖ W/o. సుబ్బారావు
61	523-2	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	1.03	0.4168	మీసాల చిత్రలేఖ W/o. సుబ్బారావు
62	596-2B	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.01	0.0040	శ్మశానం
63	596-3B	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.35	0.1416	శ్మశానం
64	596-4A	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.38	0.1538	Sk మస్తాన్ భాసా S/o. చంద్ భాసా
65	596-5B1	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.16	0.0648	Sk మస్తాన్ భాసా S/o. చంద్ భాసా
66	596-5B2	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.22	0.0890	Sk మబ్బుల్ W/o. భాసా

గ్రామము : కకివోయ						
67	101-2	ప్రభుత్వ	మెట్ట	0.06	0.0243	వీరేపల్లి ఆదిలక్ష్మి W/o. పెంచలయ్య
68	12-2A	పట్టా	మెట్ట	0.02	0.0081	తాళ్లపనేని కృష్ణయ్య S/o. రామయ్య
69	12-2H	పట్టా	మెట్ట	0.03	0.0121	పోతుగుంట చిన్న పెంచలయ్య S/o. లింగయ్య
70	12-2G	పట్టా	మెట్ట	0.17	0.0688	పోతుగుంట రవీంద్ర S/o. నారయ్య
71	12-2C	పట్టా	మెట్ట	0.15	0.0607	పోతుగుంట పెంచలయ్య S/o. చెంద్రయ్య
72	12-2J	పట్టా	మెట్ట	0.26	0.1052	
73	12-2L	పట్టా	మెట్ట	0.09	0.0364	
74	12-2F	పట్టా	మెట్ట	0.11	0.0445	మోడేపల్లి అదెమ్మ W/o. వెంకటస్వామి
75	12-2E	పట్టా	మెట్ట	0.19	0.0769	పోతుగుంట నారయ్య S/o. చెంద్రయ్య
76	12-2M	పట్టా	మెట్ట	0.10	0.0405	
77	12-2B	పట్టా	మెట్ట	0.13	0.0526	మోడేపల్లి మాలకొండయ్య S/o. కొండయ్య
78	12-2N	పట్టా	మెట్ట	0.24	0.0971	
79	12-2D	పట్టా	మెట్ట	0.19	0.0769	పోతుగుంట జయమ్మ W/o. లింగయ్య
80	12-2I	పట్టా	మెట్ట	0.08	0.0324	
81	12-2K	పట్టా	మెట్ట	0.10	0.0405	
82	13-2C	పట్టా	మెట్ట	0.24	0.0971	వడ్లమూడి చిన్ని S/o. వెంకటయ్య
83	13-2F	పట్టా	మెట్ట	0.93	0.3764	
84	13-2D	పట్టా	మెట్ట	0.03	0.0121	వడ్లమూడి కసాయిః S/o. పెంచలయ్య
85	13-2G	పట్టా	మెట్ట	0.01	0.0040	
86	13-2C	పట్టా	మెట్ట	0.08	0.0324	వడ్లమూడి నాయిదయ్య S/o. పెంచలయ్య
87	13-2H	పట్టా	మెట్ట	0.18	0.0728	
88	13-2J	పట్టా	మెట్ట	0.24	0.0971	
89	13-2A	పట్టా	మెట్ట	0.18	0.0728	వడ్లమూడి చైతన్య S/o. బాబయ్య
90	13-2B	పట్టా	మెట్ట	0.10	0.0405	వడ్లమూడి నరసయ్య S/o. వెంకటయ్య
91	13-2E	పట్టా	మెట్ట	0.09	0.0364	వడ్లమూడి పద్మయ్య
92	13-2I	పట్టా	మెట్ట	0.42	0.1700	
93	14-1B	ప్రభుత్వ	మెట్ట	1.16	0.4694	వెండిపల్లి కృష్ణయ్య
94	164-2A	పట్టా	మెట్ట	1.47	0.5949	వడ్లమూడి బుచ్చయ్య S/o. పుల్లయ్య
95	164-2B	పట్టా	మెట్ట	0.81	0.3278	వడ్లమూడి రత్నమ్మ W/o. వెంకటయ్య
96	164-2F	పట్టా	మెట్ట	0.39	0.1578	వడ్లమూడి రత్నమ్మ W/o. వెంకటయ్య
97	164-2C	పట్టా	మెట్ట	0.23	0.0931	వడ్లమూడి కృష్ణయ్య S/o. వెంకటయ్య
98	164-2D	పట్టా	మెట్ట	0.25	0.1012	వడ్లమూడి రమేష్ S/o. నరసయ్య
99	164-2E	పట్టా	మెట్ట	0.14	0.0567	వడ్లమూడి పద్మయ్య S/o. వెంకటయ్య
100	168-2A	పట్టా	మెట్ట	1.08	0.4371	వడ్లమూడి పెంచలయ్య S/o.పుల్లయ్య
101	168-2B	పట్టా	మెట్ట	0.40	0.1619	కుంకు అన్నపూర్ణ S/o. సుదర్శన్
102	168-2C	పట్టా	మెట్ట	0.34	0.1376	వడ్లమూడి తిరిపతి S/o. రమణయ్య
103	2	ప్రభుత్వ	పోరంబోకు	0.06	0.0243	ఫుట్ పాత్
104	33	ప్రభుత్వ	పోరంబోకు	0.60	0.2428	స్ట్రీమ్
105	34-2B	పట్టా	మెట్ట	0.04	0.0162	పోతుగుంట నారయ్య S/o. చెంద్రయ్య
106	34-1B2	పట్టా	మెట్ట	0.24	0.0971	వడ్లమూడి బాస్కర్ S/o. వెంకటయ్య
107	34-1B1	పట్టా	మెట్ట	0.28	0.1133	వేమన వేంకటేశ్వర్లు S/o. పెంచలైః
108	34-1B2	పట్టా	మెట్ట	0.25	0.1012	వడ్లమూడి రమణయ్య S/o. పెంచలయ్య
109	34-1B3	పట్టా	మెట్ట	0.18	0.0708	వడ్లమూడి ప్రభాకర్ S/o. నరసయ్య
110	34-1B3	పట్టా	మెట్ట	0.18	0.0708	వడ్లమూడి రమేష్ S/o. నరసయ్య
111	35	ప్రభుత్వ	పోరంబోకు	0.40	0.1619	ఫుట్ పాత్
112	36-2A	పట్టా	మెట్ట	0.04	0.0162	వేమన మాల్యాద్రి S/o. పెంచలైః
113	36-2B	పట్టా	మెట్ట	0.09	0.0364	వేమన వెంకట్రామయ్య S/o. నరసయ్య
114	36-2C	పట్టా	మెట్ట	0.02	0.0081	వేమన శ్రీనివాసులు S/o. నరసయ్య
115	36-2E	పట్టా	మెట్ట	0.06	0.0243	బచ్చల కృష్ణయ్య S/o. రామైః
116	36-2G	పట్టా	మెట్ట	0.06	0.0243	బచ్చల బాబయ్య S/o. రామయ్య
117	36-2D	పట్టా	మెట్ట	0.14	0.0567	తలపనేని పద్మమ్మ W/o. రమణయ్య
118	4	ప్రభుత్వ	పోరంబోకు	1.10	0.4452	స్ట్రీమ్
119	5-1A	ప్రభుత్వ	మెట్ట	0.04	0.0162	A.W ల్యాండ్
120	5-2A	పట్టా	మెట్ట	0.03	0.0121	నగేల చినమస్థానైః S/o. సురయ్య
121	53-3D	పట్టా	మెట్ట	0.01	0.0040	కమ్మ బాబయ్యS/o. చైనా మస్తానయ్య
122	53-3B	పట్టా	మెట్ట	0.15	0.0607	యాగంటి బాబులు S/o. నారయ్య
123	53-3A	పట్టా	మెట్ట	0.13	0.0526	దగ్గుపాటి లక్ష్మీ నారాయణ S/o. వీరాస్వామి
124	53-3C	పట్టా	మెట్ట	0.08	0.0324	
125	53-3A	పట్టా	మెట్ట	0.84	0.3399	కొమ్మి సుబ్బయ్య S/o. నరసాయిః
126	54-2	ప్రభుత్వ	మెట్ట	0.02	0.0081	A.W ల్యాండ్
127	54-3A3	పట్టా	మెట్ట	0.06	0.0243	వేమన మాలకొండయ్య S/o. లక్ష్మయ్య
128	54-3A2	పట్టా	మెట్ట	0.10	0.0405	వడ్లమూడి రమణయ్య S/o. పెంచలయ్య
129	54-3A1	పట్టా	మెట్ట	0.40	0.1619	వడ్లమూడి బుచ్చినాయుడు S/o. కాకయ్య & వడ్లమూడి బుచ్చయ్య S/o. వెంకటయ్య
130	54-4B	పట్టా	మెట్ట	0.38	0.1538	తుమటి పుల్లయ్య S/o. పెంచలయ్య
131	54-5B	పట్టా	మెట్ట	0.15	0.0607	కొమ్మి సుబ్బయ్య S/o. నరసాయిః
132	69-2B	పట్టా	మెట్ట	0.30	0.1214	కమ్మ బాబయ్య S/o. చైనా మస్తానయ్య
133	69-2A	పట్టా	మెట్ట	0.72	0.2914	కమ్మ రమేష్ S/o. చిన మస్తానయ్య
134	7-1A1	పట్టా	మెట్ట	0.02	0.0081	నాగేల నారాయణమ్మ W/o. ఎర్రబుడ్డయ్య
135	7-1A2	పట్టా	మెట్ట	0.20	0.0809	నాగేలా మీరయ్య S/o. సూరయ్య
136	75-2A	పట్టా	మెట్ట	1.25	0.5059	అన్నవరపు వెంకటేశ్వర్లు S/o. వెంకటకృష్ణైః
137	75-2B	పట్టా	మెట్ట	0.03	0.0121	పొన్నం నరసయ్య S/o. రమణయ్య
138	75-2C	పట్టా	మెట్ట	0.05	0.0202	త్రోవ
139	76-1B3	పట్టా	మెట్ట	0.25	0.1012	వడ్లమూడి శ్రీహరి S/o. లక్ష్మయ్య
140	76-1B1	పట్టా	మెట్ట	0.12	0.0486	వడ్లమూడి రాజయ్య S/o. వెంకటయ్య
141	76-1B4	పట్టా	మెట్ట	0.77	0.3116	తాళ్లూరి వెంకటేశ్వర్లు S/o. రామయ్య
142	76-1B5	పట్టా	మెట్ట	0.49	0.1983	నాప పద్మమ్మ W/o. శ్రీనివాసులు
143	76-3B4	పట్టా	మెట్ట	0.12	0.0486	పోతుగుంట పెంచలయ్య S/o. నారయ్య
144	76-3B3	పట్టా	మెట్ట	0.17	0.0688	పోతుగుంట చిన్న పెంచలయ్య S/o. నారయ్య
145	76-3B6	పట్టా	మెట్ట	0.59	0.2388	పొన్నం వెంకటేశ్వర్లు S/o. రమణయ్య
146	76-3B5	పట్టా	మెట్ట	0.48	0.1943	పొన్నం నరసయ్య S/o. రమణయ్య
147	76-3B2	పట్టా	మెట్ట	0.18	0.0728	పోతుగుంట రవీంద్ర S/o. నారయ్య
148	76-1B6	పట్టా	మెట్ట	0.04	0.0162	కొమ్మి చిన సుబ్బయ్య S/o. వెంకటయ్య
149	76-3B1	పట్టా	మెట్ట	0.04	0.0162	
150	76-1B2	పట్టా	మెట్ట	0.21	0.0850	వడ్లమూడి రమణయ్య S/o. చెందయ్య
151	81-2C	పట్టా	మెట్ట	0.11	0.0445	మాదాల రవిబాబు S/o. పుల్లయ్య
152	81-2A	పట్టా	మెట్ట	0.74	0.2995	చెన్నుపాటి జయమ్మ W/o. రమణయ్య
153	81-2B	పట్టా	మెట్ట	0.45	0.1821	కమ్మ రత్నమ్మ W/o. పిచ్చయ్య
154	83-2B	పట్టా	మెట్ట	0.20	0.0809	కమ్మ రమేష్ S/o. చిన మస్తానయ్య
155	83-2C	పట్టా	మెట్ట	0.68	0.2752	వేమన శ్రీనివాసులు S/o. నరసయ్య
156	83-2A	పట్టా	మెట్ట	0.09	0.0364	కమ్మ సుబ్బమ్మ W/o. నరసాయిః
157	84-1B	పట్టా	మెట్ట	0.04	0.0162	కమ్మ నరసైః S/o. పెద్ద మాస్థానైః
158	84-1A	పట్టా	మెట్ట	0.28	0.1133	కమ్మ రమేష్ S/o. చిన మస్తానయ్య
159	88-1	పట్టా	మెట్ట	0.06	0.0243	నాగెళ్ల మస్తానయ్య S/o. చైనా పేరయ్య
160	89-2	పట్టా	మెట్ట	1.27	0.5140	కమ్మ నాగూరుబాబు S/o. పిచ్చయ్య

161	91-2	పట్టా	మెట్ట	1.17	0.4735	తలపనేని వెంకటేశ్వర్లు S/o. సోమయ్య
162	94-2	పట్టా	మెట్ట	1.55	0.6273	పోతుగుంట చిన్న పెంచలయ్య S/o. లింగయ్య
163	95-3B	పట్టా	మెట్ట	0.15	0.0607	వెల్లూరి పుల్లయ్య S/o. వెంగయ్య
164	96-2B	పట్టా	మెట్ట	0.34	0.1376	బొమ్మినేని శ్రీనివాసులు S/o. అంజయ్య
165	96-2A	పట్టా	మెట్ట	0.64	0.2590	బొమ్మినేని హనుమంత రావు S/o. అంజయ్య
166	97-2	పట్టా	మెట్ట	0.67	0.2711	బొమ్మినేని శ్రీనివాసులు S/o. అంజయ్య
167	99	ప్రభుత్వ	పోరంబోకు	0.19	0.0769	స్ట్రీమ్
గ్రామము : నాగులవెల్లటూరు						
168	208-1	పట్టా	మెట్ట	0.30	0.1214	నాగెళ్ల మధు S/o. మస్తానయ్య
169	268-2A	పట్టా	మెట్ట	0.29	0.1174	చావా తిలోత్తమ W/o. ఇంధుశేఖర్
170	268-2B	పట్టా	మెట్ట	0.79	0.3197	కొండపల్లి రత్నమ్మ W/o. మస్తానయ్య
171	268-2C	పట్టా	మెట్ట	0.27	0.1093	పారా రమణయ్య W/o. కృష్ణయ్య
172	268-2E	పట్టా	మెట్ట	0.49	0.1981	తాళ్లూరు మస్తానమ్మ W/o. పెద్ద రమణయ్య
173	272-2A	పట్టా	మెట్ట	1.40	0.5666	పోతుగుంట కృష్ణయ్య S/o. పెంచలయ్య
174	272-2B	పట్టా	మెట్ట	0.02	0.0081	ఇనుకుర్తి రామతులసమ్మ W/o. దాసయ్య
175	272-2C	పట్టా	మెట్ట	0.41	0.1659	పారా వీరయ్య S/o. యానాదయ్య
176	272-2D	పట్టా	మెట్ట	0.49	0.1983	దామినేని వెంకట రామయ్య S/o. వెంకటయ్య
177	273-2A	పట్టా	మెట్ట	0.16	0.0648	పోతుగుంట నారయ్య S/o. చంద్రయ్య
178	273-2B	పట్టా	మెట్ట	0.36	0.1457	పోతుగుంట జయమ్మ W/o. లింగయ్య
179	273-2C	పట్టా	మెట్ట	0.63	0.2550	మోదేపల్లి మాలకొండయ్య S/o. కొండయ్య
180	273-2D	పట్టా	మెట్ట	0.56	0.2266	తాళ్లపనేని కాంతమ్మ W/o. రామయ్య
181	273-2E	పట్టా	మెట్ట	0.04	0.0162	పోతుగుంట రవీంద్ర S/o. నారయ్య
182	273-2F	పట్టా	మెట్ట	0.15	0.0607	పోతుగుంట చిన్న పెంచలయ్య S/o. లింగయ్య
183	273-2G	పట్టా	మెట్ట	0.30	0.1214	పోతుగుంట పెంచలయ్య S/o. లింగయ్య
184	274-2	ప్రభుత్వ	పోరంబోకు	0.16	0.0648	ఛానెల్
185	275-2A	పట్టా	మెట్ట	0.50	0.2023	మోదేపల్లి మాలకొండయ్య S/o. కొండయ్య
186	275-2B	పట్టా	మెట్ట	0.01	0.0040	పోతుగుంట నారయ్య S/o. చంద్రయ్య
187	275-2C	పట్టా	మెట్ట	0.11	0.0445	పోతుగుంట శంకరయ్య S/o. చంద్రయ్య
188	275-2D	పట్టా	మెట్ట	0.25	0.1012	పోతుగుంట జయమ్మ W/o. లింగయ్య
189	275-2E	పట్టా	మెట్ట	0.41	0.1659	పోతుగుంట పెంచలయ్య S/o. చంద్రయ్య
190	275-2F	పట్టా	మెట్ట	0.31	0.1255	పోతుగుంట నరసింహులు S/o. నారయ్య
191	275-2G	పట్టా	మెట్ట	0.60	0.2428	పోతుగుంట చిన్న పెంచలయ్య S/o. లింగయ్య
192	275-2H	పట్టా	మెట్ట	0.09	0.0364	పోతుగుంట పెంచలయ్య S/o. లింగయ్య
193	278-2A	పట్టా	మెట్ట	0.09	0.0364	తాళ్లూరు ప్రభావతి W/o. పెంచలయ్య
194	278-2B	పట్టా	మెట్ట	0.88	0.3561	ముప్పసాని బాబు S/o. పెద్ద మస్తానయ్య
195	281-2	పట్టా	మెట్ట	0.26	0.1052	తాళ్లూరు రమణయ్య S/o. రామయ్య
196	282-1B1	పట్టా	మెట్ట	0.01	0.0040	పారా రమణయ్య S/o. కృష్ణయ్య
197	282-1B2	పట్టా	మెట్ట	0.69	0.2792	కొండపల్లి పెద్ద మస్తానయ్య S/o. రామకృష్ణయ్య
198	282-1B3	పట్టా	మెట్ట	0.34	0.1376	కొండపల్లి రత్నమ్మ W/o. మస్తానయ్య
199	282-2A	పట్టా	మెట్ట	0.40	0.1619	తాళ్లూరు పెంచలయ్య S/o. రోశయ్య
200	283-2A	పట్టా	మెట్ట	0.70	0.2833	1.తాళ్లూరు చిన్న రమణయ్య S/o. వెంకట రామయ్య, 2.తాళ్లూరు వెంకట సుబ్బయ్య S/o. వెంకట రామయ్య, 3.తాళ్లూరు మస్తానమ్మ W/o. పెద్ద రమణయ్య
201	283-2B	పట్టా	మెట్ట	0.71	0.2873	తాళ్లూరు సుజాత W/o. రమణయ్య
202	283-2C	పట్టా	మెట్ట	0.51	0.2064	దామినేని సుబ్బరామయ్య S/o. సుబ్బయ్య
203	283-2D	పట్టా	మెట్ట	0.11	0.0443	దామినేని అనూష W/o. మురళీ మోహన్
204	286-2	పట్టా	మెట్ట	0.60	0.2428	నూతేటి కాశీ విశ్వనాథ్ S/o. వెంకటయ్య
205	287-2A	పట్టా	మెట్ట	0.13	0.0526	వేలూరు రంగయ్య S/o. వెంకట రామయ్య
206	287-2B	పట్టా	మెట్ట	0.87	0.3521	కర్ణం సులోచన W/o. నరసయ్య
207	292-2A	పట్టా	మెట్ట	0.86	0.3480	షేక్ మస్తాన్ S/o. మస్తాన్, షేక్ మౌలాలి S/o. మస్తాన్
208	292-2B	పట్టా	మెట్ట	0.44	0.1781	కూచి దశరధ రామయ్య S/o. శేషయ్య
209	293-1B	పట్టా	మెట్ట	0.04	0.0162	వేలూరు అనిల్ S/o. వెంగయ్య
210	293-1C	పట్టా	మెట్ట	0.91	0.3681	కొర్రపాటి రాజేశ్వరి S/o. బాల సుబ్బయ్య
211	293-2B	ప్రభుత్వ	మెట్ట	0.50	0.2023	AW భూమి
212	411-2	పట్టా	మెట్ట	0.03	0.0121	వేలూరు రామలక్ష్మమ్మ S/o. రామయ్యః
213	419-2A	పట్టా	మెట్ట	1.28	0.5180	కూచి సుకన్య W/o. కృష్ణయ్య
214	419-2B	పట్టా	మెట్ట	0.56	0.2266	తాళ్లపనేని విజయలక్ష్మి W/o. రాజశేఖర్
215	421-2A	పట్టా	మెట్ట	0.07	0.0283	ఇనుకుర్తి వెంకటేశ్వర్లు S/o. లక్ష్మయ్య
216	421-2B	పట్టా	మెట్ట	0.57	0.2307	కొర్రకూటి జ్యోతి W/o. నారాయణ
217	421-2C	పట్టా	మెట్ట	1.00	0.4047	ఇనుకుర్తి వెంకటేశ్వర్లు S/o. లక్ష్మయ్య
218	421-2D	పట్టా	మెట్ట	0.14	0.0567	కూచి సుకన్య W/o. కృష్ణయ్య
219	422-2A	పట్టా	మెట్ట	0.81	0.3278	కర్ణం వెంకట రామయ్య S/o. నరసయ్య
220	422-2B	పట్టా	మెట్ట	0.71	0.2873	కర్ణం మధుసూధన్ S/o. నరసయ్య
221	422-2C	పట్టా	మెట్ట	0.38	0.1538	కొర్రకూటి జ్యోతి W/o. నారాయణ
222	423-2A	పట్టా	మెట్ట	0.46	0.1862	కూచి కృష్ణ S/o. కేశవులు
223	423-2B	పట్టా	మెట్ట	1.14	0.4614	కూచి చంద్రమౌళి S/o. కేశవులు
224	423-2C	పట్టా	మెట్ట	0.04	0.0162	వేలూరు మోహన్ S/o. రామయ్య
225	423-2D	పట్టా	మెట్ట	1.71	0.6920	వేలూరు మోహన్ S/o. రామయ్య
226	423-2E	పట్టా	మెట్ట	0.06	0.0243	వేలూరు విజయమ్మ W/o. రాధా కృష్ణ
227	423-2F	పట్టా	మెట్ట	0.23	0.0931	కర్ణం వెంకట రామయ్య S/o. నరసయ్య
228	429-2A	పట్టా	మెట్ట	0.27	0.1093	నూతేటి వెంకట కిరణ్ S/o. రంగయ్య
229	429-2B	పట్టా	మెట్ట	0.43	0.1740	కొర్రకూటి జయరామయ్య S/o. పెంచలయ్య
230	430-2A	పట్టా	మెట్ట	1.28	0.5180	వేలూరు మాదవి W/o. వాసు
231	430-2B	పట్టా	మెట్ట	0.60	0.2428	నూతేటి మహాలక్ష్మమ్మ W/o. రంగయ్య
232	440-2B	పట్టా	మెట్ట	0.18	0.0728	కొమ్మి రఘు రామయ్య S/o. రామ చంద్రయ్య
233	441-2A	పట్టా	మెట్ట	2.02	0.8175	వేలూరు మాధవి W/o. వాసు
234	441-2B	పట్టా	మెట్ట	0.19	0.0769	నూతేటి కృష్ణ మోహన్ S/o. రామయ్య
235	441-2C	ప్రభుత్వ	మెట్ట	0.22	0.0890	కాలువ
236	441-2D	పట్టా	మెట్ట	0.05	0.0202	మాదాల కొండయ్య S/o. మాలకొండయ్య
237	446-2A	ప్రభుత్వ	మెట్ట	0.05	0.0202	కాలువ
238	446-2B	పట్టా	మెట్ట	1.29	0.5221	కూచి చంద్రమౌళి S/o. కేశవులు
239	446-2C	పట్టా	మెట్ట	0.68	0.2752	బెల్లంకొండ బాబు S/o. కృష్ణయ్య
240	446-2D	పట్టా	మెట్ట	0.59	0.2388	ఇనుకుర్తి యశోదమ్మ W/o. వెంకట శేషయ్య
241	446-2E	పట్టా	మెట్ట	0.05	0.0202	ఇనుకుర్తి వెంకటేశ్వర్లు S/o. లక్ష్మయ్య
242	446-2F	పట్టా	మెట్ట	1.30	0.5261	ఇనుకుర్తి వేమయ్య S/o. రామయ్య
243	446-2G	పట్టా	మెట్ట	1.34	0.5423	గుత్తా సుజాత W/o. రమణయ్య
244	447-2A	పట్టా	మెట్ట	0.46	0.1862	కొర్రకూటి వెంకటపతి S/o. వెంకట రమణయ్య
245	447-2B	పట్టా	మెట్ట	0.80	0.3238	నూతేటి పద్మమ్మ W/o. వెంకటయ్య
246	448-2A	ప్రభుత్వ	మెట్ట	0.08	0.0324	కాలువ
247	448-2B	పట్టా	మెట్ట	0.70	0.2833	వేలూరు బలరామయ్య S/o. నారాయణ
248	449-2A	ప్రభుత్వ	మెట్ట	0.23	0.0931	కాలువ

(మిగతా 9వ పేజీలో)

త్రిపురలో దాడులను నివారించండి

ఎన్నికల కమిషన్‌కు ఏచూరి డిమాండ్

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

ఎన్నికల సంఘం ఇచ్చిన హామీకి విరుద్ధంగా త్రిపురలో నిరంతరం సిపిఎం కార్యకర్తలు, కార్యాలయాలు, ప్రతిపక్ష పార్టీలపై దాడులు జరుగుతున్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ఎన్నికల కమిషన్ పూర్తిస్థాయి బృందం రాష్ట్ర పర్యటన నుంచి తిరిగి వచ్చిన కొద్దిసేపటికే ప్రతిపక్ష పార్టీలపై దాడి జరిగిందని పేర్కొన్నారు. గురువారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌ను సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యుడు నీలోత్పల్ బసు, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు మురళీధరన్ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ "త్రిపురలో వారం రోజుల్లోనే తొమ్మిది దాడులు జరిగాయి. పోలీసు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎన్నికల సంఘం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు" అని విమర్శించారు.

"జనవరి 12న గోమతి జిల్లాలోని ఉదయ్‌పూర్ డాక్ బంగ్లా రోడ్డులో నాలుగు ఇళ్లపై దాడి చేసి దోపిడి చేశారు. అందులో ఉన్నవారిని కొట్టారు. 14న ఉదయ్‌పూర్‌లోని మాతాబరిలో సిపిఎం స్థానిక కమిటీ కార్యాలయాన్ని తగలబెట్టారు. 15న దక్షిణ త్రిపురలోని సందీర్‌బజార్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీమంత డేపై దాడి చేసి తలపై తీవ్రంగా గాయపర్చారు. 18న దక్షిణ త్రిపురలోని బర్పథారిలో సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న ఐదుగురు సిపిఎం కార్యకర్తలపై దాడి చేశారు. అదే రోజు బిలోనియాలో సిపిఎం ఎమ్మెల్యే సుధాందాస్, పశ్చిమ త్రిపురలోని ఎస్ఎన్ కాలనీలో మాజీ మంత్రి మాణిక్ డే సమావేశాలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. 18న కాంగ్రెస్ నేత సుశాంత చౌదరి నేతృత్వంలోని బృందం అజోయ్ కుమార్ హాజరైన సమావేశంపై దాడి జరిగింది. టిప్రా కార్యకర్త ప్రంజిత్ నమ్సుద్ర కమల్‌పూర్ దలైలో హత్యకు గురయ్యాడు. 19న పశ్చిమ త్రిపురలోని మలై నగర్‌లో సిపిఎం కార్యాలయాన్ని కూల్చివేశారు" అని అన్నారు. దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అట్టుడుకుతున్న ఫ్రాన్స్

- పింఛను నిబంధనల్లో మార్పుపై కార్మిక లోకం ఆగ్రహం
- దేశవ్యాప్తంగా సమ్మెలు, నిరసనలు, ఆందోళనలు

పారిస్ : పింఛను నిబంధనల్లో ప్రతిపాదిత మార్పులపై ఫ్రెంచి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదవీ విరమణ వయసును పెంచడం వంటి ప్రతిపాదనలు ఇందులో వున్నాయి. వీటిపై కార్మికులు మండిపడుతూ, హైస్పీడ్ రైళ్లను నిలిపివేశారు, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించారు. గురువారం దేశవ్యాప్తంగా సమ్మెలకు, నిరసనలకు దిగారు. వేలాదిమంది కార్మికులు వీధుల్లోకి వచ్చారు. అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రతిపాదించిన మార్పుల వల్ల ఇప్పటివరకు 62గా వున్న పదవీ విరమణ వయసును 64కి పెరుగుతుంది. వృద్ధుల జనాభా పెరుగుతున్నందున, మరోపక్క ఆయుర్దాయం కూడా పెరుగుతున్నందున వ్యవస్థను ఒడిదుడుకుల్లేకుండా వుంచడానికి ఈ సంస్కరణలు అవసరమని మాక్రాన్ ప్రభుత్వం వాదిస్తోంది. పెన్షన్ నిబంధనల్లో మార్పు వల్ల ఎన్నాళ్లగానో పోరాడి సాధించుకున్న హక్కులకు భంగం వాటిల్లుతుందని కార్మికసంఘాలు విమర్శిస్తున్నాయి. కావాలంటే సంపన్నులపై పన్ను విధించాలని ప్రతిపాదిస్తున్నాయి. మెజారిటీ ప్రజలు ఈ సంస్కరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడైంది. గురువారం దేశవ్యాప్తంగా 200కి పైగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సంస్కరణలు అన్యాయంగా వున్నాయంటూ శాంతియుతంగా వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేయాల్సిందిగా పిలుపిచ్చినట్లు సిఎఫ్ఇటి యూనియన్ అధ్యక్షుడు తెలిపారు. సంస్కరణలను వ్యతిరేకిస్తున్న పోలీసు యూనియన్లు కూడా ఆందోళనల్లో పాల్గొన్నాయి.

ఫ్రాన్స్‌లో ఆందోళన చేస్తున్న కార్మికులు

(8వ పేజీ తరువాయి)

249	449-2B	పట్టా	మెట్ట	0.05	0.0202	కూచి నారాయణ S/o. నరసయ్య	
250	449-2C	పట్టా	మెట్ట	0.13	0.0526	కూచి కేశవులు S/o. నరసయ్య	
251	449-2D	పట్టా	మెట్ట	0.30	0.1214	కూచి రమణయ్య S/o. నరసయ్య	
252	449-2E	పట్టా	మెట్ట	0.43	0.1740	కూచి సుందరయ్య S/o. నరసయ్య	
253	532-2A	పట్టా	మెట్ట	0.03	0.0121	బెల్లంకొండ కృష్ణయ్య S/o. వెంకటయ్య	
254	532-2B	పట్టా	మెట్ట	1.33	0.5382	చావా వెంకటయ్య S/o. నరసయ్య, చావా రామయ్య S/o. నరసయ్య	
255	641-1B	ప్రభుత్వ	మెట్ట	0.50	0.2023	బోయిన చిన్న అంకయ్య S/o. పెద్ద అనకయ్య	
256	641-2B1	ప్రభుత్వ	మెట్ట	0.22	0.0890	కూచి ప్రసాద్ S/o. కేశవులు	
257	641-2B2	ప్రభుత్వ	మెట్ట	0.94	0.3804	బోయిన చిన్న అంకయ్య S/o. పెద్ద అనకయ్య	
258	644-1	ప్రభుత్వ	పోరంబోకు	0.13	0.0526	డొంక	
259	645-1A1	ప్రభుత్వ	మెట్ట	0.19	0.0769	మెండెం నారాయణమ్మ W/o. పెంచల నరసయ్య	
260	645-1A2	ప్రభుత్వ	మెట్ట	0.03	0.0121	మారెళ్ళ పెద్ద పెంచలయ్య S/o. పెంచలయ్య	
261	645-5A	ప్రభుత్వ	మెట్ట	0.01	0.0040	మారెళ్ళ పెద్ద పెంచలయ్య S/o. పెంచలయ్య	
262	646-1	ప్రభుత్వ	మెట్ట	0.05	0.0202	AW భూమి	
263	647-1B	ప్రభుత్వ	మెట్ట	3.30	1.3355	AW భూమి	
264	647-3B	ప్రభుత్వ	మెట్ట	0.08	0.0324	AW భూమి	
265	649-2	ప్రభుత్వ	మెట్ట	0.18	0.0728	AW భూమి	
266	650-1A	ప్రభుత్వ	మెట్ట	0.10	0.0405	AW భూమి	
267	650-2A	ప్రభుత్వ	మెట్ట	0.21	0.0850	ఈంద్రపు అరుణ, గోతం శాంతమ్మ W/o. కొప్పాల సుబ్బయ్య	
268	650-3B1	ప్రభుత్వ	మెట్ట	0.51	0.2064	ఈంద్రపు అంకమ్మ W/o.పెంచలయ్య	
269	650-3B2	ప్రభుత్వ	మెట్ట	0.43	0.1740	ఈంద్రపు అంకమ్మ W/o. పెంచలయ్య	
270	650-3B3	ప్రభుత్వ	మెట్ట	0.28	0.1133	కొప్పల ధనమ్మ W/o. అంకయ్య	
271	650-3B4	ప్రభుత్వ	మెట్ట	0.24	0.0971	కొప్పల ధనమ్మ W/o. అంకయ్య	
272	650-4A	ప్రభుత్వ	మెట్ట	0.18	0.0728	కొప్పల ధనమ్మ W/o. అంకయ్య	
273	650-5B1	ప్రభుత్వ	మెట్ట	0.07	0.0283	ఈంద్రపు అరుణ, గోతం శాంతమ్మ W/o. కొప్పాల సుబ్బయ్య	
274	650-5B2	ప్రభుత్వ	మెట్ట	0.37	0.1497	జ్యోతి జయమ్మ W/o. చిన్నయ్య	
275	652-2	ప్రభుత్వ	మెట్ట	0.10	0.0405	AW భూమి	
276	681-2A	పట్టా	మెట్ట	0.27	0.1093	పెమ్మసాని వెంకటేశ్వర్లు S/o. రంగయ్య	
277	681-2B	పట్టా	మెట్ట	1.36	0.5504	పెమ్మసాని మాలకొండయ్య S/o. వెంకటస్వామి	
278	681-2C	పట్టా	మెట్ట	0.69	0.2792	పెమ్మసాని ధనమ్మ W/o. వెంకటేశ్వర్లు	
279	265-2A	పట్టా	మెట్ట	0.77	0.3116	తేళ్ల ఉమామహేశ్వరి W/o.పెంచలరెడ్	
గ్రామము : ఏటూరు							
280	265-2B	పట్టా	మెట్ట	0.06	0.0243	తేళ్ల ఉమామహేశ్వరి W/o.పెంచలరెడ్డి	
281	265-2C	పట్టా	మెట్ట	0.82	0.3318	తేళ్ల రామిరెడ్డి S/o. చిన నరసారెడ్డి	
282	265-2D	పట్టా	మెట్ట	0.80	0.3217	తేళ్ల రమణారెడ్డి S/o. పెంచలరెడ్డి	
283	301/A-2	ప్రభుత్వ	చుక్కల	0.22	0.0890	AW	
284	308/A-1B	పట్టా	మెట్ట	0.33	0.1335	కడియాల రమేష్ బాబు S/o. నాగయ్య	
285	308/A-2B	పట్టా	మెట్ట	0.50	0.2023	కడియాల రమేష్ బాబు S/o. నాగయ్య	
286	308/A-1C	ప్రభుత్వ	పోరంబోకు	0.01	0.0040	రోడ్డు	
287	308/A-1D	పట్టా	మెట్ట	0.01	0.0040	పొడమేకల నాగవిజయ్ కుమార్ S/o. శ్రీహరి	
288	308/B-1	ప్రభుత్వ	పోరంబోకు	1.78	0.7204	రోడ్డు	
289	309/A-2	పట్టా	మెట్ట	1.74	0.7042	రాచపూడి రామలింగయ్య S/o. ఏదయ్య	
290	309/B	ప్రభుత్వ	పోరంబోకు	2.20	0.8903	త్రోవ	
291	627/A-2/A1 B1	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.55	0.2226	షేక్ మగ్బుల్ W/o. బాషా	
292	627/A-2/A2 B2	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.05	0.0202	మంచు బాబు S/o. పాపా నాయుడు	
293	629/C-1B1	పట్టా	మెట్ట	0.81	0.3278	ఇంద్రసీన రెడ్డి S/o. భగవాన్ లేఅవుట్ ప్లాట్లు	
294	629/C-1B2	పట్టా	మెట్ట	1.22	0.4937	గుడారి నారయ్య నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న రీజెన్సీ ఫారమ్‌లు ప్రై.లి	
295	629/C-1B3	పట్టా	మెట్ట	0.17	0.0688	ఆముదం సూర్యనారాయణ రెడ్డి S/o. సుబ్బారెడ్డి	
296	629/C-1B4	పట్టా	మెట్ట	0.22	0.0890	నెట్టెం నాగరత్నమ్మ W/o. రాఘవేంద్ర	
297	629/C-3B	పట్టా	మెట్ట	0.08	0.0320	గుడారి నారయ్య నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న రీజెన్సీ ఫారమ్‌లు ప్రై.లి	
298	634-2B	పట్టా	మెట్ట	3.05	1.2343	గుడారి నారయ్య నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న రీజెన్సీ ఫారమ్‌లు ప్రై.లి	
299	636/A-1B	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	3.01	1.2181	ఆవుల సుబ్బరత్నమ్మ W/o. లక్ష్మీనారాయణ	
300	636/A-2B	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.70	0.2833	ఆవుల రాంబాబు S/o. పెంచలయ్య	
301	636/B-2	ప్రభుత్వ	రోడ్డు	0.94	0.3804	రోడ్డు	
302	636/C-2B	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.07	0.0283	మాదాల మాలిని W/o. శోభన్‌బాబు	
303	681	ప్రభుత్వ	పోరంబోకు	3.90	1.5783	రోడ్డు	
304	724-1A	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.11	0.0445	AW	
305	724-4A	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	1.32	0.5342	AW	
306	724-2A	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.13	0.0526	కొండపల్లి పెంచలయ్య	
307	724-6	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	0.55	0.2226	AW	
308	726-2	ప్రభుత్వ	చుక్కల భూమి (మెట్ట)	3.21	1.2991	AW	
			మొత్తం	153.40	62.0771		

కాంపిటెంట్ అథారిటీ,
భూ-సేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆత్మకూర్

ప్రభుత్వ భూములు ఖాళీ చేయాలన్న ఆదేశాలపై

భగ్గుమన్న కాశ్మీర్ ప్రజలు

అనంత్‌నాగ్‌లో భారీ ఆందోళన

శ్రీనగర్ : ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారు వెంటనే వెంటనే ఖాళీ చేయాలన్న జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలపై జమ్ముకాశ్మీర్ అంతటా ఆందోళనలు జరుగుతున్నాయి. అనంత్‌నాగ్ జిల్లా లార్నూ-కొకెర్నాగ్ ప్రాంతంలో గురువారం భారీ ఎత్తున ప్రజలు నిరసన తెలిపారు. ప్రభుత్వ భూములను ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని, లేకపోతే కఠిన చర్యలను ఎదుర్కోవాలని ఈ నెల 4న జమ్ముకాశ్మీర్ గవర్నర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4న జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు జరుగుతున్నా, గురువారం తొలిసారిగా అనంత్‌నాగ్ జిల్లాలో భారీ స్థాయిలో ఆందోళన నిర్వహించారు. లార్నూలోని బిధార్డ్‌లో భారీ సంఖ్యలో ఆందోళనకు దిగిన ప్రజలు ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ స్థానిక అధికారులకు మెమొరాండం సమ ర్పించారు. 'ప్రభుత్వ ఆదేశాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తు న్నాయి. ఈ నిర్ణయం ప్రజలను ఇళ్లు లేని వారిగానూ, భూమిలేని వారిగానూ చేస్తుంది. ప్రభుత్వ భూముల్లో ఇళు కట్టుకుని, వ్యవసా యం చేస్తూ ప్రజలు జీవిస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) కింద ఈ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నారు' అని స్థానిక ఉద్యమకారుడు చౌదరి హరూన్ ఖతన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు లు జమ్ముకాశ్మీర్‌లోని ప్రజలందర్నీ ఆందోళనకు గురి చేస్తున్నా యని, పేద ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ప్రభు త్వం పునరాలోచించి, ఈ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వెస్ట్ బ్యాంక్‌లో టీచర్ కాల్చివేత

ఇజ్రాయిల్ సైన్యం ఘాతుకం

రమల్లా (వెస్ట్ బ్యాంక్) : పాలస్తీనాలో ఇజ్రాయిల్ సైన్యం హింసాకాండా కొనసాగుతూనే ఉంది. వెస్ట్‌బ్యాంక్‌లో గురువారం తెల్లవారుజామున ఒక పాలస్తీనా టీచర్‌ను, ఒక పోరాట యోధుడ్ని ఇజ్రాయిల్ సైన్యం కాల్చి చంపింది. ఈ విషయాన్ని పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఉత్తర వెస్ట్‌బ్యాంక్‌లోని జెనిన్ శరణార్థి శిబిరం వద్ద ఈ ఇద్దర్నీ ఇజ్రాయిల్ సైన్యం కాల్చిచంపింది. మృతుల్ని 57 ఏళ్ల జావెద్ బావాఖ్నా, 28 ఏళ్ల అధమ్ జబరిన్‌గా పాలస్తీనా ఆరోగ్య శాఖ గుర్తించింది. బావాఖ్నా సెకండరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నారని పాలస్తీనా అధికారిక మీడియా తెలిపింది. ముందుగా సైన్యం కాల్పుల్లో గాయపడిన పోరాట యోధుడు జబరిన్‌కు రక్షించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో బావాఖ్నును ఇజ్రాయిల్ సైన్యం కాల్చి చంపిందని మీడియా సంస్థ వెల్లడించింది. ఈ ఘటనతో ఈ కొత్త సంవత్సరం 2023 ప్రారంభంలోనే 17 మంది పాలస్తీనీయులు ఇజ్రాయిల్ సైన్యం చేతిలో ప్రాణాలు కోల్పోయారు. 2022లో 150 మంది పాలస్తీనీయుల్ని ఇజ్రాయిల్ సైన్యం కాల్చి చంపింది.

విశాఖలో విషాదం

ఒకే కుటుంబంలో ముగ్గురు అనుమానాస్పద స్థితిలో మృతి

ప్రజాశక్తి- కంచరపాలెం (విశాఖపట్నం)

తండ్రి, ఇద్దరు కుమార్తెలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన విశాఖ నగరంలోని కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం వెలుగుచూసింది. కుమార్తెలను తండ్రే హత్య చేసి, ఆ తర్వాత ఆయనా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకొని ఉంటారని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు భావిస్తున్నారు. వారి కథనం ప్రకారం... కంచరపాలెం లోని పాత రామారావు ఆస్పత్రి సమీపంలోగల గంగన్న నగర్‌లో పిల్లా దుర్గ ఆంజనేయ ప్రసాద్ (40) తన కుమార్తెలు బిందు మాధవి (14), భార్గవి (13)లతో నివాసం ఉంటున్నాడు. 2013లో ప్రసాద్ భార్య నాగమణి మృతి చెందారు. దీంతో, కుమార్తెలిద్దరితో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. కొంతకాలం ఆటో నడిపి కుటుంబాన్ని నెట్టుకు వచ్చిన ఆయన ఇటీవల ఖాళీగా ఉంటున్నారు. ప్రసాద్ ఇంటికి ఆయన తల్లి అనసూయ గురువారం సాయంత్రం వచ్చారు. ఇంటి తలుపులను ఎంత కొట్టినా తీయకపోవడంతో తన కుమారుడి సెల్‌ఫోన్‌కి కాల్ చేశారు. ఫోన్ ఎత్తకపోవడంతో స్థానికులకు ఈ విషయాన్ని ఆమె చెప్పారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూశారు. కుమార్తెలిద్దరూ నేలపై చనిపోయి ఉన్నారు. ప్రసాద్ ఫ్యాన్ హుక్కుకు ఉరేసుకుని ఉన్నారు. ఎసిపి అన్నెపు నరసింహమూర్తి, సిఐ ఎస్.విజయకుమార్, ఎస్ఐ రవి కిషోర్ అక్కడకు చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

కుమార్తెలిద్దరినీ చంపేసి ఆ తర్వాత ప్రసాద్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఇందుకు ఆర్థిక ఇబ్బందులే కారణమా? ఇంకేమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు.

అయ్యన్నపాత్రుడిపై చర్యలు తీసుకోవాలి

ఎపి పోలీసు అధికారుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'నేను హోం మంత్రినైతే...' అంటూ పోలీసులనుద్దేశించి అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. గతంలో మంత్రిగా పనిచేసిన అయ్యన్న ఇలా మాట్లాడటం తగదని పేర్కొంది. ప్రజాస్వామ్యంలో ఉంటూ, పోలీసుల మనోభావాలు దెబ్బతినే విధంగా, బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని పేర్కొంది.

అంబటి రాజీనామా చేయాలి: జనసేన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంత్రి అంబటి రాంబాబుపై పోలీసు కేసు నమోదు అయినందున ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి విచారణకు సహకరించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లాటరీ టికెట్ల పేరుతో జరిగిన అవినీతి అక్రమాలపై తాము దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించి కోర్టు ఇచ్చిన ఆదేశాలతో సత్తెనపల్లి పోలీసులు మంత్రి అంబటిపై కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. ఈ కేసుపై మంత్రి అంబటి స్పష్టమైన సమాధానం ఇంత వరకు ఇవ్వలేదన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఎన్ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ (ఎన్ఎంయు) కోరింది. ఈ మేరకు ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షకార్య దర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావులు గురువారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 2022 నుండి రావాల్సిన అలవెన్స్‌లు, ఓటిలను చెల్లించాలని కోరారు. వేతనాలతోపాటే వాటిని చెల్లించాలని కోరారు. 2020 జనవరిలో పదోన్న తులు పొందిన 2,086 మంది ఉద్యోగులకు పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్యాడర్ స్ట్రెంత్ పేరుతో బదిలీల ప్రక్రియను నిలిపివేయడం తగదని తక్షణం ఆర్‌టిసిలో బదిలీల ప్రక్రియను చేపట్టాలని కోరారు.

సవాళ్లను ఎదురొడ్డి పోరాడుదాం

- ఐద్వా అఖిల భారత అధ్యక్షులు పికె.శ్రీమతి

శ్యామల్ చక్రవర్తి నగర్ నుంచి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

'దేశంలో నేడు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. కులం, మతం, ప్రాంతం, భాష పేర్లతో ప్రజలను విడగొట్టి పాలకులు రాజకీయ లబ్ధి పొందుతున్నారు. దీన్ని తిప్పికొట్టాలి. పాలకుల నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదురొడ్డి పోరాడుదాం' అని ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్ అసోసియేషన్(ఐద్వా) అఖిలభారత అధ్యక్షులు పికె.శ్రీమతి పిలుపునిచ్చారు. శ్యామల్ చక్రవర్తి నగర్(బెంగుళూరు)లోని రంజనానిరులా, రఘునాథ్ సింగ్ వేదిక మీద జరుగుతున్న సిఐటియు అఖిల భారత 17వ మహాసభలో గురువారం ఆమె సౌహార్ద్ర సందేశాన్ని ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక పోరాటాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ మనువాదాన్ని ప్రజల్లోకి జొప్పిస్తున్నాయని విమర్శించారు. మహిళలపై దాడులు తీవ్రమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమానత్వం కోసం పోరాడుతున్నామన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా, సిఐటియు ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పారు.

మహాసభ ప్రాంగణంలో ఎగ్జిబిషన్

- ప్రారంభించిన కె.హేమలత, తపన్‌సేన్

బెంగుళూరులోని శ్యామల్ చక్రవర్తి నగర్‌లోని సిఐటియు అఖిల భారత మహాసభల ప్రాంగణం వెలుపల ఎగ్జిబిషన్‌ను సిఐటియు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్‌సేన్ గురువారం ప్రారంభించారు. హిట్లర్ నియంతృత్వం, ఆనాటి ప్రజల దుర్భర జీవితాలను కళ్లకు కట్టినట్టు చూపేలా ఫొటో ఎగ్జిబిషన్‌ను సుదీశ్ ఏర్పాటు చేశారు. ఆ ఫొటో ఎగ్జిబిషన్‌ను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభన్ ప్రారంభించారు. మళయాళ, కన్నడ, నవతెలంగాణ పుస్తక ప్రదర్శనలను తపన్‌సేన్, కె.హేమలత, సిఐటియు కర్నాటక అధ్యక్షులు వరలక్ష్మి, ఉమేశ్, తదితరులు ప్రారంభించారు. కన్నడ భాషలో ఏర్పాటు చేసిన కేరళ, త్రిపుర, కర్ణాటక రాష్ట్రాల్లో వామపక్షాలు బలపడిన తీరును వివరించారు. త్రిపురలో వామపక్ష ప్రభుత్వం ఉన్న సమయంలో ట్రైబల్స్ అభివృద్ధి కోసం, అక్షరాస్యత పెంచేందుకు చేసిన కృషిని తెలిపేలా ఏర్పాటు చేశారు. నవతెలంగాణ బుక్‌హౌజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనశాలలో తపన్‌సేన్, కె.హేమలత కలియతిరిగారు. పుస్తకాలను పరిశీలించారు. ఎగ్జిబిషన్‌ను మహాసభ ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు.

'ఐక్యతా ర్యాలీ'ని జయప్రదం చేయండి

- సిఐటియు మహాసభ పిలుపు

ఢిల్లీలో ఏప్రిల్ 5వ తేదీన తలపెట్టిన కార్మిక, కర్షక ఐక్యతా ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు అఖిలభారత మహాసభ పిలుపునిచ్చింది. ఈ మేరకు సిఐటియు కార్యదర్శి ఎ.ఆర్ సింధూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ప్రతినిధులు హర్షధ్వానాల మధ్య గురువారం ఆమోదించారు. తీర్మానం ప్రవేశపెడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామిక హక్కులపై దాడులు తీవ్రతరం అయ్యాయని చెప్పారు. మహిళలపై అణచివేత పెరిగిపోతోందన్నారు. మరోవైపు మతోన్మాదం కూడా పెరుగుతోందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. సేవ్ ఇండియా..సేవ్ పీపుల్.. రీచ్ టూ అన్‌రీచ్.. ఐక్యతాపోరాటం' నినాదాలతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ తీర్మానాన్ని బలపరిచిన మరో జాతీయ కార్యదర్శి చుక్కరాములు మాట్లాడుతూ.. చలో ఢిల్లీ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో కృషి జరగాలని కోరారు. ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. వర్కింగ్ క్లాస్‌ను చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదంలో సిఐటియుతో పాటు ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ కూడా కీలక పాత్ర పోషించాలని కోరారు.

మేరీల్యాండ్ ఎల్‌జిగా ఇండో అమెరికన్

అన్నాపోలిస్ : భారత్‌కు చెందిన అరుణా మిల్లర్ (58) మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన మొదటి ఇండియన్ -అమెరికన్‌గా చరిత్ర సృష్టించారు. మేరీల్యాండ్ 10వ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బుధవారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఈ గెలుపును తన కుటుంబానికి అంకితమిస్తున్నట్లు ప్రారంభ ప్రసంగంలో ఆమె పేర్కొన్నారు. మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె తండ్రి 1960లో విద్యార్థిగా అమెరికాకు వచ్చిన అనంతరం 1972లో కుటుంబంతో సహా అమెరికాలో స్థిరపడ్డారు.

ఆశిష్‌మిశ్రా బెయిల్‌పై తీర్పు రిజర్వ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లఖింపూర్ ఖేరీ హింస కేసులో నిందితుల్లో ఒకరైన కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ పిటిషన్‌ను గురువారం న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జెకె మహేశ్వరిలతో కూడిన ధర్మాసనం విచారిం చింది. ఉత్తరప్రదేశ్ అదనపు అడ్వకేట్ జనరల్ గరిమా ప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఇది తీవ్రమైన, ఘోరమైన, దారుణమైన, క్రూర మైన నేరమని అన్నారు. 8మంది మరణానికి కారణమైన వ్యక్తికి బెయిల్ ఇస్తే సమాజంలోకి తప్పుడు సంకేతం వెళ్తుందని అన్నారు. ఘోరమైన నేరానికి సంబంధించి రెండు వెర్షన్లు ఉన్నా యని, ఏ వెర్షన్‌పైనా వ్యాఖ్యానించలేమని అత్యున్నత న్యాయ స్థానం పేర్కొంది. ఈ కేసు విచారణ ముగియడానికి ఐదేళ్లు పట్టవచ్చని, నిందితులకు నిరవధిక కారాగారవాసం ఉండదని ధర్మాసనం పేర్కొంది.

వలంటీర్ వ్యవస్థపై దుష్ప్రచారం తగదు

మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పరిపాలనను, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగి టకు చేర్చేలా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థపై టిడిపి అధినేత చంద్రబాబు దుష్ప్రచారం చేయడం తగదని రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వెంకట వేణుగోపాల కృష్ణ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో లబ్దిదారులను నిలువుదోపిడి చేసేవారని ఆరోపించారు. ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పెన్షన్‌ను అందించే ప్రభుత్వం తమదేనని అన్నారు. వలంటీర్లపై దుష్ప్ర చారం చేయడం తగదన్నారు. చంద్రబాబుకు 2011 నుండి జగన్ ఫోబియా పట్టుకుందని అందుకే ప్రతి అంశానికి లింక్ కలిపి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

మీకోసం

బొంబాయి రవ్వ హల్వా మరింత రుచిగా ఉండాలంటే ఒక టేబుల్ స్పూన్ శెనగ పిండిని కలుపుకోవాలి.

జీవన సౌరభం

ఒక దారి మూసుకుపోయినప్పుడు తప్పకుండా మరోదారి తెరిచి ఉంటుంది. దాన్ని గుర్తించడమే విజయానికి మార్గం.

వివక్షను ఎదుర్కొని..
వైద్యునిగా నిలిచి ...

పిల్లలూ, డాక్టర్ డేనియల్ హాల్ విలియమ్స్ విశ్వ విఖ్యాత వైద్యుడు. అత్యంత దారిద్ర్య పరిస్థితుల్లో కష్టపడి చదివాడు. వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడు. ఆయన గురించి తెలుసుకుందామా!

డేనియల్ హాల్ విలియమ్స్ 1856లో అమెరికాలో పెన్సిల్వేనియాలో జన్మించారు. అప్పటికి అమెరికాలోని ఆఫ్రికన్లు బానిసలుగా ఉండేవారు. విలియమ్స్ తండ్రి బార్బర్ షాపు నడిపేవాడు. తండ్రి కటింగ్, షేవింగ్ చేస్తూ వుంటే చూస్తూ వుండడం భలే సరదాగా ఉండేది! తన 11 ఏళ్ల వయస్సులో తండ్రి చనిపోయాడు. దాంతో కుటుంబ బాధ్యత విలియమ్స్‌పై పడింది. బాల్టిమోర్ వెళ్లి చెప్పల తయారీ షాపులో పనిచేశాడు. కొంతకాలానికి సొంతూరు వచ్చి ఒక బార్బర్ షాపులో కుదిరాడు. కాని బడికెళ్లి చదువుకోవాలని కోరిక వుండేది. దొరికిన ప్రతి పుస్తకం చదివేవాడు. పనిచేస్తూ వచ్చిన డబ్బు దాచుకొని ప్రైవేటు స్కూల్లో చదివాడు.

21 ఏళ్లు వచ్చేటప్పటికే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. తరువాత ఒక డాక్టరుకు అసిస్టెంట్‌గా చేరి, వైద్యానికి సంబంధించిన పుస్తకాలు విరివిగా చదివాడు. రెండేళ్ల తర్వాత చికాగో మెడికల్ కాలేజీలో ప్రవేశించాడు. ఎండి డిగ్రీ పూర్తి చేసి వైద్య వృత్తి చేపట్టాడు.

విలియమ్స్ నల్లగా ఉన్నాడని ఏ వైద్యశాల్లోనూ పనిచేయడానికి అనుమతించలేదు. దాంతో అనాథ శరణాలయంలో డాక్టరుగా, రైల్వే కంపెనీలో సర్జనుగా పనిచేశాడు. కొన్నాళ్లు కాలేజీలో వైద్య శాస్త్రం బోధించాడు. వైద్యం చేయడంలో తెల్లవాళ్ళతో సమానంగా నల్లవాళ్ళను చూడకపోవడం విలియమ్స్‌ను కలవరపర్చింది. పరిస్థితుల్ని మార్చాలనుకొన్నాడు. చికాగోలో ప్రావిడెంట్ హాస్పిటల్ నెలకొల్పాడు. అందులో నలుపు, తెలుపు డాక్టర్లు కలిసి పనిచేసేలా చేశాడు. డా విలియమ్స్ చేసిన ఒక ఆపరేషన్ వైద్య చరిత్రలో విఖ్యాతమైనది. ఒకరోజు గుండెలో కత్తి దిగబడివున్న ఒక మనిషి వైద్యశాలకు వచ్చాడు. అతడినెలా బతికించాలో ఎవరికీ అర్థం కాలేదు. ఆ రోజుల్లో ఎక్స్‌రే మిషన్లు లేవు. ఆరుగురు డాక్టర్ల సహాయంతో సహకారంతో మనిషి ఛాతీని కోశాడు. సమస్యను గుర్తించాడు. తెగివున్న రక్తనాళాన్ని బాగుచేసి, గుండె చుట్టూ వున్న కండరాల్ని కుట్టేశాడు. అప్పట్లో ఈ వార్త ప్రపంచమంతా వ్యాపించింది. మొట్టమొదటి గుండె ఆపరేషన్ చేసిన వైద్యునిగా డా॥ విలియమ్స్ గుర్తింపు పొందాడు.

నేను గీసిన బొమ్మ

- అనిక,
4వ తరగతి,
శ్లోక ఇంగ్లీషు మీడియం స్కూలు,
హైదరాబాద్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

దున్నితే బహిష్కరిస్తామన్నారు ..!

ఓ వైపు ఆడపిల్లలు భూమి నుంచి నింగికి ఎగురుతున్నా... మరోవైపు తీవ్ర వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాల పేరుతో మహిళలను అణిచివేస్తూనే ఉన్నారు. ఎదురుతిరిగి నిలబడినందుకు మంజును, ఆమె కుటుంబాన్ని బహిష్కరించారు. ఊరికి శత్రువు అంటూ దుర్భాషలాడారు. ఆమె చేసిన తప్పల్లా ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నడం. కానీ, ఆ అమ్మాయి ఎన్ని ఆంక్షలు విధించినా ఎదురొడ్డి నిలబడింది. వ్యవసాయం చేసి, పంట పండించి అక్కడి ఆడపిల్లల్లో ధైర్యాన్నిచ్చింది.

జార్ఖండ్‌లో గుమ్లా జిల్లా దహుతోలి గ్రామానికి చెందిన మంజు గిరిజన తెగకు చెందింది. తండ్రి కౌలు రైతు. గ్రామంలో నిత్యం కరువు తాండవిస్తూ ఉండటంతో ఉపాధి కోసం చాలా కుటుంబాలు వలస వెళ్లాయి. ఉన్న వారంతా సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. ఎద్దులతోనే దున్నాలి. ట్రాక్టర్‌కు పొలంలోకి అనుమతి లేదు. అంతేకాదు, ఆడవాళ్ల మీద ఎన్నో ఆంక్షలు. జుట్టు విరబోసుకోకూడదు. డాబా ఎక్కకూడదు. ఇలా పాత ఆచారాలతో చిన్న చిన్న కారణాలతో మహిళలను, ఆడపిల్లలను చిన్న చూపుగా చూస్తున్నారు. వీటిని పెంచిపోషిస్తూ ఆడవాళ్లను ఇళ్లకే పరిమితం చేసేవారు. ఈ క్రమంలో మంజు వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంది. ప్రతిరోజూ తండ్రి పొలంలో పడ్డ కష్టం అంతా చెబుతుంటే తానూ పొలంలో పనిచేస్తానంటూ ఆరాటపడేది. కాని ఊరి కట్టుబాట్లు ఆమెను నిత్యం వెనక్కులాగేవి. మొదటి నుంచి ఆమెకు ఊరి ఆచార వ్యవహారాల పట్ల అసంతృప్తి కనబరిచేది. 'ఊరు ఎప్పుడు బాగుపడుతుందో' అనేది.

నాన్న కష్టం చూడలేక ...

కరోనా వల్ల ఊరిలో మరింత కరువు ఏర్పడింది. ఉపాధి లేక ఇల్లు గడవడం కష్టమైంది. ఆ సమయంలో తండ్రికి తోడుగా మంజు వ్యవసాయం చేస్తానని పట్టుబట్టింది. తండ్రితో పాటు రోజూ పొలం వెళ్లి పని చేసేది. ఆయన పనిని గమనిస్తూ తానూ కష్టపడేది. నాన్న బాధ చూడలేక మేనమామ సాయంతో అప్పుచేసి సెకండ్ హ్యాండ్ ట్రాక్టర్ కొనుగోలు చేసింది. ఫోన్ అమ్మి విత్తనాలు కొనుగోలు చేసింది. ఇంట్లో విలువైన సామాను అమ్మి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పది ఎకరాల్లో సాగు చేసింది. దాంతో ఊరి పెద్దలు ఆమెకు హెచ్చరికలు జారీ చేశారు. 'వ్యవసాయం మగవాళ్లు చేసేది. నీకెందుకు? ఈ పనులు. ఊరిలో తప్పు పని చేస్తున్నావు' అంటూ ఆమెను బెదిరించారు. అయినా ఆమె పనులు మానుకోలేదు. దాంతో ఊరి మధ్యలో గ్రామపెద్దలు పంచాయతీ పెట్టారు. అందరి ముందు మంజును నిలబెట్టి తప్పుచేసిన దానిలా నిందలు వేశారు. 'భూమిని ఆడపిల్లలు దున్నకూడదు. ఊరికి చెడు జరుగుతుంది.' అంటూ మూఢవిశ్వాసాలు ఆమెపై రుద్దారు. ఇకముందు ఆమె పొలంలో మగవాళ్లలా పనులు చేస్తే బహిష్కరిస్తామని చెప్పారు.

ఆ సమయంలో ఆదివాసీ కవయిత్రి నిర్మాలాపుతుల్ రాసిన పుస్తకంలో ఓ సంఘటన మంజు కళ్లముందు కదలాడింది. రైతు కావాలనే సంకల్పంతో ఆవు పేడను బలవంతంగా తిన్న స్త్రీ కథ ఆమెకు గుర్తు వచ్చింది. మంజు డిగ్రీ వరకూ చదివింది. తండ్రి పెద్ద కుటుంబం కోసం పడుతున్న శ్రమను చూసి తానూ తోడుగా నిలవాలనుకుంది. ఆమె తెలుసుకున్న విజ్ఞానం అభివృద్ధి పదం వైపు అడుగులు వేయిస్తుంటే.. ఊరిలో మూఢనమ్మకాలు అడుగడుగునా అడ్డంకులయ్యాయి. అయినా ధైర్యంగా పొలంలో అడుగుపెట్టింది. దాంతో ఊరిలో జనం ఆమె ఇంటి ముందు నిరసనలు చేశారు. ఊరి నుంచి వెళ్లిపోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులను మాటలతో వేధించారు. నిత్యావసర సరుకులు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారు. వారితో మంజు సామధానంగా మాట్లాడే ప్రయత్నించి విఫలమయ్యింది. చివరకు ఊరి నుంచి తన కుటుంబం బహిష్కరించారు. జరిమానా విధించారు. పొలంలో పనులకు కూలీలు ఎవరూ రాలేదు. అయినా మంజు భయపడలేదు. ఆధునిక సామాగ్రితో కుటుంబసభ్యులందరూ కలిసి పొలంలో పనిచేసుకున్నారు.

మీడియా ద్వారా

మంజు కుటుంబానికి జరుతున్న అన్యాయాన్ని ఓ మీడియా ద్వారా తెలుసుకున్న అధికారులు స్పందించారు. జిల్లా కమిషనర్ గ్రామస్తులతో మాట్లాడారు. మూఢ నమ్మకాలను వీడాలని, లేని పక్షంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పడంతో వెనక్కుతగ్గారు. మంజును అభినందించి ధైర్యం చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన నిధులూ మంజురుచేసి ప్రోత్సహించారు. దాంతో మంజు యువ మహిళా రైతుగా ఆ ప్రాంతంలో గుర్తింపు పొందారు. మెల్లగా గ్రామస్తులు ఆమెను అర్థం చేసుకోవడం మొదలుపెట్టారు. ఆ ధైర్యంతో ఈ ఏడాది 25 ఎకరాల్లో వ్యవసాయం చేసింది. మంచి ఫలితం సాధించింది. ఇప్పుడు వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న వర్క్‌షాపులకు, శిక్షణ తరగతులకు హాజరవుతోంది. ఊరిలో యువతులకూ వ్యవసాయ మెళకువలు నేర్పిస్తుంది. మగవాళ్లు కూడా మంజు దగ్గరకు వచ్చి వ్యవసాయంలో నూతన పద్ధతులు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ మార్పు ఆమెను ఎంతగానో సంతోషానికి గురిచేసింది. ఆమె చిన్నప్పుడు కోరుకున్న కల నెరవేరుతుందని ఆనందపడుతున్న మంజుకు ఈ ఏడాది ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అవార్డు అందించి, సత్కరించింది. ఇప్పుడు మంజును గ్రామన్నే ఎదురించి సాగు చేసిన ఓ సాహస నారిగా కొనియాడుతున్నారు.

'కానీ, ఊరు వ్యవసాయకంగా బాగా వెనకబడింది. రైతులకు అందుబాటులో సోలార్ పంపులను, నీటి సదుపాయం అధికారులు కల్పించాలి. విత్తనాలు, ఎరువులు, మందులు పంపిణీ చేసి రైతులను ప్రోత్సహించాలి' అంటోంది మంజు.

మాతృక కన్నా బాగుంటుంది
అనిక

ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న కొత్త చిత్రం 'బుట్ట బొమ్మ'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. అనిక సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్ దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ నెల 26న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా కథానాయిక అనిక సురేంద్రన్ సినిమా గురించి పలు అంశాలు ముచ్చటించారు.

'బాలనటిగా ఎన్నో ఏళ్లుగా పలు చిత్రాల్లో నటించాను. ఇప్పుడిలా హీరోయిన్‌గా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నా పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి, నటనకు ఆస్కారం ఉంది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మలయాళ చిత్ర మాతృకకు కొన్ని మార్పులు చేశారు. ఒరిజినల్ ఫిల్మ్ కంటే కూడా ఇది ఇంకా కలర్ ఫుల్‌గా, ఆకట్టుకునేలా ఉంటుంది. నిజానికి తెలుగులో నాకు సంభాషణలకు అర్థం తెలీదు. కానీ సన్నివేశాలను అర్థం చేసుకొని నటించాను' అంటున్నారు.

అనసూయ కొత్త చిత్రం పోస్టర్

అనసూయ యాంకర్‌గా కొనసాగుతూనే, మరోవైపు సినిమాలు చేస్తుంది. ఇప్పుడు కొత్తగా పాన్ ఇండియా సినిమాలో కీలక పాత్ర పోషిస్తుంది. హీరో సందీప్ కిషన్ నటిస్తున్న 'మైఖేల్' చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈయనతో పాటు అనసూయ కూడా ముఖ్య పాత్రలో కనిపించనుంది. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ మ్యాడ్ ఆఫ్ క్వీన్ అంటూ పవర్ ఫుల్ గెటప్‌లో అనసూయ కనిపిస్తుంది.

'గాండీవ ధారి అర్జున' టైటిల్ పోస్టర్

వరుణ్‌తేజ్ కొత్తగా నటిస్తున్న చిత్రం 'గాండీవ ధారి అర్జున'. అయితే ఇప్పటివరకూ 'విటి 12' పేరుతో చిత్రం రూపొందుతుంది. గురువారం వరుణ్‌తేజ్ పుట్టిన రోజు సందర్భంగా చిత్రం టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. వరుణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఫస్ట్ లుక్‌తోపాటు మోషన్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఓ కోటలో బ్లాస్టింగ్, ఫైరింగ్ సన్నివేశాల్లో డిజైన్ చేసిన మోషన్ పోస్టర్, గ్లింప్స్ వీడియోనూ విడుదల చేశారు. ది ఘోస్ట్ ఫేం ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

విశాఖకు పుష్ప

అల్లు అర్జున్ 'పుష్ప: ది రైజ్' కొనసాగింపు చిత్రం 'పుష్ప: ది రూల్' సెట్లోకి అడుగుపెట్టారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ క్రమంగా ఊపందుకొంటోంది. ఇటీవలే కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఈ వారంలో విశాఖపట్నంలో చిత్రీకరణ జరపనున్నారు. పది రోజులకిపైగా అక్కడ చిత్రీకరణ జరపున్నట్టు తెలుస్తోంది. కథానాయికగా నటిస్తున్న రష్మిక వచ్చే నెలలో ఈ సినిమా సెట్లోకి అడుగు పెడుతున్నట్టు తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

సన్ పిక్చర్స్‌లో ధనుష్ 50

ధనుష్ 50వ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మించనుందని సమాచారం. ఈ విషయాన్ని ప్రొడక్షన్ హౌస్ ఓ పోస్టర్ ద్వారా ప్రకటించింది. త్వరలోనే దీనికి సంబంధించిన అప్డేట్‌లు ప్రారంభమవుతాయని అంటున్నారు. ధనుష్ ఒక సినిమా కోసం మెగాఫోన్ పట్టనున్నాడని ఇటీవల వార్తలు వచ్చాయి. మరి ఈ ప్రాజెక్టుకు ధనుష్ దర్శకత్వం వహిస్తాడా లేదా అనేది చూడాలి.

చిన్నారులకు నిత్య పాఠాలు

'కృష్ణాపురం గ్రామంలోని ఈ చిన్నారులతో నా న్యూ ఇయర్ డే ఇలా గడిచింది. గ్రామాల్లో ఉండే చిన్నారులు బాల్యాన్ని ఆనందంతో గడుపుతారు. వాళ్ల నా చుట్టూ ఉన్నప్పుడు నేనూ సంతోషంగా ఉంటాను' అంటూ నిత్యమీనన్ ఓ వీడియోను ఇన్‌స్టాలో పోస్టు చేశారు. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న నిత్యామీనన్ ప్రస్తుతం ఓ మలయాళీ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగానే ఆమె ఇటీవల తెలుగు రాష్ట్రంలోని కృష్ణాపురంలో సందడి చేశారు. షూట్ పూర్తైన వెంటనే..లొకేషన్‌కు దగ్గరలో ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి అక్కడి పిల్లలకు ఆంగ్ల పాఠాలు బోధించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా తెలుగులోనూ వాటిని వివరించారు. దీనికి సంబంధించిన పోస్టు చేసిన వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

క్రాస్ ఓవర్‌కు భారత్

- క్వార్టర్స్‌కు నెదర్లాండ్స్, ఇంగ్లండ్
- 22న న్యూజిలాండ్‌తో ఢీ
- ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్‌లో నేరుగా క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరడంలో భారత్ విఫలమైంది. గురువారం జరిగిన గ్రూప్-డి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 3-2గోల్స్ తేడాతో వేల్స్‌పై గెలిచినా 7పాయింట్లతో 2వ స్థానానికే పరిమితమైంది. ఇదే గ్రూప్‌లో ఉన్న ఇంగ్లండ్ జట్టు ఆఖరి లీగ్ మ్యాచ్‌లో స్పెయిన్‌పై 4-0తో గెలిచి 7పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి నేరుగా క్వార్టర్స్‌కు చేరగా.. భారతజట్టు ఇంగ్లండ్ కంటే 4గోల్స్ వెనుకబడింది. దీంతో భారత్ 2వ స్థానానికే పరిమితమై క్రాస్‌ఓవర్‌కు చేరింది. దీంతో భారతజట్టు క్వార్టర్స్‌కు చేరాలంటే 22న జరిగే క్రాస్ ఓవర్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇక ఇంగ్లండ్ జట్టు 4-0తో స్పెయిన్‌పై ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ తరఫున రోపెర్(11వ ని.), కాండెన్(22వ ని.) ఒక్కో గోల్ కొట్టారు. నాల్గో క్వార్టర్ 51వ ని.లో బన్‌డురాక్, 52వ ని.లో అన్‌సెల్ చెరో గోల్ చేయడంతో ఇంగ్లండ్ జట్టు ఘన విజయం సాధించింది.

గ్రూప్-డి పాయింట్ల పట్టిక

వ.స.	జట్టు	ఆ	గె	డ్రా	ఓ	చే.గో.	ఇ.గో.	గో.వ్య.	పా
1.	ఇంగ్లండ్	3	2	1	0	9	0	+9	7
2.	భారత్	3	2	1	0	6	2	+4	7
3.	స్పెయిన్	3	1	0	2	5	7	-2	3
4.	వేల్స్	3	0	0	3	3	14	-11	0

నెదర్లాండ్స్-14, చిలీ-0

పూల్-సి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ జట్టు గోల్స్ వర్షం కురిపించింది. చిలీతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ జట్టు ఏకంగా 14గోట్టింది. నెదర్లాండ్స్ తరఫున జన్సెన్ నాలుగు, బ్రింక్‌మన్ హ్యాట్రిక్ గోల్స్ చేశారు.

జకోవిచ్ చెమటోడ్చి..

- రూఢ్, జ్వెరేవ్, స్వాట్జ్‌మన్ ఔట్..
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరెట్స్ 2వ సీడ్ కాస్పర్ రూఢ్, 12వ సీడ్ ఆండీ జ్వెరేవ్ అనూహ్యంగా రెండో రౌండ్‌లోనే ఓటమిపాలయ్యారు. 4వ సీడ్ నొవాక్ జకోవిచ్ మాత్రం చెమటోడ్చి నెగ్గాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-1, 6-7(5-7), 6-2, 6-0తో కౌకాడ్(ఫ్రాన్స్)పై విజయం సాధించాడు. రూఢ్ (నార్వే) 3-6, 5-7, 7-6(7-4), 2-6తో బ్రూక్స్‌బే(అమెరికా) చేతిలో, జ్వెరేవ్(జర్మనీ) 7-6(7-1), 4-6, 3-6, 2-6తో మోహ్ (అమెరికా) చేతిలో ఓడారు. మరో పోటీలో 8వ సీడ్ ఫ్రిట్జ్(అమెరికా) 7-6(7-4), 6-7(2-7), 4-6, 7-6(8-6), 2-6తో పాప్రియన్ (ఆస్ట్రేలియా), 23వ సీడ్ స్వాట్జ్‌మన్(అర్జెంటీనా) 1-6, 4-6, 4-తో వోల్ఫ్(అమెరికా) చేతిలో ఓటమిపాలయ్యారు. మరో పోటీలో 9వ సీడ్ రూనే(డెన్మార్క్) 7-5, 6-4, 6-4తో క్రెస్సే (అమెరికా)పై సునాయంగా గెలుపొందాడు.

జబీర్ ఔట్..

2022 వింబుల్డన్, యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్స్ రన్నరప్ అన్స్ జబీర్(ట్యునీషియా) రెండోరౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 2వ సీడ్ జబీర్ 1-6, 7-5, 1-6తో వోంద్రుసోవా(చెక్‌రిపబ్లిక్) చేతిలో ఓటమిపాలైంది. మరో పోటీలో 4వ సీడ్ గార్సియా(ఫ్రాన్స్) 7-6(7-5), 7-5తో ఫెర్నాండెజ్(కెనడా)పై, 12వ సీడ్ బెన్సిక్ (స్విట్జర్లాండ్) 7-6(7-3), 6-3తో లూ(అమెరికా)పై గెలిచి మూడోరౌండ్‌లోకి చేరుకున్నారు. ఇతర పోటీలో 23వ సీడ్ జంగ్(చైనా) గెలుపొందగా.. 18వ సీడ్ సాంసినోవా(రష్యా), 27వ సీడ్ బెగూ(బెల్జియం) అన్‌సీడెడ్ క్రీడాకారిణుల చేతిలో ఓడారు.

రెండోరౌండ్‌కు సానియా జోడీ

ఈ టోర్నమెంట్ అనంతరం టెన్నిస్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించిన సానియా మీర్జా మహిళల డబుల్స్ తొలిరౌండ్‌లో విజయం సాధించింది. 8వ సీడ్‌గా బరిలోకి దిగిన సానియా-డానిలినా(కజకిస్తాన్) జోడీ 6-2, 7-5తో అమెరికా-హంగేరీ జోడీపై నెగ్గి శుభారంభం చేశారు. శనివారం జరిగే రెండోరౌండ్ పోటీలో సానియా జోడీ ఉక్రెయిన్-బెల్జియం జోడీతో తలపడనున్నారు.

ఆంధ్రకు ఆధిక్యత

సౌరాష్ట్ర లక్ష్యం 343, ప్రస్తుతం 10/1

రాయ్‌పూర్: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు 178పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఓవర్ నైట్ స్కోర్ 3వికెట్ల నష్టానికి 122పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన సౌరాష్ట్ర జట్టు 237పరుగులకు ఆలౌటైంది. సమర్థ్ వ్యాస్(51) అర్ధసెంచరీతో రాణించాడు. లలిత్‌కు ఐదు, నితీశ్, షోయబ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 7వికెట్ల నష్టానికి 164పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. కరణ్ షిండే(50) అర్ధసెంచరీతో రాణించాడు. దీంతో ఆంధ్రజట్టు సౌరాష్ట్ర ముందు 343పరుగుల లక్ష్యాన్ని ఉంచగా.. సౌరాష్ట్ర మూడోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 10పరుగులు చేసింది.

లక్ష్యసేన్, సైనా ఓటమి

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. రెండోరౌండ్‌లో లక్ష్యసేన్, సైనా నెహ్వాల్‌తోపాటు పురుషుల డబుల్స్‌లోనూ భారత్‌కు నిరాశ లభించింది. లక్ష్యసేన్ 21-16, 15-21, 18-21తో రాస్మస్ జెంకే(డెన్మార్క్) చేతిలో సైనా నెహ్వాల్ 9-21, 12-21తో చెన్-యుఫీ(చైనా) చేతిలో ఓడారు. సాత్త్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ గాయం కారణంగా ప్రి క్వార్టర్స్ మ్యాచ్ ఆడకుండా వైదొలిగింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68